WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మార్చి 18, 2025 | సంపుటి - 21 | సంచిక 181 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# రూ.6000 కోట్లతో 5 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

### - పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి



**హైదరాబాద్, (నినాదం):**

రూ.6000 కోట్లతో 5 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజీవ్ యువ వికాసం" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, శాసన సభ ప్రాంగణంలో ఒక మంచి కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమని, అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచే కార్యక్రమాన్ని ఇదే ప్రాంగణంలో ప్రారంభించుకున్నామన్నారు. ఈ 15 నెలల్లో 57 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామని, 50 లక్షల కుటుంబాల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వెలుగులు చూస్తున్నామన్నారు. 43 లక్షల కుటుంబాలు రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని, స్వయం సహాయక సంఘాల మహిళలకు 1 కోటి 30 లక్షల నాణ్యమైన చీరలు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 29,500 ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాలల నిర్వహణ ఆడబిడ్డలకు అప్పగించామని, కులగణన సమాజానికి ఎక్స్ రే లాంటిదని రాహుల్ గాంధీ చెప్పారన్నారు. కులగణన నిర్వహించి ఇవాళ బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించుకుంటున్నామని

2లో..

# ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

## ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు

### ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం

### డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, (నినాదం):**

తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వ డంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి ▸▸తరువాయి 2లో



# సివిల్ పనులు అవినీతి ఘనులు

**గోదావరిఖని,మార్చి 17(నినాదం):**

అవినీతి ఆమ్యామ్యాలకాశపడి అన్నం పెట్టే సంస్థకే అధికారులు సున్నం పెడుతున్నారు. క్రమశిక్షణ అంటే సింగరేణి,సింగరేణి అంటే క్రమశిక్షణ అనే బలమైన బాహాటపు అభిప్రాయాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. టెండర్ల బూచీ మాటున కొందరు అవినీతి కాంట్రాక్టర్లు సంస్థ ఖజానాను కొల్లగొడుతుంటే,అధికారులు అందులోంచి వాటాలు పంచుకుంటున్నారు. బిల్లుకు ధోకాలేదనే ధీమాతో సాధ్యంకాని రేటుతో టెండర్లు వేస్తున్నది మరెవరోకాదు. ఆర్జీవన్ సివిల్ విభాగానికి చెందిన కొంత మంది వండర్ కాంట్రాక్టర్లు. సిబ్బంధితో కలిసి ఏండ్ల తరబడీ వీళ్లు సాగిస్తున్న గోల్ మాల్ పై

నినాదం ప్రత్యేక కథనం...

## సింగరేణిలో వండర్ కాంట్రాక్టర్లు

- 54 శాతం తగ్గించి టెండర్లు
- చేత గోరంత, రాత కొండంత
- కిందోళ్ల ప్రోత్సాహం,పెద్దోళ్ల సహకారం
- క్వార్టర్ల సాక్షిగా కోట్ల గోల్ మాల్
- ఆర్జీ వన్ లో అంతులేని అవినీతి

### లీస్టు కోడ్ చేసిన వారి పనులపై ప్రత్యేక ఫోకస్ పెడతాం

**:వరప్రసాద్ ఏజిఎం**

అతి తక్కువ టెండరు వేసిన కాంట్రాక్టర్లకు చెందిన పనులను ర్యాండమ్ గా పరిశీస్తాం.అదే విధంగా నాన్య తలో అవకతవకలు జరిగినట్లు తేలితే వారిపై తగిన చర్యలుంటాయి.మా ఫీల్డు సూపర్ వైజర్లను సైతం విధులపట్ల మరింత అప్రమత్తం చేస్తాం.



**కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం...**

కాగా సివిల్ విభాగంపై వస్తున్న అవకతవకల ఆరోపణల దృష్ట్యా జీఎం సివిల్, ఏజిఎం వరప్రసాద్ లు స్థానిక పవర్ హౌస్ కాలనీలోని కార్యాలయంలో కాంట్రాక్టర్లతో సోమవారం ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లీస్టు కోడ్ చేస్తున్న వారిని మందలించినట్లు తెలిసింది.






2లో..

కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్న జీయం, ఏజీయం సమావేశం

## పిచ్చోడి చేతిలో రాయిలా పాలన

- మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..
- మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- ముఖ్యమంత్రి భాష జుగుప్సాకరం : అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్, (నినాదం):**

గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లూ ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని

2

# రండి... రిజర్వేషన్ల సాధనకు కేంద్రంతో పోరాడుదాం

- కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దాం
- బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఏడాది లోపు పూర్తి చేస్తాం
- తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు
- బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ
- చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు
- కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్, (నినాదం):**

రిజర్వేషన్ల సాధనకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఈ బిల్లు కోసం లోక్ సభలో పోరాటం చేయాలని

3లో..

### అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి..

## గాంధీ భవన్‌లా కాదు

**ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు : అక్బరుద్దీన్ ఓవైసీ**



ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బిసిలకు న్యాయం జరగాల్సిందే

- వారికి రాజ్యాంగ పరంగా హక్కులు దక్కాలి
- బిల్లుకు మద్దతు తెలిపిన బిజెపి

జనాభా లెక్కన రిజర్వేషన్లు ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన అని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ అన్నారు. పూలే వారసులం అయిన బీసీలకు చదువులు దక్కడం లేదు.. తాము కరిగిపోతూ సమాజానికి సేవ చేస్తున్నాం.. అవకాశాలు మాత్రం బీసీలకు రావడం లేదు.. గత పాలకులు 7లక్షల కోట్ల అప్పులు చేశారు..

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

### ముగ్గురు తెలంగాణ వాసుల మృతి



2

## ముంచుకొస్తున్న వేసవి

### మంచినీటి కోసం ప్రజల ఆందోళన



రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా అన్ని గ్రామాలకు నీటిని అందించాలన్న లక్ష్యంతో కొత్త ఊట బావికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో కొత్త ఊట బావి నిర్మాణంపై ఆశలు ఆవిరైనట్టు పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు.

### బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేస్తున్న

## యూట్యూబర్లపై కేసులు

### రంగంలోకి పంజాగుట్ట పోలీసులు



2

**హైదరాబాద్, (నినాదం):**

అరచేతిలో స్వర్గం చూపిస్తారు. కూర్చున్న కాడికే డబ్బులు వస్తాయని చెప్తారు. వంద రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే చాలు.. నిమిషాల వ్యవధిలో మీ అకౌంట్‌లో వేల రూపాయలు చూపెడుతారు. ఇదీ బెట్టింగ్ యాప్‌ల రూపం. దీనికి తోడు సోషల్ మీడియాలో ఫేమ్ అయిన కొందరు వాటిని ప్రమోట్ చేస్తున్నారు. ఇంకేముంది.. వేలాది మంది బెట్టింగ్ యాప్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. తీరా పైసలు పోగొట్టుకున్నాక ప్రాణాలు తీసుకుంటున్నారు. దీంతో సోషల్ మీడియాలో సోయి లేకుండా ప్రవర్తిస్తున్న ఇన్‌ఫ్లూయన్సర్స్, యూట్యూబర్లపై పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు.



# జీరో లిక్కర్... కోట్ల బిజినెస్..

### అటవీ గ్రామాలే అడ్డాలు - బెల్టు షాపుల్లో అమ్మకాలు

### ఏరులై పారుతున్న నకిలీ మద్యం

### అమాయకులపై కేసులు - అసలుదారులకు అండదండలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

కొందరు జీరో మద్యం అమ్మకాల కోసం అటవీ గ్రామాలను ఎంచుకున్నారు. ఇక్కడి ప్రజలు సేవించే మద్యంను పక్క రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు సరఫరా చేస్తూ కోట్లు సొమ్ము చేసుకుంటున్నారు. రెండేళ్లుగా అమ్మకాలు సాగుతున్నా కనీసం అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో నకిలీ మద్యం పట్టుబడటంతో వ్యవహారం బయట పడింది. అయితే ఎక్సైజ్ అధికారులు సరైన రీతిలో స్పందించక పోవడంతో ఈ దరిదా వారి కనుసన్నల్లోనే నడుస్తుందా? అనే అనుమానాలున్నాయి. జీరో మద్యం ఏరులై పారుతుందనే వాదనలు వినిపిస్తున్న క్రమంలో ఎక్సైజ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలున్నాయి. తూతూ మంత్రంగానే దాడులతో కేసులు నమోదు చేసి వదిలేస్తున్నారే తప్ప లోతుగా విచారణ చేపట్టకపోవడం విశేషం

2

## సహకార బ్యాంకుల్లో భారీ అవినీతి



- హౌజ్ కమిటీ వేయాలని పలువురు సభ్యుల డిమాండ్
- విచారణలో నిగ్గు తేలుస్తామన్న మంత్రి అచ్చన్నాయుడు

సహకార బ్యాంకుల్లో అవకతవకలపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు సభకు హామీ ఇచ్చారు. ఇక్కడి బ్యాంకుల్లో

వివరాలు 5లో..

### సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి

## రైల్వే లైన్ ఆమోదం

**దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దక్కింది - ఎంపి కేశినేని చిన్ని**

**న్యూఢిల్లీ, (నినాదం):**

ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2019–20లో రూ.68,000 కోట్ల నుంచి 2025–26 నాటికి రూ.2 లక్షల కోట్లకు పెరిగిందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



వివరాలు 2లో..

# 6000 కోట్లతో 5 లక్షల నిరుద్యోగ యువతకు ఉపాధి

కులగణనలో బీసీల లెక్క 56.36 శాతంగా తేలింది.. వారికి 42 శాతం రిజర్వేషన్లు అందించాలన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు బిల్లును కూడా సభ ముందుకు తీసుకొచ్చామని, దీనిని ఆమోదించుకుని ఎస్సీలకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పరిపాలనను ప్రక్షాళన చేస్తూ...పారదర్శక విధానంతో ముందుకు వెళ్తున్నామని, ప్రభుత్వ ఆదాయం తగ్గినా.. అప్పులు పెరిగినా ధైర్యాన్ని కోల్పోలేదన్నారు. అబద్ధాల ప్రాతిపదికన ప్రభుత్వాన్ని నడపదలచుకోలేదని, అందుకే దుబారా తగ్గించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నామన్నారు. ఇసుక, ఇతర విధానాలను స్ట్రీమ్ లైన్ చేస్తూ ప్రభుత్వ ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో ఇసుకపై ప్రభుత్వానికి కోటిన్నర ఆదాయం వస్తే... ఇవాళ ఇసుక ఆదాయం మూడున్నర కోట్లకు పెరిగిందన్నారు. పన్నుల వసూలులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, నిరుద్యోగసమస్యను 8.8 నుంచి 6.6 శాతానికి తగ్గించామన్నారు. నిత్యావసర వస్తువుల ఇన్ఫ్లేషన్ లో 1.3 తో దేశంలోనే తెలంగాణ ముందు ఉందని, ఇది మేం చెప్పేది కాదని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా వెల్లడించిన గణాంకాలు అని ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50వేల నుంచి రూ. 4లక్షల వరకు మంజూరు చేసేందుకు దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించుకున్నామని, జూన్ 2 న లబ్ధిదారుల జాబితా ప్రకటిస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా నియోజక వర్గానికి 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కలిగించొచ్చని,నిజమైన నిరుద్యోగులకు ఇది అందాలని, వారికిది ఉపయోగపడాలని ఆయన అన్నారు. ఉద్యోగాల భర్తీ, టీచర్ల బదిలీలు ఎలాంటి ఆరోపణ లేకుండా పారదర్శకంగా నిర్వహించామని, పథకాల అమలులో పారదర్శకంగా ఉండాలని,అప్పుడే ప్రజలకు మెరుగైన పాలన అందించగలుగుతామన్నారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని, ఇది పార్టీ పథకం కాదు.. ప్రజల పథకం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగాకార్యక్రమానికి వచ్చిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్ ఆమోదం

(చిన్ని) తెలిపారు. సోమవారం లోక్‌సభలో రైల్వేపై డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండిరగ్‌లో ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్‌ను ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రైల్వే బడ్జెట్ దేశా రైల్వే భవిష్యత్తుకు అనుకూలంగా మార్చాలనే ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబిస్తోందని అన్నారు. విజయవాడ సమీపంలోని పరిటాలలో మల్టీ-మోడల్ కమర్షియల్ కార్గో -టె-ర్మినల్ ఏర్పాటు- చేయడాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతించారు. అమరావతి రాజధానిని ప్రధాన నగరాలు, ఓడరేవులతో అనుసంధానిచడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో అమరావతి రైల్వే లైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కోచ్ ఉత్పత్తి లక్ష్యం 2023-24 నుంచి 2024-25 వరకు 11శాతం పెరిగిందని, దేశీయ తయారీలో పురోగతిని పరిగణనలోకి తీసుకుంటూ కోచ్‌లను ఎగుమతి చేసే సామర్థ్యాన్ని ప్రభుత్వం అన్వేషించాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. గత మూడేళ్లుగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎంపీ కేశినేని శివనాథ్ తీసుకెళ్లారు. విజయవాడ గుణదల-బెజవాడ క్రాసింగ్ వద్ద ఆర్‌ఓబీ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో జాయింట్ సర్వే పూర్తి కాగా, ఈ ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదం కోసం పెండిరగ్‌లో ఉన్న అంశాన్ని ఎంపీ శివనాథ్ ప్రస్తావించారు. అజిత్‌సింగ్ నగర్‌లో ఆర్‌ఓబీ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జోక్యం చేసుకుని పరిష్కరించాలని ఎంపీ శివనాథ్ కోరారు. కేందప్రభుత్వం రైల్వే వేగవంతమైన, మెరుగైన సమర్థత, స్థిరత్వాన్ని నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించడం శుభ పరిణామమని అన్నారు. రైల్వే రూట్లలో 97శాతం విద్యుద్దీకరణలో సుస్థిరత పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునికీకరణ కోసం 1,337 స్టేషన్లను ఎంపిక చేసినట్లు- తెలిపారు. 136 వందే భారత్ రైళ్ల ఏర్పాటు-తో సుదూర ప్రాంతాలకు వేగవంతమైన అనుసంధానం గణనీయంగా మెరుగుపడిరదని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేస్తున్న యూట్యూబర్లపై కేసులు

బెట్టింగ్ యాప్స్ కారణంగా యువకులు, టీనేజర్స్.. పెద్ద మొత్తంలో నష్టపోయి.. చివరికి ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. దీంతో ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. వరుస ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి. దీంతో బెట్టింగ్ యాప్స్ వివాదం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయ అంశంగా మారింది. నెటిజన్లంతా ఇప్పుడు బెట్టింగ్ యాప్స్‌పై పోరుబాట పడుతున్నారు. ఐపీఎస్ ఆఫీసర్ సజ్జనార్ కూడా ఇందులో భాగస్వాములయ్యారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్న వారిని ఇప్పుడు కేసులు వెంటాడుతున్నాయి. లోకల్‌బాయ్ నానీ, బయ్యా సన్నీ యాదవ్.. హర్షసాయిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నం దుకు కేసు నమోదు చేసినట్లు సైబరాబాద్ పోలీసులు ప్రకటించారు. సజ్జనార్ పోస్టు లతో.. ఇప్పటికే వైజాగ్ లోకల్ బాయ్ నానిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. మరో యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ మీద కూడా కేసు నమోదు చేశారు. తాజాగా మరో 11 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదు చేశారు పంజాగుట్ట పోలీసులు. విష్ణుప్రియ, సుప్రీత, రీతూ చౌదరి, హర్షసాయి, టేస్టీ తేజ, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్ వంటి పలువురిపై కేసులు నమోదయ్యాయి. బెట్టింగ్ యాప్‌లతో ఎంతో మంది యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారంటూ సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

న్యూయార్క్: అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని టేకులపల్లి వాసులుగా తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు ప్రగతి రెడ్డి (35) ఆమె కుమారుడు హార్విన్ (6), అత్త సునీత (56) అని సమాచారం. ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి .. చిన్న కుమారుడు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం ..ఈ సంఘటనతో టేకులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమయంలో కారును ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి నడుపుతున్నట్లు బంధువులు తెలిపారు .కారు, ట్రక్కును ఢీకొండడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. రోహిత్ రెడ్డి దంపతులు గత 15 సంవత్సరాలనుండి అమెరికాలో నివాసం ఉంటున్నారని బంధువులు తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించటంతో వారి కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## ముంచుకొస్తున్న వేసవి

కాగజ్‌నగర్: వేసవిలో కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉంది. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. ఎండకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఎండలు పెరుగుతున్నాయి. రానున్న రోజుల్లో తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. అధికారులు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాలి. ఏప్రిల్, మే మాసాల్లో పరిస్థితి ఊహించుకుంటే భయంగా ఉందంటున్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న వాటర్‌గ్రిడ్‌లో తాగునీటి సమస్యలు తలెత్తితే పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఉత్పన్న మవుతోంది. పెద్దవాగు ట్యాంకు పట్టణానికి పూర్తి స్థాయిలో సరఫరా చేసే అవకాశాలు ఏ కోశాన లేవు. ప్రస్తుతం పెద్దవాగు పూర్తిగా ఇసుకతో నిండిపోయింది. సిల్టు, ఇసుకను తొలగించాలంటే కనీసం రూ.50 లక్షలు మేర అవసరం ఉంటుంది. ఇందుకు అయ్యే నిధులు, తదితర అంశాలపై మున్సిపల్ అధికారులు నివేదికలను రూపొందించారు. కొత్త ఊట బావికి నిధులు రాక పోవటంతో, పెద్దవాగులో ఉన్న ఊట బావికి ఇసుక, సిల్టు తొలగించేందుకు ప్రత్యేక నిధుల కోసం అంతా వేచి చూస్తున్నారు.2018లో పట్టణంలోని 30 వార్డుల్లో తాగునీటిని సరఫరా చేసేందుకు స్థానిక పెద్దవాగు వద్ద కొత్త ఊట బావి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించారు.

# జీరో లిక్కర్... కోట్ల బిజినెస్..

### అసలుదారులపై చర్యలేవి?

డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, ప్రోహిబిషన్ అధికారులు అటవీ గ్రామాల్లో దాడులు చేసి జీరో మద్యం పట్టుకున్నారు. మధ్యప్రదేశ్ నుంచి ఇక్కడికి జీరో మద్యం దిగుమతి అయినట్లు గుర్తించారు. ఐదుగురు వ్యక్తులు ఈ దందాకు పాల్పడినట్లు తేల్చారు. అయితే ఇద్దరు బెల్ట్ షాపు యజమానులను అరెస్టు చేసి అసలుదారులపై చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలున్నాయి. అయితే జీరో మద్యం అమ్మకాలు స్థానిక వైన్ షాపులకు సంబంధం లేకుండానే జరుగుతున్నది. దీంతో టెండర్లు దక్కించుకుని లైసెన్స్ పొంది ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్న వారు నష్టపోతున్నారు. కొందరు వైన్ షాపుల్లో పని చేస్తున్న వర్కర్‌లను తమ గుప్పిట్లో పెట్టుకుని ఈ దందా నడిపిస్తున్నట్లు ఇటీవల మహాముత్తారంలో బయటపడ్డ జీరో మద్యం వ్యవహారమే నిదర్శనంగా చెప్పవచ్చు.



### రెండేళ్లుగా జీరో మద్యం అమ్మకాలు

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని అటవీ మండలాలలో రెండేళ్లుగా జీరో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. గత ఏడాది క్రితం మహాదేవపూర్ మండలంలో బెల్లంపల్లి నుండి వచ్చి మహాదేవపూర్ లో స్థిరపడి బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి జీరో మద్యాన్ని సరఫరా చేసి దొరికిపోయాడు. కానీ అప్పటి ఎక్సైజ్ శాఖ అధికారులు నామమాత్రపు కేసుతో అతన్ని వదిలేశారు. అసలు సూత్రధారిని కనుక్కొని కూడా కేసు నమోదు చేయకుండా ఎక్సైజ్ శాఖ ప్రవర్తించిన తీరు పలు విమర్శలకు దారితీసింది. తాజాగా మధ్యప్రదేశ్ లేబుల్ తో మద్యం దొరకగా ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు షాపు యజమానులపై కేసులు నమోదు చేసి అదే తంతును కొనసాగించడం విస్మయానికి గురి చేస్తోంది. జీరో మద్యం తీసుకువచ్చి బెల్ట్ షాప్‌లకు సరఫరా చేసే అసలు సూత్రదారి గురించి అధికారులకు తెలిసే ఉంటుందనే అనుమానాలను స్తానికులు వ్యక్తం చేస్తున్నారు. వారిని కాపాడాలనే అయామకులపై కేసులు నమోదు చేసి చేతులు దులుపు కుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

### కోట్లు కురిపిస్తున్న దందా

అక్రమార్కులకు కాదేది అనర్హం అన్నట్లుగా జీరో మద్యం వ్యాపారం సైతం కోట్లు కురిపిస్తోంది. అటవీ గ్రామాలను ఎంచుకుని జీరో మద్యం దందాను సాగిస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. తక్కువ ధరకు వచ్చే మద్యం గ్రామాల్లో ఎక్కువగా అమ్ముడు పోతున్న క్రమంలో రెండేళ్లుగా ఈ దందా జోరుగా సాగుతుంది.ప్రభుత్వానికి ఆదాయం కల్పించే వైన్స్‌కు నష్టం కల్గించే విధంగా గ్రామాల్లో జీరో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జీరో మద్యం అమ్మకాలు ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కాసులకు కక్కుర్తి పడి ఈ దందాకు సహకారం అందిస్తున్నారా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడుల్లోనే ఈ వ్యవహారం బయటపడిందని లేకపోతే తెలిసి ఉండేది కాదేమో అనే సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మహాముత్తారం మండలంలో పట్టుబడిన జీరో మద్యం వ్యవహారంలో ఇప్పటి వరకు అసలు సూత్రదారులను పట్టుకోకపోవడంపై అనుమానాలకు మరింత బలం చేకూర్చుతుంది.

# తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్ చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణీలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండిరచటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సివిల్ పనులు అవినీతి ఘనులు



### విషయమిది....

ఆర్జీవన్ పరిధి సెక్టర్ 01, 02ల లోని ఏ,బి,సీ,డి,ఎన్ సి,టీ2 మొదలగు క్యాటగిరీలలోని అధికారులు, కార్మికులకు చెందిన చెడిపోయిన క్వార్టర్లను సివిల్ విభాగాపు సూపర్ వైజర్లు ప్రతినెలా పరిశీలిస్తారు. అందులో భాగంగా గోడల ప్లాస్టింగ్స్, ఫ్లోర్ రిపేరు, బైసన్ డోర్లు, సీలింగు థర్మకోల్డ్, వాష్ రూముల్లో బేషన్స్ మొదలగువాటి రిపేర్లను గుర్తిస్తారు. ఆపై వాటిమరమ్మత్తులకయ్యే అంచనా ఖర్చు వివరాలతో జీఎంకు రిపోర్టు చేస్తారు. అలా వచ్చిన మూడు నుండి ఐదు క్వార్టర్లకు కలిపి మరమ్మత్తులకు సదరు జీఎం టెండర్లు పిలుస్తారు. ఈ క్రమంలో టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఆ పనులు పూర్తిచేసి బిల్లులు పొందుతారు.

### అసలు కిటుకిది....

కాగా సదరు సూపర్ వైజర్లు ఇచ్చిన నివేదిక ప్రకారం మరమ్మత్తులకయ్యే అంచనా వ్యయంతో టెండరు ప్రకటిస్తే కొందరు కాంట్రాక్టర్లు సంస్థ నిర్ణయించిన ఆ ఖర్చుస్థాయికి 54 ఆపై శాతం తక్కువకు టెండర్లు వేస్తున్నారు. ఇదే అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. కోడ్ చేసుకున్న రేటు ప్రకారం 46 శాతం నుండి సిబ్బంధి, అధికారుల ముడుపులకు మరో 10 శాతం పోనూ మిగిలేది 36 శాతమే. ఇంత చిన్న మొత్తంతో వర్కర్లను పెట్టి పనులు చేయటం ఏవిధంగా సాధ్యం కాదు.

కానీ ఈ ఘనులు దీన్ని సైతం సుసాధ్యం చేసుకుంటున్నారు. సూపర్ వైజర్లతో చెడిపోయినదానికన్నా రెండింతల అధిక ఎస్టిమేషన్ వేయించుకుంటున్నట్లు తెలిసింది. దీంతో పంచిన ముడుపులు, టెండరులో తగ్గించుకున్న అమౌంటును రాబట్టుకోవటమే కాకుండా అదనంగా పెద్దమొత్తంలో బిల్లులు పొందుతున్నారనే విమర్శలున్నాయి.

### ఇటీవలే దొరికిన ఓ కాంట్రాక్టర్....

కాగా గోదావరిఖనికి ఫైవింక్లైన్ ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్ సెక్టారు 02 లోని ఓ క్వార్టర్ విషయంలో పై తరహా ఘనకార్యం చేసి ఓ ఉన్నతాధికారికి రెడ్ హ్యాండెడ్ గా దొరికినట్లు తెలిసింది. మరి ఆ కాంట్రాక్టరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

# డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు జరుగుతుంది

### సీసీ కెమెరాల పుటేజీ సాయంతో గుర్తించే ప్రయత్నాలు : డీసీపీ విజయ్ కుమార్

హైదరాబాద్: బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడిరచారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీసీ కెమెరా పుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు. ఉదయం 3.28 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి ఇల్లు మొత్తం తిరిగినట్లు ఆమె చెప్పారు. కొన్ని కెమెరాలు ఆఫ్ చేసి, గంటన్నర పైగా ఇల్లు మొత్తం తిరిగాడని తెలిపారు. సీసీపుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. ఈ సంఘటన తరువాత ఇంట్లో పిల్లలు భయపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి, సీపీ కాల్ చేసి అడిగారని.. జరిగిన విషయం మొత్తం చెప్పానన్నారు డీకే అరుణ. నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఎటు వెళ్లాడనేది ఇంకా క్లారిటీ లేదన్నారు. తనకు ఎవరిపై అనుమానం లేదని.. తమకు ఎవరితోనూ గొడవలు కూడా లేవన్నారు.

### అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి..

# గాంధీ భవన్‌లా కాదు

ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# బిసిలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ అప్పు మరింత పెరిగింది.. లక్షల కోట్ల రూపాయల అప్పు బీసీలపై పెట్టారు అని ఆయన ఎద్దేవా చేశారు. 2 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఎంత ఉపాధి దక్కుతుంది, ఎన్ని నిధులు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. బీసీలకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది.. 60 శాతం బీసీలకు స్థానిక సంస్థల ప్రతినిధులు అయితే సరిపోదు.. శాసనసభలో కూడా ప్రాతినిధ్యం కావాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీలు ఆడుతున్న నాటకంలో బీసీలు బలి అవుతున్నారని పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఇక, మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు కొట్టివేసిందని శంకర్ తెలిపారు. దీనిపై సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతుంది.. టెక్నికల్ గా కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.. అలాగే, అడ్వకేట్ జనరల్ గా బీసీలకు అవకాశం రావడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి అన్నారు. ఆ మేరకు ఆదేశాలు ఇచ్చి సీఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. జడ్జి నియామకంలో కొలీజియంకు పంపే పేర్లలో అన్యాయం జరుగుతుంది.. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు 7నుంచి 8 వేల కోట్ల రూపాయలు వస్తాయని అనుకున్నాం.. 22 ఓట్లు ఉన్న ఓ ఇంట్లో 5 పదవులు ఉన్నాయి.. అలాగే, నల్గొండ జిల్లా నేతలకు ఒక్క ఇంట్లినే రెండు మూడు పదవులు ఉన్నాయని ఆరోపించారు. 19 మంది మాత్రమే బీసీలు ఉన్నారంటే అందరూ అర్థం చేసుకోవాలి.. బీసీల ఆత్మగౌరవ భవనాల్లో కూడా అన్యాయం జరిగింది.. ఎవరితోనూ సంబంధం లేదు.. బీసీలకు జరిగిన అన్యాయంపై మాట్లాడుతాను అని పాయల్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక, భవిష్యత్తులో బీసీలకు మంచి జరగాలనేదీ ఈ బిల్లు ఉద్దేశం అని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కాగితాల మీద కార్పోరేషన్లు ఇస్తే బ్రతుకులు మారవు.. 33 జిల్లాలను పాలిస్తున్న మీకే ఇంత ఆతృతగా ఉంటే దేశంలో ఇన్ని రాష్ట్రాలు దేశాన్ని పాలిస్తున్న మాకెంత ఆతృత ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సహేతుకం అయితే రిజర్వేషన్లు పెంచుకోవచ్చని చెప్పింది.. అప్పుడు సుప్రీంకోర్టులో సరైన వాదనలు వినిపించి ఉంటే ఆ తీర్పు వచ్చేది కాదు.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సరైన వాదనలు వినిపించింది కాబట్టి ఎస్సీ వర్గీకరణ జరుగుతుంది.. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు కోర్టును ఒప్పించగలిగాం.. మా బాధలు అందరికీ తెలియాలి.. కాంగ్రెస్ ఆలోచన తీర్మానం చేసి పంపితే అయిపోతుంది అన్నట్టు- ఉంది.. మంచి పని చేసే ముందు పాజిటివ్ గా ఆలోచన చేయాలి.. చర్చ ప్రారంభానికి ముందే ఇతరులపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు.. రాజకీయాల్లో బీసీల రిజర్వేషన్లకు మేం మద్దతు ఇస్తున్నామని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ వెల్లడిరచారు.

## ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారంప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ధ కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ-జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

### నటి రన్యారావుపై బీజేపీ

# వివాదాస్పద వ్యాఖ్యలు

### ఆమె స్మగ్లింగ్ వ్యవహారంలో మంత్రుల ప్రమేయం ఉంది

న్యూఢల్లీ:బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావుపై బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె ప్రైవేట్ భాగాల్లో బంగారం దాచి స్మగ్లింగ్ చేసిందంటూ హాట్ కామెంట్స్ చేశారు. అంతేకాకుండా బంగారం స్మగ్లింగ్ వ్యవహారంలో రాష్ట్ర మంత్రుల ప్రమేయం కూడా ఉందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బీజాపూర్ సిటీ ఎమ్మెల్యే బసంగౌడ పాటిల్ యత్నాల్ మాట్లాడుతూ.. 'ఆమె (రన్యారావు) తన శరీరమంతా బంగారంతో కప్పేసింది. తన ప్రైవేట్ భాగాల్లో బంగారం దాచి స్మగ్లింగ్ చేసింది. ఈ కేసులో రాష్ట్రానికి చెందిన కొందరు మంత్రుల ప్రమేయం ఉంది. అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించాను. రన్యారావుకు ఎయిర్‌పోర్ట్‌లో ఎవరు సహకరించారు, బంగారం ఎలా తీసుకొచ్చారు వంటి విషయాలన్నీ శాసనసభ సమావేశాల్లో బహిర్గతం చేస్తాను. ఈ వ్యవహారంతో ప్రమేయం ఉన్న మంత్రుల బండారం కూడా బయటపెడతాను' అంటూ హాట్ కామెంట్స్ చేశారు. రన్యా రావు దుబాయ్ నుంచి రూ.14 కోట్లకు పైగా విలువైన బంగారం స్మగ్లింగ్ చేస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెను అరెస్ట్ చేసిన అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఎస్) అధికారులు లావెల్లె రోడ్‌లోని ఆమె ఇంటిలో సోదాలు నిర్వహించగా రూ.2.06 కోట్ల విలువైన బంగారు నగలు, రూ.2.67 కోట్ల నగదు పట్టుబడ్డాయి. దీంతో పట్టుబడిన మొత్తం నగదు, బంగారం విలువ 17.29 కోట్లుగా అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆమె బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో ఉన్నారు. అయితే, తాను ఏతప్పూ చేయలేదని.. తప్పుడు కేసులో ఇరికించారంటూ పేర్కొన్నారు. తనను విమానంలోనే అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వివరణ ఇవ్వడానికి కూడా అధికారులు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXIV ADDI CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD

MVOP. NO. 1835 OF 2024

Between:
P.Narsimulu . ...Petitioner

And

Enugula Venkat Ramana and Others. ...Respondents

To,
1.Ranadheer Reddy,S/o.M.Sammi Reddy,Occ:Driver of the Crime Vehicle ,R/o.Plot No.179, Adithya Nagar, Hafeezpet, Serilingam Pally,R.R.Dist. ..........R3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 26-3-2025 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

M/s.Krishna Kumar,
Advocate,
Near Charmas,
Malakpet,Hyderabad.

# రైతులను కాపాడాలన్న చిత్తశుద్ధి.. ప్రభుత్వానికి లేదు

- 448 రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యలే
- ఎండిన పంటలను పరిశీలించి బాధితులను ఓదార్చిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి (ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్):** వనపర్తి మండలంలోని పెద్దగూడెం తండాలో గిరిజన రైతు జూలానాయక్ చేసిన 3ఎకరాల వరిపంట కరెంట్ కోతలతో సరియైన నీళ్ళు లేక ఎండిపోయిన పంటను సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి నిత్యం కేసీఆర్ ను నిందించడం తప్పా రైతులను, ప్రజలను ఆదుకోవాలన్న ధ్యాస, స్పృహ, చిత్తశుద్ధి లేదని అన్నారు. రైతులు సాగునీళ్ళు లేక, కరెంట్ కోతలతో, రైతు బంధు రాక హరిగోసా పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం 3ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని చెప్పడం బూటకమని ఇందుకు నిదర్శనం జూలానాయక్ అని చెప్పారు. ఈ రాష్ట్రంలో 3ఎకరాలు లోపల భూమి ఉన్న రైతులకు కేసీఆర్ రైతు బంధు ఇస్తే 67లక్షల 30వేల ఎకరాల రైతులు లబ్ది పొందారని అన్నారు. ఈ ప్రభుత్వ లెక్కల ప్రకారం 3ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని అంటున్నారు.. వాళ్ళ లెక్కల ప్రకారమే 58లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తే మిగతా 9లక్షల 30వేల ఎకరాలకు వివిధ కారణాలతో రైతు బంధు ఎగ్గొట్టారని అన్నారు. జూలా నాయక్ కుమారుడు హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవనం సాగించారని, ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకంతో అతని బ్రతుకు రోడ్డుమీద పడిందని, భార్యతో కలసి వరి సాగు చేస్తే కరెంట్ కోతలతో ఎండిపోయిందని, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల దీనస్థితి ఈ విధంగానే ఉందని, ప్రభుత్వం ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థిక మంత్రి, కరెంట్ మంత్రి, వ్యవసాయ మంత్రి సమన్వయంతో పనిచేసి ఉంటే 448 మంది రైతుల ఆత్మహత్యలు జరిగేవా....లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయేవా...రైతు బంధు రాక రైతులు గోసపడేవారా అని ఆయన గుర్తు చేశారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, ధర్మా నాయక్, కృష్ణా నాయక్, చిట్యాల రాము, చంద్రశేఖర్, నారాయణ్ నాయక్, టీక్య నాయక్, రూప్లా నాయక్ తదితరులు ఉన్నారు.

FORM NO.14 [See Regulation 33(2)]

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.**

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/330/2024 — Union Bank of India Versus Priyankari Garments and Others — 17-02-2025

To
**(CD 1) Priyankari Garments Rep By Its Proprietor Smt. G. Sandya Rani,** # Shop No. 2, Plot No. 1486, Apurupa Tonship, Pragathi Nagar, Kukatpally, Hyderabad -500090.
**(CD 2) G. Sandya Rani, Prop: M/S Priyankari Garments,** W/o Rajesh Naik, # 101, H.No. 15-29/1000, HIG-248, 2nd Phase, Dhanalaxmi Centre, KPHB Colony, Hyderabad-72.
**(CD 3) Yalamanchili Purnanada Prasad S/o Y.S.Apparao,** Aged: 63, Occ: Business, H.No. 2-22-1/130/302, Bhagyanagar, Kukatpally, Hyderabad-72.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/423/2020** an amount of **Rs. 1,11,83,293.99 ( Rupees One Crore Eleven Lakhs Eighty Three Thousands Two Hundred Ninety Three And Paise Ninety Nine Only )** along with pendentelite and future interest **@ 11.70 %** Simple Interest Yearly w.e.f. **11/03/2020** till realization and costs of **Rs. 1,70,500/- ( Rupees One Lakh Seventy Thousands Five Hundred Only)** has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **03/04/2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **17/02/2025.**

**Sd/- Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**

# పొద్దుటూరులో నీటికాలువ కబ్జా..

- అసైన్డ్ భూముల తర్వాత నీటి వనరులపై దోపిడీ
- అక్రమ కబ్జాదారులను అడ్డుకోండి.. పొద్దుటూరు చెరువుకు జీవం పోయండి
- నీటి వనరుల దోపిడీపై ప్రజల్లో ఆగ్రహం



**చేవెళ్ల, మార్చి 17(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి: పొద్దుటూరు గ్రామానికి ప్రధాన జీవనాధారం అయిన పెద్ద చెరువును నింపే కీలకమైన బూరుగోడు నీటి కాలువ ఇప్పుడు అక్రమ కబ్జాదారుల వలలో చిక్కుకుంది. వర్షపు నీరు ఈ కాలువ ద్వారా చెరువులో చేరాల్సి ఉండగా, కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు దానిని పూర్తిగా మూసి వేయడం గ్రామస్థుల ఆగ్రహానికి కారణమైంది.గ్రామంలోని చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించిన కేసీఆర్ ప్రభుత్వం నీటి నిల్వలు పెంచి భూగర్భజలాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, కబ్జా వల్ల కాలువ మూసుకుపోవడం గ్రామ రైతులు, ప్రజలకు నీటి కొరతను మరింత తీవ్రతరం చేస్తోంది. ఈ అక్రమ కబ్జాలను ఖండించిన మాజీ వార్డు మెంబర్ నాని రత్నం, "నీటి కాలువను మూసివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వెంటనే కాలువను తిరిగి తెరిచి చెరువును నింపే ఏర్పాట్లు చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ నీటి కాలువ పొద్దుటూరు రెవెన్యూ పరిధిలోని 334 సర్వే నంబర్ భూభాగంలో ఉంది. కావున సంబంధిత అధికారులు పరిశీలించి తక్షణమే కాలువను అక్రమ కబ్జాదారుల నుంచి విముక్తి చేసి, చెరువుకు నీటిని అందించే చర్యలు తీసుకోవాలని నీటి వనరులు కాపాడేందుకు అధికారులు, రెవెన్యూ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని పొద్దుటూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
MANAPPURAM HOME FINANCE LTD.
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం. 022-68194000/022 - 66211000. బ్రాంచ్: కడప

**అమ్మకం సహిత వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడినట్లుగా వారి రుణ బాధ్యతను క్లియర్ చేయమని సలహా ఇస్తున్నాము. విఫలమైనచో బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం ఈ క్రింద తెలపబడిన సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సదరు చట్టము క్రింద వేలం నోటీసుగా కూడా ఇవ్వబడుతున్నది.

| క్ర. సం. | రుణ ఖాతా నెంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/ల &హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనత తేది | రావల్సిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు బయానా మొత్తం రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | MLAP009 7005580 | షేక్ నజియా తస్లీమ్‌జి & ఎస్ షాబుద్దీన్ | సర్వే నెం. 204/2ఎ, ప్లాట్.నం. 40 ఇ, డోర్ నెం. 10/145 రాయల్ కాలనీ నారాయణపురం తపోవనం అనంతపురం, కెనాల్ తపోవనం హైవే దగ్గర, అనంతపూర్, పి.ఓ. రామచంద్రనగర్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్, పిన్: 515004 | 13-02-2025 | Rs. 7,75,455/- | Rs. 8,20,000/- & Rs. 2,05,000/- | 24-03-2025 | 21-04-2025 న మ. 3.00 గం.ల వరకు |

**వేలం ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. 42/221, 1వ అంతస్తు, ఎన్‌జీఓ కాలనీ మెయిన్ రోడ్, నల్లరతి మెడ్స్ ఎదురుగా, కడప- 516002.
**నియమ నిబంధనలు:** (1) వేలంలో పాల్గొనేందుకు, కాగోరు బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డీడీ ద్వారా బయానా నగదును డిపాజిట్ చేయాలి. (2) విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన బయానాను మినహాయించి అతని/ఆమె పేరున నిర్ణయించబడిన అమ్మకము పై వెంటనే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, మిగిలిన అమ్మకపు ధరను అమ్మకం తెలియజేసిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. (3) విజయవంతమైన బిడ్డరు చెల్లింపులను అమలు చేయడంలో విఫలమైనట్లయితే లేదా ఏదైనా పద్ధతిలో అమ్మకపు నిబంధనలకు కట్టుబడి ఉండటంలో విఫలమైతే, ఇంతకముందు డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె సదరు జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమును కలిగి ఉండరు. (4) ఏదైనా కారణం చేత, బహిరంగ వేలం రోజున, రిజర్వు ధర కార్యరూపం దాల్చకపోతే, అప్పుడు ఆ తర్వాత అనుకూలమైన తేదీన సంబంధిత ఆస్తితో లావాదేవీ చేయుటకు రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందాన్ని పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంటుంది. (5) అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ఉంటుంది, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం/ సెమీ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ నుండి క్లెయిమ్‌లు/బకాయిల ఏవైనా ఉంటే వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించాలి. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో కలుపుకొని అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. (6) అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన / అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం లేకుండా అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి / రద్దు చేయడానికి హక్కును కలిగి ఉన్నారు. (7) బయానా మొత్తాన్ని చెల్లించడానికి కాగోరు బిడ్డరు వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ వేళల్లో కంపెనీచే నిర్వహించబడిన ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించవచ్చును. (8) ఇది పైన తెలిపిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని గమనించగలరు. కానీ వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి సాధారణ ప్రజలకు ఆహ్వానం మాత్రమే.

తేదీ: 18/03/2025, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

# రండి.. రిజర్వేషన్ల సాధనకు కేంద్రంతో పోరాడుదాం

ఆయనను కోరతానని తెలిపారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మంగళవారం అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు.కులగణన, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఏడాది లోపు పూర్తి చేస్తామని చెప్పారు. రిజర్వేషన్లపై కేంద్రం అంగీకారం కోసం పోరాడతామని వెల్లడించారు.

తెలంగాణలో 56.36 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని వివరించారు. బలహీనవర్గాలకు అండగా నిలబడాలనే.. కామారెడ్డి సభలో డిక్లరేషన్ పెట్టామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చెప్పినట్లే.. తెలంగాణలో కులగణన చేశామన్నారు. గతేడాది ఫిబ్రవరి 4న కేబినెట్‌లో తీర్మానం చేశామని చెప్పారు. తొలి దఫా సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశమిచ్చామన్నారు. 3.55 కోట్ల మందికిపైగా సంపూర్ణ వివరాలు అందించారన్నారు. ఈ సర్వేలో 75 వేలమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామ న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ పక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మార్చారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్నవి ఆంధ్రకు, తెలంగాణలో ఉన్నవి తెలంగాణకు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా పేర్లు మార్చుకోవడం జరుగుతోందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రకు వెళ్లిందని, తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. దీనికి అర్థం ఎన్టీఆర్ పై గౌరవం లేనట్లు కాదని గుర్తు చేశారు. అదే కోణంలో తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవడం సముచితం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు యూనివర్సిటీకి ఆంధ్రాలో అదే పేరు కొనసాగుతోంది. కానీ తెలంగాణలో కొత్త నామకరణం చేయడం జరిగిందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు అసలు భాషనే లేదు అన్న సందర్భంలో గోల్కొండ పత్రిక ప్రారంభించి కవులను ఏకథాటిపైకి తెచ్చి నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సురవరం సేవ మరువలేనిదని అందుకే ఆయన పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం సముచితం అని అన్నారు.

FORM NO.14 [See Regulation 33(2)]

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.**

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/684/2024 — Union Bank of India Versus Sri Ramanna Lukka and Another — 17-02-2025

To
**(CD 1) Sri Ramanna Lukka S/o L.Srinivasa Rao,** Occ. Self Employed 5-5-35/290/A, Mytri Nagar, Behind Metro Shopping Malls, Kukatpally, Hyderabad-500072. **Also At:** Flat No.402, 4th Floor, Swapna Sree Residency, H.No.5-35-322, Plot No.90, Sai Baba Colony Phase-I, Mytri Nagar, Kukatpally, Hyderabad, Telangana-500072.
**(CD 2) Smt Nagalakshmi W/o Sri Ramanna Lukka,** 5-5-35/290/A, Mytri Nagar, Behind Metro Shopping Mall, Kukatpally, Hyderabad, Telangana-500072. **Also At:** Flat No.402, 4th Floor, Swapna Sree Residency, H.No.5-35-322, Plot No.90, Sai Baba Colony Phase-I, Mytri Nagar, Kukatpally, Hyderabad, Telangana-500072.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/811/2022** an amount of **Rs. 24,65,832.32 (Rupees Twenty Four Lakhs Sixty Five Thousands Eight Hundred Thirty Two And Paise Thirty Two Only)** along with pendentellite and future interest **@ 9.65 %** Simple Interest Yearly w.e.f. **10/10/2022** till realization and costs of **Rs. 66,210/- (Rupees Sixty Six Thousands Two Hundred Ten Only)** has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **03/04/2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **17/02/2025.**

**Sd/- Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్- గన్‌ఫౌండ్రీ, మెజ్జనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, అబిడ్స్, హైదరాబాద్- 01.

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద)
ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమేమనగా బ్యాంకు నుండి పొందిన రుణసదుపాయముల పై అసలు మరియు వడ్డీ చెల్లించుటలో విఫలమైనందున మీ రుణాలను **నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)**గా వర్గీకరించడమైనది. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఆఖరిగా తెలియజేసిన చిరునామాలపై వారికి నోటీసు జారీ చేసినారు. కాని అవి బట్వాడ కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున ఈ బహిరంగ నోటీసు రూపములో వారికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు / నోటీసు తేదీ/ఎన్‌పిఎ తేదీ | ఆస్తుల వివరాలు/అమలు చేయబోతున్న సెక్యూర్డ్ ఆస్తుల చిరునామాలు | రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | **1) శ్రీ మైసూర్ నర్సిములు తండ్రి శ్రీ ఎం. రామచంద్రయ్య, 2) శ్రీ మైసూర్ దశరథ్** తండ్రి ఎం. రామచంద్రయ్య, ఇం.నెం. 8-10/5, ప్లాట్ నెం.1, మహారాష్ట్ర బ్యాంక్ దగ్గర, బడంగ్‌పేట్ నగర్, బాలాపూర్, హైదరాబాద్-500079. **వ్యాపార చిరునామా: 1) మెస్సర్స్ ఎ1 కాస్మెటిక్ బ్యూటీ కేర్ ప్రొప్రైటర్: ఎం. నర్సిములు,** ఇం.నెం. 18-8-192/8/3, ఫిసల్‌బండ, మదీనా డిపో ఎదురుగా, హైదరాబాద్-500059. **2) మెన్స్ హెయిర్ స్టైల్ ప్రొప్రైటర్: శ్రీ దశరథ్,** ఫిసల్‌బండ, మదీనా డిపో ఎదురుగా, హైదరాబాద్-059. **డిమాండ్ నోటీసు తేదీ 11.03.2025 ఖాతా నం. 37560629640 బ్రాంచ్: జల్‌పల్లె (18886) ఎన్‌పిఎ తేదీ: 10.03.2025** | శ్రీ ఎం. నర్సిములు తండ్రి ఎం. రామచంద్రయ్య మరియు శ్రీ ఎం. దశరథ తండ్రి ఎం. రామచంద్రయ్య పేరున ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చంపాపేట్ వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3532/2018, తేదీ 28.02.2018 ప్రకారం రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ నగర పంచాయతీ క్రింద బాలాపూర్ రెవెన్యూ మండలం, బాలాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 59/1 మరియు 59/2 మరియు 59/3లో ఆర్‌సిసి రూఫ్‌తో 704 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 211 చ.గ.లు లేదా 176.41 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.1 లోని నెం. 8-10/5 కలిగిన ఇంటి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ప్లాట్లు, దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ప్లాట్లు, పశ్చిమం: ప్లాట్ నెం.2. | **11.03.2025** నాటికి రూ. **31,02,253/-** + దానిపై వడ్డీ, ఛార్జీలు & అనుషంగిక ఖర్చులు. |

నోటీసుకు ప్రత్యామ్నాయ సర్వీసుల కొరకు చర్యలు చేపట్టబడినవి. కావున పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (ఏదైతే వర్తించునో)లను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తమును చెల్లించమని కోరుతూ, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 17.03.2025, ప్రదేశము: హైదరాబాద్, — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# 48 గంటల బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు పిలుపు




**హైదరాబాద్, మార్చి 17 (నినాదం న్యూస్):** ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, సహకార బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలోని 8 లక్షలకు పైగా ఉద్యోగులు మరియు అధికారులను సూచిస్తూ, 9 బ్యాంక్ యూనియన్ల ఉమ్మడి సమన్వయ సంస్థ అయిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ 2025 మార్చి 23వ తేదీ అర్ధరాత్రి నుండి మార్చి 25వ తేదీ అర్ధరాత్రి వరకు 2 రోజుల (48 గంటలు) నిరంతర సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు ప్రధాన కారణం బ్యాంకు ఉద్యోగుల పలు డిమాండ్లు.

అన్ని కేడర్‌లలో తగినంత నియామకాలు చేపట్టాలని, తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, బ్యాంకింగ్ పరిశ్రమలో వారానికి 5 రోజుల పనిని అమలు చేయాలని, ఉద్యోగ భద్రతను బెదిరించే, ఉద్యోగులు మరియు అధికారుల మధ్య విభజన మరియు వివక్షను సృష్టించే, 8వ జాయింట్ నోట్‌ను ఉల్లంఘించే మరియు ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్బీ)ల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే పనితీరు సమీక్ష మరియు పీఎల్ఐ పై ఇటీవల డిఎఫ్ఎస్ ప్రభుత్వ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, క్రమశిక్షణ లేని బ్యాంకింగ్ ప్రజల దాడి/దుర్భాషల నుండి బ్యాంక్ అధికారులు/సిబ్బంది భద్రత కల్పించాలని, పీఎస్బీ లలో వర్క్‌మెన్/ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని, ఐబీఏ తో పెండింగ్‌లో ఉన్న అవశేష సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల పథకం మాదిరిగానే గ్రాట్యుటీ చట్టాన్ని సవరించి పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడంతో పాటు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని, ఉద్యోగులు మరియు అధికారులకు రాయితీ నిబంధనలపై అందించే సిబ్బంది సంక్షేమ ప్రయోజనాలపై ఆదాయపు పన్నును వసూలు చేయవద్దని, నిర్వహణలు దానిని భరించాలని, ప్రభుత్వం ఐడీబీఐ బ్యాంకులో కనీసం 51% ఈక్విటీ మూలధనాన్ని నిర్వహించాలని, ఉద్యోగులు మరియు అధికారుల సేవా పరిస్థితులను ప్రభావితం చేసే మరియు ద్వైపాక్షికతను దెబ్బతీసే విధాన విషయాలపై డిఎఫ్ఎస్ ద్వారా పీఎస్బీ ల సూక్ష్మ నిర్వహణను ఆపాలని, బ్యాంకులలో శాశ్వత ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్ చేయడం ఆపాలని, బ్యాంకింగ్ పరిశ్రమలో అన్యాయమైన కార్మిక విధానాలను ఆపాలని యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి.

బ్యాంకులు ప్రజా వినియోగ సంస్థలు కావడం వల్ల వినియోగదారులకు మరియు సాధారణ బ్యాంకింగ్ ప్రజలకు సేవ చేయడానికి తగినంత సిబ్బందిని అందించాలి. కానీ గత దశాబ్దంలో తగినంత సిబ్బందిని నియమించకపోవడం వల్ల శాఖలలో తీవ్రమైన సిబ్బంది కొరత ఏర్పడింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రభుత్వం యొక్క అన్ని పథకాలను అమలు చేస్తున్నప్పటికీ, వినియోగదారులకు సేవ చేయడానికి తగినంత సిబ్బందిని అందించడం లేదు. 2013 నుండి 2024 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులలో గుమాస్తాలు 1,51,835 మంది, సబ్స్టాఫ్ 59,280 మంది తగ్గారు. మొత్తం బ్యాంక్ సిబ్బంది 1,39,811 మంది తగ్గారు. దీనికి విరుద్ధంగా, ప్రైవేట్ రంగ బ్యాంకులలో సిబ్బంది సంఖ్య 6,17,406 పెరిగింది.

ఆర్బీఐ, బీమా కంపెనీలు మొదలైన ఆర్థిక రంగం అంతటా వారానికి 5 రోజుల పనిని అనుసరిస్తున్నారు. ప్రభుత్వంలో కూడా 5 రోజుల పని, ఐటీ రంగంతో సహా అనేక ప్రైవేట్ రంగాలలో కూడా వారానికి 5 రోజుల పని విధానం ఉన్నదని, భారతీయ బ్యాంకులు కూడా దీనికి అంగీకరించి ఒక సంవత్సరం క్రితం ప్రభుత్వానికి సిఫార్సు చేశాయనీ, కానీ ఈ సమస్య ఇంకా పెండింగ్‌లో ఉందని, వెంటనే ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు.

సిబ్బంది సామర్థ్యాన్ని నెలవారీ సమీక్షించడంపై ప్రభుత్వం యొక్క ఇటీవల ఏకపక్ష సూచనలను వెంటనే ఉపసంహరించుకోవడం, యూనియన్లతో చర్చలు లేకుండా ప్రోత్సాహక పథకంలో మార్పులు, గత 10 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులలో వర్క్‌మెన్/ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టులను భర్తీ చేయడం, కాంట్రాక్ట్ ప్రాతిపదికన బ్యాంకులలో శాశ్వత ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్ చేయడం ఆపడం వంటి ఇతర ముఖ్యమైన డిమాండ్లు కూడా ఉన్నాయి.

ఈ డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం లేదా యాజమాన్యం ముందుకు రాకపోవడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు ప్రజల మద్దతును కోరుతూ, వారికి కలిగే అసౌకర్యానికి మన్నించమని యూనియన్లు విజ్ఞప్తి చేస్తున్నాయి.

**HDFC BANK — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
బ్రాంచ్: బ్లాక్-బి, 3వ అంతస్తు మీనాక్షి టెక్ పార్క్, గచ్చిబౌలి, హైదరాబాద్-500081
టెలీ నెం. 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (తేది: 17 మార్చి, 2023 నాటి గౌ॥ ఎన్‌సిఎల్‌టి-ముంబై వారి ఉత్తర్వు ద్వారా ఆమోదం పొందిన విలీన పథకం క్రింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు విలీనమైనారు) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద తెలియజేసినట్లు సంబంధిత నోటీసు/లుల తేది నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసు/లలలో తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని రుణగ్రహీత(లు)ను కోరుతూ వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.
ఈ క్రింది సంతకందారు సదరు రుణగ్రహీత(లు) తెలియబర్చిన ఆఖరి చిరునామాల యొక్క ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించడమైనది. అంతేగాక సదరు నోటీసు కాపీలు ఈ క్రింది సంతకందారు వద్ద లభ్యమగును మరియు రుణగ్రహీత(లు) సంబంధిత సదరు కాపీలు కావల్సిన వారు ఈ క్రింది సంతకందారు నుండి ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును.
ఇందుకు సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన రుణ ఒప్పందము మరియు ఇతర డాక్యుమెంట్లు/వ్రాసిన దాని ప్రకారము ఏవైనా ఉన్నచో వీటితో చదువబడే బకాయి మొత్తము చెల్లింపు తేదీ మరియు/లేదా రాబట్టుకొను వరకు కాలమ్ (సి) నందు దిగువ తెలియజేయబడిన సంబంధిత తేదీల నుండి సదరు డిమాండ్ నోటీసులలో వివరించబడిన ప్రకారము తదుపరి వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లతో క్రింద తెలియజేయబడిన మొత్తములను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా **హెచ్‌డిఎఫ్‌సికి** చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత(లు)కు మరొక పర్యాయము ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. సదరు రుణగ్రహీత(లు)చే వరుసగా **హెచ్‌డిఎఫ్‌సికి** దిగువ సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి(లు) రుణం తిరిగి చెల్లించుటకు తగిన విధంగా సెక్యూరిటీగా తనఖా పెట్టబడినవి. సెక్యూర్డ్ ఆస్తి/లను విడిపించుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు) దృష్టికి తేవడమైనది.

| క్ర సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు పేరు | మొత్తము రుణ బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (a) | (b) | (C) | (d) | (e) |
| 1 | శ్రీ పట్లోళ్ల సిద్దప్ప (రుణగ్రహీత) శ్రీ మహమ్మద్ షఫియుద్దీన్ (హామీదారు) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 15,47,860/- (రూపాయలు పదిహేను లక్షలు నలభై ఏడు వేల ఎనిమిది వందల అరవై మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా- జహీరాబాద్, సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, మెదక్ జిల్లా, జహీరాబాద్ మండలం, అల్లిపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ, నారాయణ నగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 67/ఎల్‌యుయులోని 146.66 చ.గ.లు లేదా 122.60 చ.మీ.లు లేదా 1320 చ.అ.లకు సమానము, ఉత్తరం నుండి దక్షిణం 33-00 అడుగులు మరియు తూర్పు నుండి పశ్చిమం 40-00 అడుగుల వరకు ఉండే రెసిడెన్షియల్ ప్లాట్ నం. 73లో ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.66, తూర్పు: ప్లాట్ నం.72, పశ్చిమం: ప్లాట్ నం.74. |
| 2 | శ్రీమతి మొగిలిశెట్టి అరుణ (రుణగ్రహీత) శ్రీ ఆకుల బాలగురవయ్య (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 26,17,852/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల యాభై రెండు మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | మేడ్చల్ జిల్లా, కూకట్‌పల్లి జిహెచ్‌ఎంసి సర్కిల్ సర్కిల్ క్రింద & మండలం, కూకట్‌పల్లి గ్రామం, విజయనగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.లు 117 నుండి 120, 121, 122 నుండి 129 లలోని ప్లాట్ నెం.లు 30 & 45 (ఉత్తర భాగము) లలో ఇంటి నెం.2-22-99/బి/303, పిటిఐఎన్ నెం. 1140211637, 720 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో పాటు (330.75 చ.గ.లలోని) 414.0 చ.గ.లు లేదా 11.70 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు "అను రెసిడెన్సీ" లోని ప్లాట్ నెం.303 (మూడవ అంతస్తులోనిది) యావదాస్తి. సరిహద్దులు:- మొత్తం కాంప్లెక్స్‌కు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.30 భాగం, దక్షిణం: ప్లాట్ నెం.45 భాగం, తూర్పు: భీమ్ రావుకు చెందిన భూమి, పశ్చిమం: 30-0" వెడల్పు రోడ్డు. ప్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్ & మెట్లు, పశ్చిమం: ప్లాట్ నెం.302. |
| 3 | శ్రీమతి మదుపు రామ్ మల్లా రెడ్డి (రుణగ్రహీత) శ్రీమతి ఆర్తి గిరెడ్డి (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 26,77,266/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల రెండు వందల అరవై ఆరు మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, మియాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.45 భాగములోని ప్లాట్‌నెం.లు 181 & 126 మరియు 182 & 125లో నిర్మించబడి ఉండి (మొత్తం 80.00 చ.గ.ల విస్తీర్ణములోని) 40.00 చ.గ.లు లేదా 33.44 చ.మీ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలతో కలుపుకొని) 1015.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన మెస్సర్స్ సత్యసాయి బిల్డర్స్ & డెవలపర్స్ వారిచే నిర్మించబడిన "సాయి కృప రెసిడెన్సీ"లోని ప్లాట్ నెం.504, (ఐదవ అంతస్తులో), (మునిసిపల్ హౌస్‌గా నెం. 3-ఎస్‌ఆర్‌కె/504గా అస్సెస్ చేయబడినది) (పిటిఐఎన్ నం: 1129946760) గల పూర్తి అయిన ఫ్లాట్ యావదాస్తి. సరిహద్దులు:- ఖాళీ భూమి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నంబర్లు: 183 & 124, దక్షిణం: ప్లాట్ నంబర్లు: 180 & 127, తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: సర్వే నంబర్ 80లోని భూమి, ప్రహరీ గోడ సరిహద్దు. ఫ్లాట్.నం: 504 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: కారిడార్. |
| 4 | శ్రీమతి డి ఎన్ పి ప్రియ దర్శిని (రుణగ్రహీత) శ్రీ గుంటు శివ ప్రసాద్ (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 10,78,761/- (రూపాయలు పది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల అరవై ఒకటి మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం షాద్‌నగర్, సబ్ రిజిస్ట్రార్ షాద్ నగర్, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కొత్తూర్ మండలం, పెంజర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మొత్తం ఎ.17.37 గుం.ల లో సర్వే నెం.లు 426/ఇఎస్, ఆర్‌యు, ఆర్‌యుయు, యుయు, యు/2, యు/1 మరియు సర్వే నెం. 296/ఎ, 297/ఇ, ఇఇ, 298/ఎ లలోని లేఅవుట్, హెచ్‌ఎండిఎ హైదరాబాద్ వారిచే ఆమోదించబడిన LP.NO.141/LO/PLG/HMDA/2019 ప్రకారం "జాస్మిన్ కౌంటీ"గా పిలువబడే లేఅవుట్‌లోని 200 చ.గ.లు లేదా 167.23 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నం. 135 యావదాస్తి. సరిహద్దులు : ప్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 136, దక్షిణం: ప్లాట్ నం. 134, తూర్పు: 30" వెడల్పు రోడ్, పశ్చిమం: ప్లాట్ నం. 130. |
| 5 | శ్రీమతి దుంపల కల్పన (రుణగ్రహీత) శ్రీ బొడ్డేపల్లి రమేష్ కుమార్ (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 60,42,826/- (రూపాయలు అరవై లక్షలు నలభై రెండు వేల ఎనిమిది వందల ఇరవై ఆరు మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, శేరిలింగంపల్లి మండలం, మదీనగూడ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 195 భాగములోని మొత్తం 1967.97 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 55.97 చ.గ.ల విస్తీర్ణము గల భూమి దామాషా అవిభాజ్య వాటాతో పాటు 1200 చ.అ.లు లేదా 111.48 చ.మీ.ల (కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ స్పేస్‌తో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో "శ్రీ సత్య రెసిడెన్సీ" యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 205 యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. |

* చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా వసూలయ్యేంత వరకు అయిన తదుపరి వడ్డీ, వ్యయాలు ఛార్జీలు, మొదలైన వాటితో.
సదరు రుణగ్రహీతలు పైన పేర్కొన్న విధంగా **HDFCకు** చెల్లింపుచేయడంలో విఫలమైతే, ఖర్చులు మరియు పరిణామాలకు పూర్తిగా సదరు రుణగ్రహీత(లు) బాధ్యతలపై సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించు నియమాల క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి (ఆస్తులు / స్థిరాస్తి (స్థిరాస్తులపై) **HDFC** ముందుకు సాగుతుంది.
**HDFC** ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి (ఆస్తులు)/స్థిరాస్తి (స్థిరాస్తులు) అమ్మకం, లీజు, ఇతరత్రా ఏ విధంగానైనా బదిలీ చేయటానికి సదరు చట్టం క్రింద సదరు రుణగ్రహీత(లు) నిరోధించబడినారు. ఏ వ్యక్తి అయినా సదరు చట్టంలోని నిబంధనలను లేదా దాని క్రింద రూపొందించిన నియమాలను ఉల్లంఘిస్తే, లేదా ఉల్లంఘించేందుకు ప్రేరేపిస్తే చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా కారాగార శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుటకు బాధ్యులవుతారు.

తేది: 15-మార్చి-2025 — హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ తరపున
ప్రదేశం: హైదరాబాద్ — సం/- ఆధీకృత అధికారి
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి - 400020



# వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు!

సంపాదకీయం

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్ధజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యా ను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది.ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది.


ఆయాదే శాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చ రిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీ యంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్న వారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధా న్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభా వం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభా వం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉం టాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగ వచ్చని, ఇది కమ తంలోపంటదిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్థాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా-ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతిఒక్కరూఅవగాహన చేసుకోవాలి.ప్రధానంగా భారతఆర్థికవ్యవస్థ అత లాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి.దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహందక్కడం లేదు.దేశీయం గా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది.ఈదశలో మనపాలకులు గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సా హకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి.అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలోపేతం కాగలదు.ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు.అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థికవ్యవస్థ నిలదొక్కు కోగలదు.

# మహాత్మునిపై మహా విచారణ మరిచిపోలేని సంఘటన

## దేశంలో గాంధీజీ ఎదుర్కొన్న తొలి కోర్టు విచారణ దినం

**జాతిపిత మహాత్మాగాంధీ జీవితంలో 11 సార్లు జైలుకు వెళ్లాడు. ఆయనకు వేసిన జైలు శిక్షలన్నీ పూర్తిగా అనుభవిస్తే 11 సంవత్సరాల 19 రోజులు జైల్లో ఉండాల్సి వచ్చేది. వివిధ సందర్భాలలో ఆయన శిక్ష తగ్గించేవారు, అలా ఆయన మొత్తం 6 సంవత్సరాల 10 నెలలు జైల్లో గడిపాడు. 39 యేళ్ల వయసులో ఆయన మొదటిసారి జైలుకి వెళ్లాడు. 75 యేళ్ల వయసులో ఆఖరిసారి జైలు నుండి బయటకు వచ్చాడు. బ్రిటిష్ వలస పాలకుల ఇష్టారాజ్య వ్యవహారాల పట్ల గాంధీజీ పలు మార్లు నిరసించాడు. పాలకుల నిర్ణయాలను వ్యతిరేకించాడు. తిరుగు బాటును బోధించాడు. సామూహిక పౌర శాసనోల్లంఘనాన్ని అనుసరించాడు. అనేకసార్లు జైలుకు వెళ్లాడు. అరెస్టు చేసినప్పుడు ఆయన నేరాన్ని వెంటనే అంగీకరించే వాడు. తనకు కఠిన శిక్ష విధించమనేవాడు.**

జైలు జీవితమంటే కష్టం, జైలుకి వెళ్లడమంటే అవమానం, జైలంటే భయంకరం, జైలంటే నేరస్తులకు శిక్షా కేంద్రం అనే సాధారణ భారతీయులకు జైలు పట్ల గల అభిప్రాయాలను, ఆలోచనలను మనసుల్లోంచి తొలగించే నిరంతర ప్రయత్నాలు చేశాడు. ప్రజల స్వేచ్ఛకు గండి కొట్టిన రౌలత్ చట్టం, అత్యంత దారుణమైన జలియన్వాలాబాగ్ మారణ హెరీమం నేపథ్యంలో సహాయ నిరాకరణకు పిలుపునిచ్చిన గాంధీజీ, దేశ ప్రజలను చైతన్య పరుస్తూ యంగ్ ఇండియాలో వ్యాసాలు రాశాడు. ఇవి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రజలను రెచ్చగొట్టేలా ఉ న్నాయంటూ.. గాంధీజీపై భారత నేర శిక్షాస్మృతి 124ఏ కింద రాజద్రోహం బ్రిటిష్ అధికారులు కేసు నమోదు చేశారు. గాంధీజీతో పాటు యంగ్ ఇండియా ప్రచురణకర్త ఎస్.జి.బంకర్ పై కూడా కేసు నమోదు చేశారు. ఈ కేసులో 1922 మార్చి 18న అహ్మదాబాద్ లోని ప్రభుత్వ సర్క్యూట్ హౌస్లో 'మహా విచారణ' మొదలైంది. భారత దేశంలో గాంధీ ఎదుర్కొన్న సంబంధిత మొదటి కోర్టు విచారణ మరిచిపోలేని సంఘటన. కోర్టులో విచారణ ఆరంభం కాగానే గాంధీజీ తనపై అభియోగాలన్నింటినీ అంగీకరించారు. విప్లవ కార్యకలాపాల అభియోగాలపై జడ్జి గాంధీకి ఆరేళ్లు సాధారణ జైలు శిక్ష విధించాడు. "మీతో రాజకీయంగా విభేదించేవారు కూడా మిమ్మల్ని ఉన్నతమైన మనిషిగా, పవిత్రమైన సాధు జీవితం గడిపే వ్యక్తిగా గౌరవిస్తారు," అన్నారు నాటి న్యాయ మూర్తి బ్రూమ్ ఫీల్డ్. గాంధీ మాట్లాడుతూ, "భారత దేశమంతా గౌరవించే దేశభక్తులు చాలా మంది ఈ సెక్షన్ కిందే జైలుకి వెళ్లారని నాకు తెలుసు, నాకూ ఇదే విధించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. నేను నిప్పుతో ఆటలాడుతున్నానని నాకు తెలుసు, అయినా నేను అదే పని చేస్తాను." అన్నాడు. గాంధీ కోర్టు గదిలోకి వచ్చి, వెళ్లిపోతున్నప్పుడు అక్కడున్నవారంతా గౌరవంగా లేచి నిలబడ్డారు. పోలీసులు ఆయనను ముంబయి రాజకీయ ఖైదీ నం. 50 అని పేర్కొన్నారు. అడ్వొకేట్ జనరల్ స్ట్రాంగ్మన్ గాంధీజీ పై నేరారోపణలు చేస్తూ, అహింస పేరుతో ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రజలను గాంధీ రెచ్చగొడుతున్నారని, ముంబయి, మలబార్, చౌరీచౌరా సంఘటనల్లోని హింసాకాండను కూడా దృష్టిలో ఉంచుకొని తీర్పునివ్వాలని ని కోరాడు. గాంధీజీ తన వాదన వినిపిస్తూ... అడ్వొకేట్ జనరల్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నానని, ప్రభుత్వ వ్యవస్థ పట్ల అయిష్టమనేది తనకు అలవాటుగా మారిందని, మంచికి సహకారం ఎలాంటిదో.. చెడుకు సహాయ నిరాకరణ కూడా అలాంటిదేనని పేర్కొన్నాడు. హింసాయుతమైన సహాయ నిరాకరణ అనేది చెడును మరింత పెంచుతుందే తప్ప తగ్గించదనేది నా దేశవాసులకు తెలియ చెప్పాలను కుంటున్నాని, ముంబయి, చౌరీచౌరా సంఘటనలు తప్పేనని, బాధ్యతగల వ్యక్తిగా తాను నిర్ణయాలు తీసుకున్నప్పుడు వాటి పరిణామాలను కూడా ఊహించి ఉండాల్సిందని, నిప్పుతో ఆడుకుంటున్నానని తనకు తెలుసునన్నారు. అయితే దేశానికి తీరని హాని చేస్తున్న మీ ప్రభుత్వాన్ని సమర్థించలేను గదా అంటూ, హింస లేకుండా ఉద్యమం ఉండాలనుకున్నా, కానీ కొన్నిసార్లు నా ప్రజలు పిచ్చిగా వ్యవహరించారని, అందుకు క్షమాపణలు చెబుతున్నానని, అలాగని తాను క్షమాభిక్ష కోరటం లేదన్నాడు. అందుకే తనకు అత్యంత కఠినాతి కఠినమైన శిక్ష విధించాలని కోరుకుంటున్నానని... అహింస అంటే చెడుకు సహాయ నిరాకరణ చేసినందుకు విధించే శిక్షను భరించటం కూడా అంటూ. మీచట్టం ప్రకారం కఠినాతి కఠిన శిక్ష విధించండి. న్యాయమూర్తి దృష్టిలో తనది నేరం కావచ్చునని, తన దృష్టిలో మాత్రం పౌరుడిగా తన బాధ్యత అని వివరించాడు. జడ్జి తాము అనుకుంటున్న అదే నేరాన్ని అనేకమంది ఆంగ్లేయులు, అధికార యంత్రాంగంలోని భారతీయ సహచరులు కూడా చేస్తున్నారన్నాడు. భారత్ కు బ్రిటిష్ వ్యవస్థ చేసినంత హాని మరేదీ చేయలేదని, ప్రజల స్వేచ్ఛను హరించే రౌలత్ చట్టం తేవడం, జలియన్ వాలాబాగ్ లో, పంజాబ్ లో దారుణాలకు పాల్పడడం లాంటి అవాంచనీయాల వ్యవస్థ పట్ల ఆరాధన పెంచుకుంటే పాపం చేసిన వాడినవుతానని ఆయన నొక్కి చెప్పాడు. తమరు పాటిస్తున్న చట్టం ప్రజలకు హాని చేస్తోందని భావిస్తే.. మీ పదవికి రాజీనామా చేసి, ఆ చెడుకు దూరంగా ఉండండి అని, తమ చట్టం ప్రజలకు మేలు చేసేదే అని అనుకుంటే తనను దోషిగా నిర్ధారించి కఠినాతి కఠిన శిక్ష విధించండి అంటూ అంటూ గాంధీజీ ముగించాడు. గాంధీజీ మాటలకు చలించిన న్యాయమూర్తి బ్రూమ్ ఫీల్డ్ అనూహ్యంగా గాంధీజీ ముందు తలవంచి అభివాదం చేసి తన తీర్పు చదివారు. బహుశా ఏ న్యాయ మూర్తికైనా ఇలాంటి పరిస్థితి ఇబ్బందికరమైనదే, నా సర్వీసులో మీలాంటి ప్రత్యేకమైన వ్యక్తిని చూడ లేదు. చూడను కూడా. రాజకీయంగా మీతో విభేదించేవారు కూడా మీ విలువలను, ఆదర్శ జీవితాన్ని గౌరవించకుండా ఉండలేరు... అంటూ ఆరేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు జడ్జి ప్రకటించారు. ఒకవేళ ఈ శిక్షను ప్రభుత్వం తగ్గిస్తే.. నా కంటే సంతోషించే వారుండరు అంటూ మరోమారు గాంధీజీ ముందు గౌరవ పూర్వకంగా తలవంచి వెళ్లిపోయారు. గాంధీజీని తొలుత సబర్మతి జైలుకు, తర్వాత ప్రత్యేక రైలులో పుణేలోని యెరవాడ జైలుకు తరలించారు. అనారోగ్య కారణాల వల్ల 22 నెలల తర్వాత బేషరతుగా విడుదల చేశారు.





**రామ కిష్టయ్య సంగన భట్ల..**
**.9440595494**

# ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

## 74కోట్ల అవినీతిని గుర్తించి పట్టుకున్నాం

- **పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డులు**
- **జగన్ హయాం అవినీతిపై అసెంబ్లీలో ప్రశ్నలు**
- **ఆడిట్ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్న పవన్**



**అమరావతి, (నినాదం):** జాతీయ ఉపాధి హామీ పథకంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని, రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా మని, అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం సమాధానాలు ఇచ్చారు. 'గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగింది. మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక దృష్టి పెట్టాం. ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ డైరెక్టరే అవినీతికి పాల్పడ్డాడు. అందుకే మేం అధికారంలోకి రాగానే అతడిని పక్కన పెట్టాం. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌లో కొత్త అధికారులను నియమించాం. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేసాము. దుర్వినియోగం అయిన కొంత సొమ్ము రికవరీ చేశాం. ఉపాధి హామీ పథకంపై నేను ప్రత్యేక దృష్టి పెట్టాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. 'గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగింది. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.71 లక్షలు రికవరీ చేసాము. సంబంధిత అధికారులపై చర్యలు తీస్కుంటున్నాము. జాతీయ ఉపాధి హామీలో సభ్యులు అడిగినట్టు వెజెస్ పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీస్కోవాలని పవన్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు సంబంధించి శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ రాజకీయ ఉపాధి హామీ పథకం అయ్యిందని సభ్యులు అన్నారని.. అది గత ప్రభుత్వంలో జరిగిందని ఎన్డీఏ ప్రభుత్వంలో కాదని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. మొదట దృష్టి పెట్టింది ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపైనే అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు. అయినా కూడా సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగకుండా చూడాల్సిన వ్యక్తే అవినీతికి పాల్పడినట్లు గుర్తించి ఆయనను తప్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో మస్టర్ జాబితాలు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేస్తున్నామన్నారు. 31 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారన్నారు. గత అయిదేళ్లుగా ఎన్ఆర్ఈజీఎస్‌ను వైసీపీ ఆదాయ మార్గంగా మార్చుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులు మరలా మరలా చూపించి... కూలీలుగా రాని వారిని కూలీలుగా చూపించి డబ్బులు తీనేశారని ఆరోపించారు. ఆదోనిలో ఓ విలేఖరి బందువులను మస్టర్‌లో రాసి వారికి పనికి రాకుండా బిల్లు చెల్లించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఇతర పార్టీల వారికి మస్టర్ ఇవ్వమని చెప్పారన్నారు. రాజకీయ ఉపాధి హామీ పథకమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పథకం కాదు అనేలా మార్చేశారన్నారు. 70 రోజులు అయినా కూలీలకు ఎందుకు డబ్బులు పడడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 77 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌ల అవినీతి వివరాలు తమ కార్యాలయానికి పంపాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనిసరావు అన్నారు. వీరిపై చర్యలకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టును కొమురం భీమ్ ఎయిర్ పోర్ట్‌గా పిలవాలి



1930లో యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి అప్పటి హైదరాబాద్ నిజాం రాజుఆదిలాబాద్ పరిసరప్రాంతాలలో 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించాడు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది భారత వైమానిక దళం నియంత్రణలోకి వచ్చింది. 1970ల చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు దీనిని తిరిగి ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో, ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని భారతీయ వైమానిక దళం ప్రతిపాదించింది. ఈ ప్రయోజనం కోసం తగిన భూమిని గుర్తించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరింది. దీని ప్రకారం, 2017లో ప్రస్తుత ఏరోడ్రో మ్‌ను ఆనుకుని ఉన్న కాచకాంతి, ఖానాపూర్, తంతోలి మరియు అనుకుంట గ్రామాల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించారు.ఆదిలాబాద్ పట్టణం మహారాష్ట్ర కు దగ్గరగా ఉండటం,తెలంగాణ లోని మిగతా పట్టణాలకు దూరంగా ఉండటం వలన పట్టణంలోని వ్యాపారవేత్తలు,ప్రజలు రైళ్లు, బస్సులలో ప్రయాణించడంతో సమయం వృథా కాబడుతుంది .ఇక్కడి వ్యాపారవేత్తలుతరచుగా నాగ్‌పూర్, హైదరాబాద్ ,ముంబైలకు ప్రయాణం చేస్తూఉన్నారు. 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితులపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. విమానాశ్రయం కోసం ఉద్దేశించిన భూమిని పరిశీలించి, సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడం జరిగింది..అయితే ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీల హామీలు తప్ప, జిల్లా ప్రజలకు విమాన కనెక్టివిటీని అందించే ప్రక్రియలో పెద్దగా ముందడుగు పడలేదు.చిట్టచివరకుఎన్నో ఏం డ్లుగా ఆదిలాబాద్ జిల్లావాసుల ఆకాంక్షల మేరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో విమానాశ్రయం నిర్మించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం హర్షించదగ్గ విషయం.దీని వలన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుంది.దేశ, అంతర్జాతీయ నాయకుల పేర్లతో ఎయిర్ పోర్టులు నిర్మించడం జరుగుతుంది. ఝూర?ండ్ రాష్ట్ర రాజధాని రాంచీ విమానాశ్రయం కు గిరిజన స్వాతంత్ర్య వీరుడు బిర్సా ముండా పేరుతో పిలవబడుతుంది. కావున ఆదిలాబాద్ లో నిర్మించే ఎయిర్ పోర్ట్ కు నిజాం రాజు కు వ్యతిరేకంగా పోరాడి "జల్ జమీన్, జంగల్"అని నినదించిన గిరిజన యోధుడు కొమురం భీమ్ ఎయిర్ పోర్ట్‌గా నామకరణం చేయాలి. దీని మూలంగా దేశ చరిత్రలో ఆదివాసులను గౌరవించి సముచిత స్థానం కల్పించినట్లుగా ఉంటుంది.

**ఆళవందార్ వేణు మాధవ్**
**హైదరాబాద్, 8686051752,**

# దేశ భద్రత సుస్థిరకు ఆయుధ కర్మాగారాల భరోసా

**ఆయుధ కర్మాగారాల దినోత్సవం**




భారతదేశంలో మార్చి 18ని ఆయుధ కర్మాగారాల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ రక్షణలో ఆయుధ కర్మాగారాల పాత్రనుగుర్తించడంతోపాటు, వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం.

1801వ సంవత్సరం మార్చి 18వ తేదీన కోల్‌కతా లోని కాస్‌సిపూర్ వద్ద మొదటి ఆయుధ కర్మాగారాన్ని స్థాపించారు. భారత రక్షణ సామర్థ్యంలో ఒక కొత్త దశకు నాంది పలికింది. అప్పటి నుండి, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనేక ఆయుధ కర్మాగారాలు ఏర్పడ్డాయి. ఈ కర్మాగారాలు భారత సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తయారు చేస్తాయి.ఈకర్మాగారాల అభివృద్ధి అనంతర కాలంలో భారత రక్షణ వ్యవస్థను మరింత బలపరిచింది. 2021వ సంవత్సరం అక్టోబరు 1వ తేదీ నుండి, భారత ప్రభుత్వం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును ఏడు ప్రభుత్వ రంగ సంస్థలుగా మార్చింది. ప్రస్తుతం ఇవి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ బోర్డ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. ఈ కర్మాగారాలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. భారత దేశం స్వయం సమృద్ధి సాధించడంలో ఈ కర్మాగారాలు సహాయ పడతాయి. ఈకర్మాగారాలు అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నాయి.భారతదేశంరక్షణ అవసరాలను తీర్చడంలో ఆయుధ కర్మాగారాలు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ఆయుధ కర్మాగారాలు భారత సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, మందుగుండ్లు, యుద్ధ సామగ్రి, రక్షణ పరికరాలు, వాహనాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు మొదలైన వాటిని తయారు చేస్తుంటాయి. ఇవి దేశ భద్రత కోసం అందించే సేవలు ఎంతగానో విలువైనవి.ఈరోజున, ఆయుధ కర్మాగారాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆయుధ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు వంటివి నిర్వహి స్తారు. ఈ వేడుకలలో ఆయుధ కర్మాగారాల ఉద్యోగులు, అధికారులు ఇతరులు పాల్గొంటారు. యువతలో రక్షణ రంగంపై ఆసక్తిని కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విధంగా ఆయుధ కర్మా గారాల దినోత్సవం దేశ రక్షణలో ఆయుధ కర్మాగారాల ప్రాముఖ్యతను తెలియ జేస్తుంది. దేశ భద్రతను సుస్థిరంగా నిలుపు కోవడంలో ఆయుధ కర్మాగారాలు వహిస్తున్న పాత్ర అమోఘం. ప్రస్తుత యుగంలో విదేశీ ఆయుధాల మీద ఆధార పడకుండా స్వదేశీ తయారీకి ప్రాధాన్యత ఇచ్చే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆయుధ నిర్మాణంలో స్వయం సమృ ద్ధిని సాధించాలన్న ఆత్మనిర్భర్ భారత్ సంకల్పానికి ఇది ప్రేరణగా నిలుస్తుంది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాల మిస్ట్...**
**9440595494**

# త్రివిధ దళాల వెనుక ఆయుధ శక్తి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు

## (18 మార్చి "ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల దినోత్సవం" సందర్భంగా)

దేశ రక్షణలో అహరహం తలమునకలైన త్రివిధ దళాలు భారతీయ ఆర్మీ, ఏయిర్ ఫోర్స్, నావికా బలగాలకు ఆయుధ శక్తిని నింపుతున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు గత రెండు శతాబ్దాలకు పైగా అవిశ్రాంత అమూల్య సేవలను అందిస్తున్నాయి. మన దేశ త్రివిధ దళాలకు అవసరమయ్యే ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, రక్షణకు వినియోగించే ఎలక్ట్రానిక్ ఉపకరణాలను స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసే ప్రభుత్వ రక్షణ రంగ సంస్థగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు అమూల్య సేవలను అందిస్తున్నాయి. భారత దేశ త్రివిధ సాయుధ దళాల వెనుక ఆయుధ శక్తిగా తన విశిష్టతలను ప్రదర్శిస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల చరిత్ర చాలా గొప్పది. వలసపాలకుల కాలంలో 18 మార్చి 1801న తొలి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కలకత్తా సమీపాన కొస్సిపోర్ ప్రాంతంలో నెలకొల్పడం జరగడంతో ఆ చారిత్రాత్మక సన్నివేశానికి గుర్తుగా ప్రతి ఏట 18 మార్చిన దేశ త్రివిధ దళాలు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డులు సంయుక్తంగా " ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల దినోత్సవం"ను ఘనంగా జరుపుకోవడం కొనసాగుతున్నది.

**భారతీయ రక్షణ రంగంలో 4వ దళం - ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు:**

ఫ్యాక్టరీలు విశిష్ట సేవలను అందిస్తున్నాయి. కాలానుగుణంగా శాస్త్రసాంకేతిక



పరిజ్ఞానాన్ని జీర్ణించుకుంటూ వివిధ రకాలైన ఆయుధాలు, మందు గుండు సామాగ్రి, రక్షణ రంగ వాహనాల రూపకల్పన, సిబ్బంది ప్రత్యేక దుస్తుల తయారీ, పర్వత ప్రాంత రవాణాకు సంబంధించిన ఉపకరణాలు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ ఉపకరణాలను మన దేశ అవసరాలకు అనుగుణంగా తయారు చేసి సమయానికి అందిస్తూ దేశ రక్షణలో ప్రధాన భూమికను నిర్వహిస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల సిబ్బంది సేవలను గుర్తించడం, దేశ రక్షణలో అమరత్వం పొందిన యోధులను స్మరించుకోవడం, అత్యాధునిక ఆయుధాల ప్రదర్శన, ఆధునిక పరిశోధనా ఫలితాల మూట విప్పడం, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల సేవకు సంబంధించిన ఫోటో ప్రదర్శనలు, పరెడ్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా నిర్వహించడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు 24 ప్రాంతాల్లో స్థాపించడంతో పాటు 9 శిక్షణ కేంద్రాలు, 3 ప్రాంతీయ మార్కెటింగ్ కేంద్రాలు, 4 ప్రాంతీయ భద్రత కార్యాలయాలు 5 ఆపరేషనల్ విభాగాలుగా విస్తరించి ఉన్నాయి. అత్యధికంగా మహారాష్ట్రలో 10, యూపీలో 09, ఎంపీ/తమిళనాడుల్లో 06 చొప్పున ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు స్థాపించడం జరిగింది.

రెండవ ప్రపంచ యుద్ధం నుంచి నేటి వరకు తన ప్రత్యేకతను నిలుపుకుంటూ వస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు రానున్న కాలంలో కూడా త్రివిధ దళాలకు ఆయుధ శక్తిని అందిస్తూ దేశ సమగ్రత, సమైతలను కాపాడటంలో తనదైన పాత్రను పోషిస్తున్నది. భారత మాత సేవలో ప్రాణాలర్పించిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలకు సంబంధించిన అమరులకు ఘన నివాళులు అర్పించడం, ప్రస్తుతం సేవలు అందిస్తున్న సైనికులకు ధైర్యంగా నిలవడం మన కనీస భాధ్యత.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# అసెంబ్లీలో సెల్‌ఫోన్ మాట్లాడొద్దు

- సభ్యులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ సూచన
- పీహెచ్‌సీలపై దృష్టి పెట్టామన్న మంత్రి సత్యకుమార్



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో నీటి సమస్య, పశు వైద్య కళాశాలపై క్వశ్చన్ అవర్‌లో చర్చ జరిగింది. అయితే అసెంబ్లీలో కొంతమంది సభ్యులు ఫోన్ మాట్లాడుతుండడాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గమించారు. అత్యవసర పరిస్థితి అయితే ఫోన్ బయటకు వెళ్లి మాట్లాడాలని, ఫోన్‌ను సభ్యులు సైలెంట్‌లో పెట్టుకోవాలని సూచించారు. ఇది విజ్ఞప్తి అని, విజ్ఞప్తులు ఒకటి రెండు సార్లు మాత్రమే ఉంటాయని డిప్యూటీ స్పీకర్ హెచ్చరించారు. అసెంబ్లీలో జామర్లు పెట్టాలని సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అనగా.. మన బలహీనత జామర్లపైకి నెట్టొద్దని డిప్యూటీ స్పీకర్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో పీహెచ్‌సీలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. పీహెచ్‌సీల నిర్మాణంపై దృష్టి పెట్టామని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పీహెచ్‌సీల ఆధునికీకరణ జరుగుతుందన్నారు. వెంటనే ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో సరైన సౌకర్యాలు లేవని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి కనీస సౌకర్యాలు కూడా కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేయలేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ దృష్టి పెట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారన్న సభ్యులు తెలిపారు. వ్యవసాయంలో ఎలాంటి ఆధునిక చర్యలు తీసుకుంటారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు.

# పారదర్శకంగా మైనింగ్ కార్యకలాపాలు

- కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి



**విజయవాడ, మార్చి17(నినాదం న్యూస్):** జిల్లాలో అత్యంత పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ కార్యకలాపాలు జరిగేలా పటిష్ట పర్యవేక్షణతో నిరంతర అప్రమత్తతతో వ్యవహరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఇసుక లేదా మట్టి రవాణాకు సంబంధించి వచ్చే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదికల సమర్పణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జి.కొండూరు మండలం, కోడూరు గ్రామ కొత్త చెరువుతో పాటు- నందిగామ మండలం, చిన నందిగామ వద్ద డంప్ నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు- వచ్చిన ఆరోపణలపై ఏపీఎస్‌సీఎస్‌సీ లిమిటెడ్ డీఎం, మైన్స్ డీడీ, విజయవాడ రూరల్ తహసీల్దార్, మైలవరం మండలం సర్వేయర్, సంబంధిత వీఆర్‌వోలతో కమిటీ- ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. అదేవిధంగా జగ్గయ్యపేట మండలం, కొంగర మల్లయ్యగట్టు- వద్ద అక్రమ క్వారీయింగ్ ఆరోపణలపైనా కమిటీ- ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏపీఎస్‌సీఎస్‌సీ లిమి-టె-డ్ డీఎం, మైన్స్ డీడీ, విజయవాడ రూరల్ తహసీల్దార్, మైలవరం మండలం సర్వేయర్, సంబంధిత వీఆర్‌వోలతో కమిటీ- ఏర్పాటు- చేసినట్లు- వెల్లడించారు. నిర్దేశ ప్రాంతాల్లో పటిష్ట నిఘాకు కూడా ఈ కమిటీ-లు పనిచేస్తాయని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ తవ్వకాలు లేదా రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.

# అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధం


- ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం
- మాదకద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం
- ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో లోకేశ్



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):**అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని, అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టును మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాం. అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్ట వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. మన చట్టాలు ప్రైవేట్ రంగంలో విశ్వ విద్యాలయాలు రాకుండా చేశాయి. యూజీసీ నిబంధనలకు కూడా వ్యతిరేకంగా ఉన్నాయి. ప్రస్తుతం అన్నీ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నాం.యాక్ట మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తాం. మాదక ద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం. గంజాయి పంటను ఇతర పంటలతో కలిపి సాగు చేస్తున్నారు. అవి కూడా డ్రోన్స్ సాయంతో గుర్తించి అరికడతాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు.

# గత ప్రభుత్వం.. పోలీసులను వీఆర్‌లో ఉంచింది


- మండలిలో మంత్రి అనిత వెల్లడి



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** గత ప్రభుత్వం పెద్ద ఎత్తున పోలీసులను విఆర్ లో ఉంచిందని ఎపి హోం మంత్రి అనిత తెలిపారు. పోలీసులను విఆర్ లో ఉంచడంపై శాసన మండలిలో చర్చ జరిగింది. సభ్యుల ప్రశ్నలకు అనిత సమాధానాలు ఇచ్చారు. విఆర్ లో ఉన్న పోలీసులకు గత ప్రభుత్వం జీతం ఇవ్వలేదని విమర్శించారు. పోలీసులను విఆర్ లో ఉంచితే గతంలో 50 శాతం జీతం ఇచ్చేవారన్నారు. కక్షపూరితంగా గత ప్రభుత్వం పోలీసులను విఆర్ కు పంపిందని, కొందరు పోలీసులకు గత ప్రభుత్వం 3-4 ఏళ్లు జీతాలు ఆపిందని వెల్లడించారు. ఉద్యోగిపై విఆర్ ను ఎత్తివేయగానే పెండింగ్ వేతనం ఇస్తున్నామని, విఆర్ లో ఉన్న పోలీసులకు వేతనం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

- వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టిటిడి అనుమతి



**తిరుమల, మార్చి17(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# వైఎస్సార్ జిల్లా ఇక వైఎస్సార్ కడప

- ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- ప్రైవేట్ వర్సిటీ చట్టసవరణ విల్లుకు ఆమోదముద్ర
- కేబినేట్ అనంతరం బాబుతో పవన్‌కళ్యాణ్ భేటీ



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):**

వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలా చేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యధాతథంగా ఆమోదిద్దామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ కేబినెట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యునివర్సిటీస్ యాక్ట్- 2016 సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది.. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ -టెక్నాలజికల్ యూనివర్సిటీ నంబూరు, పెద్ద కాకానికి బ్రౌన్ ఫీల్డ్ క్యాటగిరి కింద అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్, రెగ్యులేషన్ యాక్ట్- 2025 డ్రాఫ్ట్ బిల్లును అప్రూవ్ చేసింది.. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ మున్సిపల్ స్కూళ్లకు ఇది వర్తింప జేయనున్నారు.. ఇక, సీఆర్డీఏ పరిధిలో మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మేరకు భూములు కేటాయింపునకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. అమరావతిలోని సీఆర్డీఏ పరిధిలో ఎన్- 10 నుంచి ఎన్ 13 వరకు... ఊ1 జంక్షన్ నుండి సీఆర్డీఏ సరిహద్దుల వరకు 1082 కోట్ల రూపాయలతో 400కెవి డిసి లైన్ ఏర్పాటు-కు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరోవైపు.. బుడమేరు డివిజన్ కు సంబంధించి మెకానికల్, ఎలక్ట్రిక్రల్ యంత్రాల రిపేర్లకు పరిపాలన అనుమతి జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.. ఏపీలో స్టార్ట్ అప్ ఇన్నోవేషన్ ఎకో సిస్టం ఏర్పాటు-కు నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీ 4.0కు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది..

ప్రభుత్వ హామీ మేరకు చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్లూమ్‌లకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చే అంశంపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు ఛాంబర్ కి వెళ్లి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ-అయ్యారు.. తాజా రాజకీయ పరిణామాలపై సీఎం, డిప్యూటీ సీఎం మధ్య చర్చకు వచ్చినట్టు-గా తెలుస్తుండగా.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.. మరోవైపు ఢిల్లీ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం అయ్యారు.. ఢిల్లీ టూర్‌లో ప్రధాని నరేంద్ర మోడీని కలవనున్న ఆయన.. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులు ప్రారంభించడానికి ప్రధానిని ఆహ్వానించడంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

# ఏపీ సమగ్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్



- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించాం
- అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ చర్చపై చంద్రబాబు

**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** గత వైసీపీ పాలన కారణంగా ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. 1990లలో సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకు వచ్చామని గుర్తు చేశారు. తద్వారా నాడు చెప్పిన దాని కంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రయోజనమే కలిగిందని తెలిపారు.అయితే 2047 వికసిత్ భారత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌ని కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. అందులో ఎమ్మెల్యేలను సైతం భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు.ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటు-తో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు- సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తంగా జీఎస్టీపీ రూ. 18,65,704 కోట్ల మేర.. తలసరి ఆదాయం రూ. 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. 2014-19 కన్నా 1.5 శాతం అదనంగా పెరుగుదల ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుందని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ.. మూడు పార్టీలు రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాయని గుర్తు చేశాయి. దీంతో 93 శాతం అనుకూల ఫలితాలు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ... గతంలో తన ఓటమికి ఎవరూ బాధ్యులు కాదని, తన ఓటమికి తానే కారణం అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2004, 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఓటమికి కారణం తానేనని, తనను ఎవరూ ఓడించలేదని అన్నారు. తాను కొన్ని పనులు చేయకపోవడం వల్లే అపుడు ఓటమి చెందామని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తూ.. పార్టీని, ఎమ్మెల్యేలను సమన్వయం చేయలేక పోయాయని, ఆ పొరపాటు నుంచి ఎంతో నేర్చుకొని మళ్ళీ విజయం సాధించాం అని వెల్లడించారు. ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపితేనే ప్రజలు వెంట ఉంటారని, లేదంటే ప్రజలు మనలను పక్కన పెట్టేస్తారని అన్నారు. మరోసారి టీడీపీకి అలాంటి పరిస్థితి తీసుకురాబోనని చంద్రబాబు అసెంబ్లీలో ఉద్ఘాటించారు. ఇక రానున్న ఉగాది నుంచి ఎపిలోని ప్రతి నియోజకవర్గంలో పీ 4 విధానం అమలు చేస్తామని ప్రకటించారు. పేదలకు చేయూత ఇవ్వడానికి వీలుగా జాబితా సిద్ధం చేస్తామన్నారు. 2029లో ప్రజలకు ఏం చేస్తామో ముందే చెప్పి ఎన్నికలకు వెళదామని కూటమి సభ్యులకు సిఎం సూచించారు.

# జీవీఎంసీ పీఠం.. కూటమి పరం..!




**విశాఖపట్నం, మార్చి 17 (నినాదం న్యూస్):** జీవీఎంసీ పీఠం కూటమి పరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారం మారినప్పటి నుంచి జీవీఎంసీ పీఠంపై కూటమి ప్రభుత్వం కన్ను వేసింది. మేయర్ పీఠం దక్కించునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. 64 మంది కార్పొరేటర్ల మద్దతు లభిస్తే మేయర్ పీఠం కూటమికి దక్కే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం కూటమికి 56 మంది కార్పొరేటర్లు మద్దతు ఇస్తున్నారు. దీంతో మరో 8 మంది బలం కావాల్సి ఉంది. అయితే 9 మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ, జనసేనలో చేరేందుకు సిద్ధమైపోయారు. దీంతో కూటమి కార్పొరేటర్ల బలం 65కు చేరుకోనుంది. మరికొంత మంది వైసీపీ కార్పొరేటర్లు కూడా కూటమి వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. టీడీపీకి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల రూపంలో 12 మంది ఎక్స్ అఫీషియో ఓట్లు ఉన్నాయి. దీంతో మేయర్ పీఠం కూటమి పరం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. మరోవైపు ప్రస్తుత మేయర్ హరి వెంకటకుమారి పదవీకాలం మంగళవారంతో నాలుగేళ్లు పూర్తి అవుతోంది. దీంతో నెంబర్ గేమ్ ప్రారంభమైంది. అవిశ్వాస తీర్మాన్ని ప్రవేశపెట్టేందుకు కూటమి నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు ఇప్పటికే సంతకాల సేకరణ చేసినట్లు సమాచారం. మేయర్ పీఠం తమకు దక్కితే విశాఖలోని డివిజన్లు అభివృద్ధి చెందుతుందని కూటమి నాయకులు చెబుతున్నారు. మరికొద్ది రోజుల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాన్ని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకోబోతోందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సహకార బ్యాంకుల్లో భారీ అవినీతి



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** సహకార బ్యాంకుల్లో అవకతవకలపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు సభకు హామీ ఇచ్చారు. ఇక్కడి బ్యాంకుల్లో కుంభకోణాలపై విచారణ జరుగుతోందని అన్నారు. 2019 నుంచి 24 వరకు డీసీసీబీలో భారీ స్థాయిలో అవినీతి జరిగిన మాట వాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. హౌజ్ కమిటీ వేయాలని పలువురు సభ్యులు ఈ సందర్భంగా మంత్రిని డిమాండ్ చేశారు. అయితే విచారణ పారదర్శకంగా సాగుతోందన్నారు. దీనికి కారణం డీసీసీబీలలో ఓ విధానం లెక్క లేదన్నారు. ఓ జీవో ఇచ్చి సెక్రటరీలు, డీసీసీబీలను అందరిని బదిలీ చేయాలని వెళ్లామన్నారు. హైకోర్టు దాన్నిస్టే చేశారని.. స్టే వెకేట్ చేయించి ముందుకు వెళతామన్నారు. 9 నెలల్లో వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపై వెంటనే యాక్షన్‌కు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. సభ్యులు చెప్పిన ప్రతీ విషయంపై ఒక ప్రొసీజర్ ప్రకారం ఆఫీసర్లతో ఓ ఎంక్వైరీ వేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో జరిగిన అవినీతి ఎక్కడా జరగలేదని.. దాన్ని అంగీకరిస్తున్నామన్నారు. డీసీసీబీ బ్యాంకులకు సంబంధంలేని విషయాలను ఇంక్లూడ్ చేశారన్నారు. అధికారుల ఎంక్వైరీ రిపోర్టు వచ్చిందని... దాని ఆధారంగా మరో విచారణ వేశామన్నారు. ఆ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. పాతవాళ్ళను 6,7 ని నాబార్డుకు చెప్పి తొలగించి కొత్తవారిని వేయించామన్నారు. ఓ -టైం బౌండ్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కింది స్థాయిలో చర్యలు కాదని.. పై స్థాయిలో నుంచి కింది స్థాయి వరకూ చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు. అవసరం అయితే ముఖ్యమంత్రి తో మాట్లాడి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పీఏసీఎస్ లు, డీసీసీబీలను డిజిటలైజ్ చేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్‌తో ఈ బ్యాంకులను కూడా డిజిటలైజ్ పూర్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో దోపిడీ జరిగిందని తెలిపారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన బ్యాంకు ద్వారా దోచేశారన్నారు. ఆప్కాబ్, డీసీసీబీ నుంచి ఆర్గనైజ్డ్‌గా జరిగిన కుంభకోణం ఇది అని అన్నారు. పైనుంచి కింది దాకా అధికారంలో ఉన్న వాళ్ళ ఒత్తిడి, పర్యవేక్షణతోనే జరిగిందని తెలిపారు. రైతుల పేరున బోగస్ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. డీసీసీబీ స్థాయిలో త్రీ మ్యాన్ కమిటీ- నియమించుకొని అయిదేళ్లలో కాంట్రాక్ట్ బేసిస్‌పై 50 మందిని నియమించుకున్నారని తెలిపారు. వాళ్లకు సంబంధించిన వారు సెంట్రల్ బ్యాంకులో తిష్ట వేసి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఇక కొన్ని బ్రాంచ్‌లపై ఒత్తిడి చేశారన్నారు. రెవెన్యూ అధికారులు, డీసీసీబీ అధికారులు కొల్యూడ్ అయి వందల కోట్లు- దోచేశారని మండిపడ్డారు. డ్వాక్రా సంఘాల పేరు విరీద 3 మ్యాన్ కమిటీ- మేనేజ్మెంట్‌లు ఒత్తిడి చేసి ప్రైవేటు-బ్యాంకుల నుంచి సెంట్రల్ బ్యాంకులకే మార్చారన్నారు. రూ.200 కోట్లు- ఈ విధంగా తినేశారని.... 2 కోట్ల రూపాయల కింద డ్వాక్రా సంఘాలకు లోన్ ఇచ్చి ప్రభుత్వం మారాక ఆయనే డబ్బులు కడుతున్నారన్నారు. పొన్నూరు బ్రాంచ్‌లో వడ్డీ మాఫీ కింద పడే డబ్బులను రెండు కోట్లు- బదిలీ చేసుకొని ఇల్లు కట్టి ఇప్పుడు తిరిగి కడుతున్నారన్నారు. వారు ఇప్పటికీ అదే బ్యాంకుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. గోడౌన్ల పేర్ల విరీద ఆప్కాబ్ నుంచి పీఏసీఎస్ సొసైటీ-లపై ఒత్తిడి చేసి స్మశానాలలో కడుతున్నారని మండిపడ్డారు. లేఅవుట్ సైట్లలో, ట్యాంకు పోరంబోకులపై ఈ గోడౌన్లు కడుతున్నారన్నారు. ఋణం పీఏసీఎస్ సొసైటీ- నుంచి తీసుకొని గోడౌన్లను ఎక్కడ బడితే అక్కడ కట్టారన్నారు. సొసైటీ స్థలం కాని దానిలో ఎలా గోడౌన్లు కడతారని ప్రశ్నించారు. గతంలో స్కూళ్ళ స్థలాల్లో సచివాలయాలు ఎలా కడతారని కూల్చమని హైకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ఆప్కాబ్ ఎండీలు, డీసీసీబి ఛైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్రీ మ్యాన్ కమిటీ- వస్తే అడ్డగోలుగా దోచుకోమని చెప్పడం లేదు అనే విషయం గుర్తించాలన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ రిపోర్టు ప్రకారం అమూల్ కోసం జగనన్న పాలవెల్లువ పేరు విరీద రూ.11 కోట్లు- ఋణాలు, జగనన్న తోడుకు రూ.20 కోట్లు-, ఫిష్ ఆంధ్రాకు , వ్యవసాయ పర్మిట్‌లకు ఎలా ఋణాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం మారాక రెండు నెలల వరకూ ఎంక్వైరీ వేయలేదన్నారు. రైతులు సొమ్మును దోచుకొని దిగజారే పరిస్థితికి గత ప్రభుత్వం వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నత సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ చేయించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

# వేదిక యూనివర్సిటీలో.. చిరుత కలకలం



**తిరుపతి, మార్చి 17 (నినాదం న్యూస్):** గత కొన్ని నెలలుగా తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీలలో చిరుత పులి సంచారం విద్యార్థులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ క్రమంలో అటవీశాఖ అటు ఎస్ వి యూనివర్సిటీ లోనూ, ఇటు వేదిక్ యూనివర్సిటీలోనూ చిరుత సంచారం ఉందని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మరో పక్క మూడు చోట్ల చిరుతను బంధించేందుకు బోనులు కూడా ఏర్పాటు చేశారు. గత మూడు నెలలుగా చిరుత పులి బోన్ ల వద్దకు వచ్చి తిరిగి వెళ్ళి పోతుంది తప్ప బోన్లలోకి ప్రవేశించడం లేదు. ఈ క్రమంలో తాజాగా ఆదివారం రాత్రి వేదిక యూనివర్సిటీ లో చిరుత సేద తీరడాన్ని విద్యార్థులు గుర్తించారు. కొద్దిసేపు అరుపులు కేకలు వేసిన చిరుత కదలలేదు. దీంతో వెంటనే వారు అటు విశాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకునే లోపు చిరుత అడవిలోకి జారుకుంది.

# చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్..

- ఉచిత విద్యుత్‌కు గ్రీన్‌సిగ్నల్



**గుంటూరు, మార్చి 17 (నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మిక కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన భేటీ అయిన కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలోని చేనేత కార్మిక కుటుంబాలు 200 యూనిట్ల వరకూ, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకూ ఫ్రీ కరెంట్ ఇవ్వాలని నిర్ణయించారు. టీచర్స్ బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఏపీ రాజధానిలో భూకేటాయింపులకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజీన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికకు మంత్రులు ఆమోదముద్ర వేశారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులో ఉన్న వీవీఐటీయూకు ప్రైవేటు వర్సిటీ హోదా కల్పించారు. అనంతపురం సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కార్యాలయంలో ముగ్గురు కెమెరామెన్లు, వీడియో గ్రాఫర్ల పోస్టులను భర్తీ చేసేందుకు మంత్రులు ఆమోదముద్ర వేశారు.

# అనకాపల్లిలో క్వారీ లారీ బీభత్సం

- పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**అనకాపల్లి, మార్చి17(నినాదం న్యూస్):** ఆదివారం రాత్రి అనకాపల్లిలో క్వారీ లారీ సృష్టించిన బీభత్సం పలు రైళ్లు రాకపోకలను తీవ్ర ప్రభావితం చేసింది. విజయరామరాజు పేట అండర్ పాస్ దగ్గర లారీ అదుపు తప్పి ఐరన్ గడ్డర్‌ను ఢీ కొట్టింది. ప్రమాద ధాటికి రైల్వే ట్రాక్ అలైన్మెంట్ మారిపోయింది. దీంతో అదే సమయంలో బ్రిడ్జి దాటుతున్న గూడ్స్ రైలును చాకచక్యంగా లోకో పైలెట్ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాక్ దెబ్బతినడం, గూడ్స్ రైలు నిలిచిపోవడంతో విశాఖ-విజయవాడ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాల్సిన ప్యాసింజర్ రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిచిపోయాయి. మరమ్మత్తులు పూర్తయి క్లియరెన్స్ వస్తే తప్ప ముందుకు కదిలే పరిస్థితి లేదు. దీంతో ప్యాసింజర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊహించని ఘటన రైల్వే వర్గాలను టెన్షన్ పెట్టాయి. హుటాహుటిన మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల కాలంలో అనకాపల్లి చుట్టూ పక్కల నుంచి పెద్ద ఎత్తున మైనింగ్ జరుగుతోంది. వివిధ ప్రాజెక్టుల కోసం వందల సంఖ్యలో క్వారీ లారీలు పని చేస్తున్నాయి. తరచూ వీటి వల్ల ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

# కాంగ్రెస్‌లో భారీగా చేరిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు

- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రణవ్
- పార్టీ కోసం పనిచేసే వారికి అండగా నిలుస్తాం
- రాబోయే రోజుల్లో ఇదే హవా కొనసాగుతుంది
- అందరం కలిసికట్టుగా పని చేద్దాం
- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్





**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్) :** కమలాపూర్ మండలంలో బీజేపి,బీఆర్ఎస్ పార్టీలకు ఎదురుదెబ్బ తగిలింది.కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమాం స్వామి వార్డు సభ్యులు గణేష్, రవీందర్, రమేష్, మైనార్టీ యూత్ నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తూ, సమన్వయంతో పనిచేయాలని,కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలాపూర్ మండలం నుండి అధిక స్థానాలు గెలవాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచిం చారు. ప్రజలు టిఆర్ఎస్ పై విశ్వా సం కోల్పోయారని వారి గ్రామం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని నమ్మి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారందరికీ పార్టీ అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పకుండా చేసిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలో ప్రజల మెచ్చే విధంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నారని రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి సారథ్యంలో పార్టీ మరింత ముందుకు పోతుందని ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ-రవీందర్,మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్,సోషల్ మీడియా ఇంచార్జి వాసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్ల ఆమోదం సువర్ణ అక్షరాలతో లికించ దగ్గ రోజు

- బీసీలకు అండదండ కాంగ్రెస్ ప్రభుత్వం
- కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడే బీసీ బిల్లు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజేందర్ రావు



**కరీంనగర్, మార్చి 17(నినాదం న్యూస్) :** బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించడం సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గ రోజు అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ, బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ అంశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వ్యవహరిస్తున్నదని ఇందుకు నిదర్శనం ఈ బిల్లు ఆమోదం లభించడమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీల లెక్క తేల్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అనేక ఏళ్ల నుంచి బీసీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సాహసోపేతంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశ చరిత్రలో మొదటిసారిగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు , విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు బిల్లులు ప్రవేశపెట్టి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చారిత్రాత్మకంగా నిలిచారని చెప్పారు.. ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిందని, ఈ ప్రక్రియను గత ఏడాది ఫిబ్రవరి 4 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తేదీ వరకు పూర్తి చేసిందని రాజేందర్ రావు చెప్పారు. ఇందుకోసం ప్రతి ఏటా ఫిబ్రవరి 4న రాష్ట్రంలో సోషల్ జస్టిస్ డే నిర్వహించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.

## దొంగతనానికి పోయి ప్రాణం మీదకు తెచ్చుకునే

**కోదాడ,మార్చి 17(నినాదం న్యూస్):** చర్చిలో దొంగతనానికి పోయి ఓ దొంగ ప్రాణం మీదకు తెచ్చుకున్నాడు. కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణం లోని అంబేద్కర్ కాలనీ లో నిర్మాణంలోఉన్న హెూరేబు ప్రార్ధనా మందిరంలోకి అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి మందిరంనకు అమర్చడానికి తీసుకువచ్చిన కొత్త కిటికీలు, డోర్ ను దొంగిలించుటకు ప్రయత్నించాడు. ప్లాస్టిక్ పైపుతో కొట్టి, కాళ్ళు చేతులు కట్టేసి కొంత సేపు ఉంచిన అనంతరం తెల్లవారుజామున పోలీసు వారికి అప్పగించాలనే ఉద్దేశంతో అతని కట్లు విప్పగా , వెంటనే పారిపోయే ప్రయత్నంలో బాత్రూమ్ వెనుక ఉన్న గోడ దూకి అవతల ఉన్న రాళ్ల పై పడి అక్కడే అపస్మారక స్తితిలో వెళ్ళాడు. వెంటనే అతడిని అంబులెన్స్ లో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతని పరిస్తితి విషమంగా ఉండటంతో సూర్యపేట జిల్లా ఆసుపత్రికి తరలించినట్లుగా తెలిపారు. హెూరేబు ప్రార్ధనా మందిరం నిర్మాణం చేయుచున్న శేషం జోసెఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొద్రరాయి నారాయణ , తమటం జయరాం లపై కేసు నమోదు చేసినట్లుగా సీఐ తెలిపారు

## నూతనంగా ఎంవీఆర్ డిజిటల్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల మార్చి 17(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపల్ పట్టణ కేంద్రం లో నూతనంగా ఎం.వి.ఆర్ డిజిటల్ షాప్ ను స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల శుభకార్యాలకు రాజకీయ పెక్సీలు షాపింగ్ ఫ్లెక్సీలు అన్ని విధాల ప్రజలకు అందుబాటు ధరలకు ఉంటాయని షాప్ యజమాని వెంకటేష్ ముద్రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాత ప్రవీణ్ కుమార్ గోపాల్ రెడ్డి పాండురంగ రెడ్డి రాజేశ్వర్ గౌడ్ భాస్కర్ రెడ్డి నాయుడు కుమార్ రాఘవేందర్ రామకృష్ణారెడ్డిముదిరాజ్ సంఘం అధ్యక్షులు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బకాయిలు చెల్లించాలి

**- ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్):** సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఏఐటియుసి అధ్యక్షుడు సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం ఆర్కె-5 గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ సమావేశంలో మాట్లాడారు. సింగరేణిలో కొత్త గనులు వస్తేనే సంస్థ మనుగడ కొనసాగుతుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను నూతన బొగ్గు బ్లాక్ ల వేలంపాటలో పాల్గొనేందుకు అనుమతిని ఇవ్వాలన్నారు. సింగరేణిలో ఇంకో 10 సంవత్సరాలు చాలా గనులు మూతపడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బొగ్గు గనుల చట్టం ప్రకారం కొత్త గనులు కావాలంటే సింగరేణి సంస్థ వేలంపాటలో పాల్గొని నూతన గనులను దక్కించుకోవడం ద్వారానే సింగరేణి సంస్థ మనుగడ కొనసాగుతుందన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు గత5 సంవత్సరాల నుండి స్ట్రక్చర్ సమావేశాలు లేకపోవడంతో కార్మికుల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని తాము గెలిచిన వెంటనే యాజమాన్యంతో మాట్లాడి స్ట్రక్చర్ సమావేశం, జెసిసి సమావేశాలు ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. దీనిపై కూడా కొన్ని కార్మిక సంఘాలు విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్మికుల ముఖ్య సమస్య అయిన అలవెన్సుపై ఆదాయ పన్ను చెల్లింపు, సొంత ఇంటి పథకం అమలు, మారు పేర్లతో విజిలెన్స్ బాధితుల డిపెండెంట్ ఉద్యోగాలు, ఏదైనా కారణాల చేత డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని మైనింగ్ టెక్నికల్, సూపర్వైజర్లకు అండర్ గ్రౌండ్ మెడికల్ అండ్ ఫీట్ అయితే సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని కోల్ ఇండియాకు సంబంధం లేకుండా 11 రకాల అలవెన్స్ పెంచుటకు యాజమాన్యాన్ని ఒప్పించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి ఇవ్వాల్సిన బాకాయలు రూ.33 వేల కోట్లు చెల్లించి సంస్థను రక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకై కృషి చేస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బాజీ సైదా, కొమురయ్య, అప్రోచ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు పెంచాలని 'ఆశా' వర్కర్ల ధర్నా

- అరకొర జీతాలు అడ్డగోలు పెట్టి చాకిరి
- జీతాలు పెంచి మా సమస్యను పరిష్కరించండి
- తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన ఆశా వర్కర్లు



**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్) :** చాలీచాలని జీతాలతో అడ్డగోలు వెట్టిచాకిరి చేస్తూ కుటుంబాలను పోషించడం కష్టంగా ఉందని మా కష్టానికి తగ్గ ప్రతిఫలం అందించి మాకు న్యాయం చేయాలని జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా చేసి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా పలువురు ఆశా వర్కర్లు మాట్లాడుతూ ఆశా లకు 18 వేల రూపాయలు పర్మినెంట్ వేతనం ఇవ్వాలని పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా నిర్వహించినట్లు తెలిపారు.
ఈ ధర్నా కు సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ కొప్పుల శంకర్ హాజరై మాట్లాడుతూ 19 సంవత్సరాల నుంచి ఫిక్స్ వేతనం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశలతో వెట్టిచాకిరి చేయించుకుంటుంది. ఏ ఎన్ సి, ప్రభుత్వ డెలివరీ టార్గెట్లు పెట్టి మానసికంగా ఆశలను హింసిస్తున్నారని ఉద్యోగ భద్రత లేదని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించలేదని అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే ఆశలకు ఫిక్స్ వేతనం ఇస్తామని అన్నారు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని. 50,000 మట్టి ఖర్చులకు ఇవ్వాలని. ఏఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశలకు ఏఎన్ఎం ప్రమోషన్ ఇవ్వాలని, ఇంకా తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొలుగూరి సుజాత, ప్రధాన కార్యదర్శి పర్లపల్లి కవిత, ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, కళావతి, కోమల ,యాదక్క మండలంలోని అన్ని గ్రామాల ఆశలు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ స్థలం విషయంలో న్యాయం చేయండి



**కరీంనగర్, మార్చి 17(నినాదం న్యూస్) :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , విద్యుత్ ఉన్నతాధి కారులతో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దేవాలయ కమిటీ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర....
తిమ్మాపూర్ మండలం అలుగునూర్ ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన స్థలం విషయంలో తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.
శ్రీ వెంకటేశ్వర కాలనీలో 14 సంవత్సరాల క్రితం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించడం జరిగిందని, దేవాలయానికి అనుబంధంగా శ్రీ రామ సాయి దేవాలయం, శ్రీ ఆదిత్యాది నవగ్రహాధిపతుల మండపం, శ్రీ శివాలయం, శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవ మండప నిర్మాణాలన్నీ దేవాలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేపట్టడం జరిగిందని వివరించారు. దేవాలయ భవిష్యత్తు అవసరాల కోసం అవసరమైన భూమిని కేటాయించాలని గతంలో జిల్లామంత్రులకు , మానకొండూరు శాసన సభ్యులు , గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సంబంధిత అధికారులకు విన్నవించి, వినతి పత్రాలు అందించిన క్రమంలో ప్రజా ప్రతినిధుల, అధికారుల ఆదేశానుసారం 2015 సంవత్సరంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి అలుగునూరు గ్రామ పంచాయతీ నుండి అధికారిక నిర్మాణ అనుమతి పత్రాలు కలిగి, దేవాలయానికి ఇంటి నంబరు ను పొంది,దేవాలయసముదాయంలోని అన్ని నిర్మాణాలకు సంబంధించి వర్కింగ్ ప్లాన్ ను చట్టబద్ధంగా కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అలుగునూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం కోసం దేవాలయ కి సంబంధించిన కొంత భూమిలో పునాది వేసి , కాంపౌండ్ నిర్మాణం చేయడానికి మార్కింగ్ చేశారని, దేవాలయ గుడిని అనుకుని చేపట్టాలనుకుంటున్న ప్రహరీ గోడ నిర్మాణం వల్ల దేవాలయానికి అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా దేవాలయ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం గుడి చుట్టూ వాహనాలు తిరగడానికి , భక్తులు ప్రదక్షిణ చేయడానికి , ప్రతి ఏటా నాలుగు సార్లు జరిగే అన్నప్రసాద వితరణ కార్యక్రమాలకు, పూజారి అవసర నిమిత్తం అవసరమైన స్థలం మొత్తం గుడి వెనుక భాగం లో ఉందని, దేవాలయానికి అవసరమైన మేరకు ప్లాను ప్రకారమే స్థలాన్ని దేవాలయం కలిగి ఉందని తెలిపారు.

## పారమిత స్కూల్‌లో ఘనంగా ఆరంబ్ వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్, మార్చి 17(నినాదం న్యూస్) :** స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఆరంబ్ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ప్రకృతికి మానవాళికి మధ్య ఉన్న బంధాన్ని తెలపే నృత్య ప్రదర్శన, జంతువుల గొప్పతనం తెలిపే నృత్య ప్రదర్శన, ప్రకృతి యొక్క గొప్పతనాన్ని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులు కాలంతో పోటీ పడుతూ, సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించు కుంటూ, ప్రస్తుత సమాజాన్ని అర్థం చేసుకొంటూ, అందమైన ప్రకృతిని మనం ఎలా కాపాడుకోవాలి, భవిష్యత్తులో ఎలాంటి కష్టాలు రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చిన్నారులకు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. మారుతున్న టెక్నాలజిని విద్యా విషయాలకు అనుసంధా నించుకుంటూ, ఎలాంటి సందేహాలకు తావు ఇవ్వకుండా మున్ముందుకు వెళ్లాలని, నేటి సమాజానికి విలవలతో కూడిన విద్యను అందిస్తూ ఆ క్రమంలో పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వ వలసిన మానసిక ప్రోత్సాహం గురించి తగిన సలహాలు సూచనలు ఇస్తూ, విద్యార్థుల కృషిని అభినందించి అన్ని రంగాలలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి.యస్వి.రమణ, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం గోవిందరావుపేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో విద్య బోధన ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానంలో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి..**

పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్సను పరిశీలించి ఆయన విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇస్టా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారం తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యం జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పాణిని, డా. శ్రీనివాస్, డా. జయప్రద, ఎంఈఓ దివాకర్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏఎంఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రజా పాలన కాదు దగాకోరు పాలన



**మంథని మార్చి 17( నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన కాదు. దగాకోరు పాలనా అని కమాన్పూర్ బిఆర్ఎస్ నాయకులు అన్నారు.సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తూ కాలం గడుపుతుందన్నారు. అందుకే రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు అని ఇది దగాకోరు ప్రభుత్వమని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.
అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నిస్తే ఏదో మాట్లాడరని అకారణంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు. ఇంతకీ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏమి అనుచిత వ్యాఖ్యలు చేశారో మాత్రం ఎందుకు సంబంధించిన వీడియో విడుదల చేయకుండా సస్పెన్షన్ చేయడం శోచనీయమన్నారు.
కమాన్ పూర్ మండలంలో శనివారం సాయంత్రం వాట్సాప్ గ్రూపుల్లో ఆదివారం కమాన్ పూర్ బస్టాండ్ వద్ద మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దగ్ధం చేస్తున్నట్లు పోస్టులు పై పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోకుండా అధికార పార్టీకి పోలీసు శాఖ అడుగులకు మడుగులోత్తేల వ్యవహరిస్తుందని ఆరోపించారు. దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తే అదే ప్రతిపక్ష పార్టీలపైన మాత్రం కేసులు పెట్టినట్లు అధికార పార్టీ పై ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. జూలపల్లి లో ఓ మహిళ పై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వైనాల రాజు అనుచిత వ్యాఖ్యలు చేస్తే అందుకు సంబంధించిన విషయం పై ఆమే తమ ముదిరాజ్ సామాజిజ్ వర్గానికి చెందిన వారితో కలిసి అడిగేందుకు వెళ్ళితే.. అతను రోడ్డుపై ఎదురుపడగా.. అతనితో ఆమే మాత్రమే మాట్లాడిందన్నారు. ఆ సమయంలో ఆమే తనని కించపరిచే వ్యాఖ్యలతో కలత చెందిన సదరు మహిళ ఆ కాంగ్రెస్ నాయకుడిపై చెయ్యి చేసుకుందన్నారు. ఈ ఘటనలో ఆమేతో పాటు అక్కడ ఏమి మాట్లాడకుండా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరిపై కావాలనే కమాన్ పూర్ పోలీసులు అకారణంగా కేసులు పెట్టారని ఆరోపించారు. చట్టం అందరికి సమానంగా ఉండాలని అదే ఓ మహిళ తనను కించపరిచే విధంగా మాట్లాడిన వ్యక్తి పై మాత్రం కాంగ్రెస్ నాయకుడు అని కేసు పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, జూలపల్లి, సిద్దిపల్లె మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, తోడేటి రాజీర్, గుర్రం శంకర్, పొట్ల శంకర్, ఎలాబోయిన రామ్మూర్తి లు పాల్గొన్నారు.

# రోగుల పట్ల వైద్యులు మర్యాదగా ప్రవర్తించాలి: కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్)** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ. భీష్మలతో కలిసి ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ, సాధారణ, డయాలసిస్ వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు కనీస సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని పడకలకు సరిపడా దుప్పట్లు అందుబాటులో ఉన్నాయని, ఆసుపత్రిలోని ప్రతి రోగికి దుప్పటి అందించడం జరుగుతుందని, రోగి మారినప్పుడు తప్పనిసరిగా దుప్పటి మార్చడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ఓ.పి. సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని, ఆధార్



కార్డు ఆధారిత హాజరు తీసుకోవడం జరుగుతుందని, వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు సకాలంలో పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ఆసుపత్రి భవనం పాతది అయిందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో నూతన భవన నిర్మాణం చేపట్టి పనులు పురోగతిలో ఉన్నాయని, 3 నెలల్లో పనులు పూర్తి చేసి ఆసుపత్రిని నూతన భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, తద్వారా మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పర్యవేక్షించడం జరుగుతుందని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని, కనీస మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ప్రతి రోజు దాదాపు 600 మంది ప్రజలు ఓ.పి. సేవలు పొందుతున్నారని, వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రికి ఒక పేషెంట్తో ఒక సహాయకులు రావాలని, వైద్యులు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాద పూర్వకంగా మెదలాలని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఆహారం, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



**చెన్నూరు మార్చి 17 (నినాదం న్యూస్):** ఇటీవల కాలంలో జైపూర్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో గోదావరి నది నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగింది. సోమవారం జైపూర్ సాండ్ కమిటీ వారు తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసు అధికారులు, గత ఏడాది కాలంలో 117 ఇసుక డంపులు మైనింగ్ వారికి హ్యాండోవర్ చేయమైనది. జెసిబి, ట్రాక్టరులు (29) వాటిని పట్టుకుని రూ. 2,61,500 జరిమాణాలు విధించి ప్రభుత్వానికి చాలన్ల ద్వారా జమ చేయించడమైనది.అలాగే 198 మందిని బైండోవర్ చేయడం జరిగినది. రెవెన్యూ పోలీసు, మైనింగ్, శాఖ,ఇతర యేశాఖల వారైనా ఎవరు కూడా అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదు. అని తెలిపినారు.ఎవరైనా సరే అక్రమంగాఇసుక తరలించరాదని, ఒకవేళ ఎవరైనా రహస్యముగా ఇసుక తరలించి నట్లయితే పాత్రికేయులు, ప్రజలు ,కానీ ఇంక ఎవరైనను ఇసుక అక్రమ రవాణా చేస్తున్న విషయాలు తెలియజేస్తే వారిపేర్లు రహస్యముగా వుంచి అక్రమ ఇసుక తరలింపు వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జైపూర్ సాండ్ కమిటీ వారు తెలియ చేయడం జరిగింది. మరియు వారిపై పీడీ యాక్టు నమోదు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి సమావేశంలో జైపూర్ తహసిల్దార్ ఏంపిడిఓ, సీఐ, ఎస్సై , ఎంపీ ఓ తదితరులు పాల్గొన్నారు.

## భీమారం పోలీస్ ఆధ్వర్యంలో కళాబృందం



**చెన్నూర్ మార్చి 17 ( నినాదం న్యూస్ ):** రామగుండం పోలీస్ కమిషరేట్ రామగుండం సీపీ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారి ఆధ్వర్యం లో పోలీస్ కలాబృందం .భీమారం మండలం లోని సుంకరపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువత పై గంజాయి ప్రభావితం, సైబర్ నేరాల గురించి, గ్రామాలలో వుండే సమస్యలు, షీ టీం, ఆడపిల్లల పై జరిగే అఘాయిత్యాలుట్రాఫిక్ నిబంధనలు మొదలైన వాటి గురించి చక్కగా గాన రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. ఎస్సై. శ్వేత పోలీసులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకల్లో జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్)** హైదరాబాద్లోని వనస్థలిపురంలో అనుదీప్ శ్రీనివాస్ రెడ్డి, అర్చన రిసెప్షన్ వేడుకకు సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. కృపాకర్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్)** వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన నీలి శెట్టి వీణశ్రీ, ఆదిత్య వర్ధన్ శెట్టి గృహ ప్రవేశ వేడుకలకు సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, చిట్యాల రాము, మాజీ సర్పంచి చిన్నరెడ్డి, సాలమల్లయ్య, కురుమూర్తి, జనుంపల్లి అనురాధ, జనుంపల్లి రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి వృత్తి



**చేవెళ్ల మార్చి 17(నినాదం న్యూస్):** లారీ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల పట్టనానికి చెందిన బాగిర్తి సాయికుమార్ తండ్రి బాగిర్తి వెంకటయ్య వయసు 23 సంవత్సరాలు పని నిమిత్తం చేవెళ్ల నుంచి ఖానాపూర్ గేటు వద్దకు తన బైకు హీరో హెూండా గ్లామర్ టీఎస్ 06 ఇర్ 8085 బైకుపై ఖానాపూర్ గేట్ వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా క్రమంలో ఖానాపూర్ మీర్జాపూర్ పరిధిలో చేవెళ్ల వైపు వస్తుండగా వెనకాల నుంచి వస్తున్న లారీ ఏపీ 07 టి టి 9619గల లారి అతివేగంతో ఢీకొనడంతో సాయి కుమార్ కింద పడిపోయి తలపై నుంచి లారీ డ్రైవర్ వెళ్లడంతో తల మొత్తం నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి బాగార్తి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జీరో మద్యం ప్రధాన నిందితులను అరెస్టు చేయాలి

**- మండల గిరిజన సంఘం అధ్యక్షుడు దేవ్ సింగ్ నాయక్**

**మహాముత్తారం మార్చి17 (నినాదం న్యూస్):**జీరో మద్యం సరఫరా చేసిన ప్రధాన నిం దితులను అరెస్ట్ చేసి శిక్షించాలని మండల గిరిజన సంఘం అధ్యక్షుడు దేవ్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మహాముత్తారం మండలం యామనపల్లిలో జిల్లా, మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గిరిజన సంఘం యూత్ అధ్యక్షుడు ఆలోత్ రూబీన్ నాయక్తో కలిసి ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్ నుండి మహాముత్తారం మండలానికి జీరో మద్యాన్ని తీసుకువచ్చి కల్తీ మధ్యాన్ని సరఫరా చేసిన ప్రధాన నిందితులను పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు.



మండలంలోని ఆదివాసి గిరిజన అమాయకపు ప్రజలు కల్లు పెడితే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు వారిని నానా హింసలకు గురి చేసి శిక్షిస్తారని, కానీ ఈనాడు జీరో మద్యం దందా కొన్ని కోట్లకు సంబంధించిన విషయమైనా అధికారులు నిందితులను వారం రోజులైనా అరెస్ట్ చేయకపోవడం వెనుక అధికారులు డబ్బులు తీసుకున్నారనే అనుమానాలు వస్తున్నాయన్నారు. నాన్చుడు ధోరణి రహస్యం ఏమిటో మీడియా ముందు ప్రజలకు తెలియజేయాలన్నారు. గిరిజనులు తప్పు చేస్తే వెంటనే శిక్షిస్తారని, పెద్ద ఎత్తున ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వారికి కూడా వెంటనే శిక్ష వేయాలన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని తప్పు చేసిన వ్యక్తి ఎంత పెద్దవాడైనా శిక్ష పడాల్సిందేనన్నారు. సమాజాన్ని తప్పుతోవ పట్టించే దొంగ పనులు చేసిన ఆ నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని లేనియెడల వైన్ షాపుల ముందు రేపటి రోజున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో యామనపల్లి ఫ్రెండ్స్ యూత్ ప్రెసిడెంట్ జాడి పున్నంచందర్, తలారి మల్లేష్, గోగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లు రెగ్యులరైజ్ చేయించుకోకపోతే ఇబ్బందులు తప్పవు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్)** అనుమతి లేని, అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోకపోతే ఇబ్బందులు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్లో ఎల్ఆర్ఎస్ పేమెంట్ల అంశంపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అని మున్సిపాలిటీల పరిధిలో అనుమతి లేని, అనధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. అటువంటి లేఔట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని, లేకపోతే ఇబ్బందులు తప్పవని చెప్పారు. అనధికారిక ప్లాట్లను రెగ్యులరైజ్ చేయించుకోకపోతే భవిష్యత్తులో వాటిని అమ్ముకోవడానికి కూడా అవకాశం ఉండదని అన్నారు. కాబట్టి అనుమతి లేని ప్లాట్లను తక్షణమే ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని సూచించారు.

ఇప్పటికే రూ.1000 కట్టి ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వార్డు ఆఫీసర్ల ద్వారా ఫోన్ కాల్స్ చేసి తెలియజేయాలని,



నోటీసులు కూడా పంపించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించకుండా నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఫోన్ కాల్స్ చేసినప్పుడు ఎల్ఆర్ఎస్ ప్రయోజనాల గురించి వారికి వివరించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లను సైతం వేగవంతం చేయాలని, బకాయి దారులకు నోటీసులు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నెలాఖరులోపు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లకు ఎన్నికల హామీలు అమలు చేయాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి,మార్చి17,(నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటాలకు సిద్ధమైతున్నామని ప్రకటించారు. సోమవారం జిల్లా వైద్యాధికారిని కలిసి ఇచ్చిన వినతి పత్రం లో ఆశాలు పేర్కొన్నారు. వర్కర్లు 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నా.. తమకు ఫిక్స్ వేతనం,ఈఎస్ఐపిఎఫ్ ,గ్రాడ్యుటీ ,ప్రమాద బీమా సౌకర్యం లేదు అన్నారు. కనీస వసతులు ఏవి లేవు పనికి పారితోషకం పేరుతో ప్రభుత్వాలు ఆశలను శ్రమను దోసుకుంటున్నారు. ఆశాలకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఈఎస్ఐ ,పీఎఫ్, గ్రాడ్యుటి ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ ఈనెల 18వ తారీకు ఎమ్ ఆర్ ఓ ఆఫీసుల ముందు ధర్నా 19వ తారీకు కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నా 21వ తారీకు పీఎస్సీ సబ్ సెంటర్ల ముందు నిరసన 24 వ తారీకు చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిఐటియు జిల్లా నాయకులు ఉన్ని కృష్ణ తెలిపారు. ఎలక్షన్ ముందు మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు 18000 ఫిక్స్ వేతనం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వాటిని నెరవేర్చాలని ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయిస్తూ జీఓ చేయకుంటే ఈ



పోరాటాన్ని కొనసాగించడం జరుగుతుంది అన్నారు. ఆశాల సమస్యలు తీరని ఎడల భవిష్యత్తులో తీవ్రమైన పోరాటం కొనసాగిస్తమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశాలు వారి తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం రేవతి కళ్యాణి జిల్లా నాయకులు రాధా యాదమ్మ లలిత కోమలత మంగ తదితరులు పాల్గొన్నారు.

## పటేలాగూడ పరిధిలోని సమస్యలను పరిష్కరించండి మాణిక్ యాదవ్



**జిన్నారం పటాన్ చెరు మార్చి 17 (నినాదం న్యూస్)** పటేల్ గూడా కాలనీల సమస్యలపై అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ ని కలిసిన బి ఆర్ ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్. పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ పటేల్ గూడకు చెందిన పలు కాలనీలలో ఉన్న సమస్యలు డ్రైనేజీ సీసీ రోడ్లు ఎలక్ట్రిసిటీ వాటరు వీధి దీపాలు గురుంచి కమిషనర్ తో చర్చించడం జరిగింది. కనీసం ట్రాన్స్ఫర్మర్ దిమ్మె కట్టుకోవడానికి కూడా నాలుగు అడుగుల స్థలం కూడా కాలనీలలో కరువైందని ఐలాపూర్ మాణిక్ యాదవ్ అన్నారు. ఆ విధంగా పర్మిషన్స్ ఇష్టానుసారంగా ఇచ్చి లేవట్లు ఎస్టాబ్లిష్ చేశారని అన్నారు. పటేల్ కూడా పరిధిలో అందరు ఐటీ ఎంప్లాయిస్ అని వాళ్లకు ఎలక్ట్రిసిటీ చాలా అవసరమని ఐటీ ఉద్యోగులు అందరూ వర్క్ ఫ్రొం హెూమ్ చేస్తున్నారని విద్యుత్ చాలా అవసరమని వేసవి మొదలైందని దయచేసి వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కమిషనర్తో మాణిక్ యాదవ్ వివరించారు. పదవుల కాలం ముగిసిన వారితో శంకుస్థాపనలు చేయించకూడదనిఅనిఅన్నారు.ఇక్కడి ప్రజలను స్థానిక నాయకులు చాలా మోసం చేశారని వాళ్ళందరికీ న్యాయంమీరే చేయా లని కమిషనర్తో మణిక్ యాదవ్ కోరడం జరిగింది . పటేల్ కూడా పరిధిలో ఉన్న డ్రైనేజీ సిసి రోడ్లువివిధ సమస్యలను వెంటనే తీర్చాలనిమాణిక్యాదవ్కమిషనర్ని కోరారు.

# మహా పాదయాత్ర

**అన్నదాతల కష్టాలను,కన్నీళ్లను ప్రజలకు ముందు వివరించాలి**

**జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**పెద్దపల్లి మార్చి 17 (నినాదం):** తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్,కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే,అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని,కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్లు,15 రిజర్వాయర్లు,19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు,200 కిలో మీటర్ల సొరంగాలు,1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు,98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు.కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180 కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ లను టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయ వాదులకు ఘన సన్మానం




**సుల్తానాబాద్, మార్చి 17(నినాదం న్యూస్):** ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహకరించిన న్యాయ వాదులను పెద్దపల్లి అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీ నర్ గుడ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో సన్మానించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అ ధ్యక్షుడు కర్రె సంజీవ్ రెడ్డి హాజరై, ఘనంగా సన్మానించారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని బార్ అసోసియేషన్ కు విచ్చేసిన జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజే పీ బలపరిచిన అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజి రెడ్డికి మద్దతుగా నిలిచి, తమ వంతు కృషి చేసి గెలిపించిన న్యాయవాదులను ప్రత్యేకంగా అ భినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కడారి అ శోక్ రావు, సొదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, ఎల్లంకి రాజన్న, వేగోళం శ్రీనివాస్, ఏగో లపు సదయ్య గౌడ్, కోట నాగేశ్వర్, అమరగోని ప్రదీప్ కుమార్, భూసరపు సంపత్, గజబింకర్ పవన్, కొల్లూరి కుమార్, ఉషాన అన్వేష్, కైతోజు నాగరాజు, వలస సాయికిరణ్, కందునూరి కుమా ర్, మెండ శంకరయ్య, ఈశ్వర్ పాల్గొ న్నారు.

## సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టడం హర్షణీయం

**-ప్రతాప్ రెడ్డి గొప్ప సాహితీవేత్త..వనపర్తి తొలి ఎమ్మెల్యే**

**-రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్)** తెలుగు యూనివర్సిటీకి గొప్ప సాహితీవేత్త, వనపర్తి నియోజకవర్గం తొలి ఎమ్మెల్యే సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టడం హర్షణీయం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి రచించిన " ఆంధ్రుల సాంఘిక చరిత్ర " అనే గొప్ప గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురష్కారం ప్రధానం చేసిందని చిన్నారెడ్డి గుర్తు చేశారు. గోల్కొండ పత్రిక ద్వారా ప్రజలను జాగృత పర్చిన గొప్ప సంపాదకులు సురవరం ప్రతాప్ రెడ్డి అని చిన్నారెడ్డి కొనియాడారు. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలన్న వనపర్తి నియోజకవర్గం ప్రజల చిరకాల కోరిక అసెంబ్లీ తీర్మాణంతో నెరవేరిందని చిన్నారెడ్డి అన్నారు. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, రాష్ట్ర కేబినెట్ కు, అసెంబ్లీ సభ్యులకు చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## బూడిద లారీ ఢీకొని వ్యక్తి మృతి

**గోదావరిఖని,మార్చి 17 (నినాదం):**

రామగుండం మల్యాల పల్లి బోర్డు సమీపంలో బూడిద లారీ ఢీకొని ఓ బైకిస్టు మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన బండి ప్రసాద్ గౌడ్ (34) అనే వ్యక్తి గోదావరిఖని లెవనింక్ లైన్ మైన్ లో విధులు పూర్తిచేసుకుని బైక్ పై ఇంటికి వెల్తున్నాడు.ఈ క్రమంలో మల్యాల పల్లి సబ్స్టేషన్ ప్రాంతంలో కారును ఓవర్టేక్ చేయబోయి బూడిద టిప్పర్ ను వెనక నుండి డీకొట్టాడు. కాగా హెల్మెట్ సైతం లేకపోవడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య జ్యోతి ఇద్దరు కొడుకులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# మైహెూమ్ యూనిట్-4 సిమెంట్ ఉత్పత్తి నిలుపుదల చేయాలి: కమతం నాగార్జున

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17( నినాదం న్యూస్)** గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి గ్రామపంచాయతీ పన్ను చెల్లించకుండా మేళ్లచెరువు మండల కేంద్రంలో నడుస్తున్న మైహెూమ్ సిమెంట్స్ పరిశ్రమ యూనిట్-4 ప్లాంట్ సిమెంటు ఉత్పత్తిని బేషరతుగా నిలుపుదల చేయాలంటూ న్యాయవాది కమతం నాగార్జున జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.రూ.1500 కోట్లు విలువైన ప్రాజెక్టు నుండి వెంటనే గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాలని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం న్యాయవాది కమతం.నాగార్జున మాట్లాడుతూ గ్రామంలో సామాన్యుడు నుండి ముక్కు పిండి పంచాయతీ పన్ను వసూలు చేస్తున్న గ్రామపంచాయతీ అధికారులు మైహెూం సంస్థ నుండి పన్ను వసూలు చేయకపోవడం వెనుక కుట్ర దాగున్నదని పేర్కొన్నారు. యూనిట్-4 సిమెంట్ ప్లాంట్ కు తేదీ 2-12-2023



అనుమతులు జారీ చేసిన గ్రామపంచాయతీ, 2023-24,2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన రెండేళ్ల గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రూ.1500 కోట్ల విలువచేసే మైహెూమ్ సిమెంట్స్ యూనిట్-4 ప్లాంట్ కు గ్రామపంచాయతీ పన్ను ద్వారా రూ.5కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఒక్క రూపాయి కూడా పన్ను వసూలు చేయకపోవడంపై గ్రామపంచాయతీ అధికారుల తీరుపై అనుమానం ఉన్నదని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. మైహెూమ్ సిమెంట్స్ సంస్థ గ్రామపంచాయతీ పన్ను చెల్లించకపోవడం వల్లనే మేళ్లచెరువు గ్రామపంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. నిబంధనల ప్రకారం మైహెూమ్ సిమెంట్స్ సంస్థ నుండి గ్రామపంచాయతీ పన్ను వసూలు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. పన్ను చెల్లించేంతవరకు మైహెూమ్ సిమెంట్ పరిశ్రమ సిమెంట్ ఉత్పత్తిని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

- సమస్యల మధ్య ప్రభుత్వం, ఆశలు కల్పిస్తుందా..
- మహిళల నిరీక్షణకు తెరపడే రోజు ఎప్పుడు?
- రూ.2,500 కోసం ఆశతో ఎదురుచూస్తున్న మహిళలు
- ప్రజాపాలనలో పథకానికి సుమారు 90 లక్షల దరఖాస్తులు

# మహాలక్ష్మి అందేనా...?






**కోదాడ,నినాదం:** రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభు త్వం ప్రతిపాదించిన 'మహాలక్ష్మి' పథకం ఇంకా పూర్తి స్థాయిలో అమ లుకు నోచుకోలేదు. ఎన్నికల హామీగా ప్రకటించిన ఈ పథకం కింద అర్హత కలిగిన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిం చాలనుకున్నారు.అయితే రోజులు, నెలలు గడుస్తున్నా ఈ పథకం గురించి ఇప్పటి వరకు అధికారిక ఉత్తర్వులు విడుదల కాలేదు. ఇటివలే జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అయినా పథకం అమలుకు ప్రభుత్వం పూనుకుంటుందని మహిళలు భావిం చారు. మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్లో జరిగిన ప్రత్యేక సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం గురించి కనీసం ఊసే ఎత్తక పోవడం గమనారం. ఈ క్రమంలో లక్షలాది మంది మహి ళలు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నారు. పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను రూ పొందించడంలో జాప్యం జరుగుతుండటంతో, పథకం అమలుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పథకం అమలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం ఆర్థిక భారం అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**ఎన్నికల హామీ నెరవేరుతుందా..!**

కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. వీటిని నమ్మిన ప్రజలు పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ను ఓడించి రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటిసారి కాంగ్రెస్కు పట్టం గట్టారు. అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఒక్కోటిగా హామీలను అమలు చేస్తున్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో కీలకమైన రెండు హామీలను తెలంగాణ మహిళలు పొందుతున్నారు. వాటిల్లో టీజిఎస్ ఆర్టిసిలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. అలాగే అర్హులకు గ్యాస్ సిలిండర్ను రూ.500లకు సబ్సిడీతో అందిస్తున్నారు. మహాలక్ష్మి పథకంలో ఇక నెలనెలా మహిళలకు రూ.2,500 హామీ మాత్రమే మిగిలింది. దీన్ని కూడా త్వరలోనే అమలుచేస్తామని మహిళల ఖాతాల్లో త్వరలోనే డబ్బులు పడతాయని సీఎం రేవంత్ ప్రకటించారు. కానీ ప్రధాన హామిలో భాగమైన మహాలక్ష్మి రూ.2500 పథకం మాత్రం నేటికీ పట్టాలెక్కలేదు. హామీని అమలు చేయక పోవడంతో మహిళల్లో అసంతృప్తి పెరుగుతోంది. పథకానికి సంబంధించిన ఖచ్చితమైన తేదీని ప్రభుత్వం ఇప్పటికీ ప్రకటించలేదు.అయితే,అసలుఇదిఅమలవు తుందా ? లేక ఎన్నికల హామీగానే మిగిలిపోతుందా?అన్నది తేలాల్సి ఉంది.

**ఆశలు మహాలక్ష్మి పైనే..**

ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిలో మధ్యతరగతి, పేద కుటుంబాల మహిళలు వున్నారు. నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రూ.2,500 నెలసరి ఆదాయం జీవితంలో కొంత ఊరటనిస్తుందని వారు భావిస్తున్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ కార్మిక మహిళలు, చిరుద్యోగస్తులు, అనధికారిక రంగంలో పని చేసే మహిళలు ఈ పథకాన్ని ఆశించి ఉన్నారు.పథకంద్వారాతమకుఆర్థికభద్రతను అందించడంతో పాటు జీవన ప్రమాణాలను మెరుగు పడతాయని మహిళలు భావిస్తున్నారు.

**ఆర్థిక సమస్యల మధ్య ప్రభుత్వం.. పథకం అమలయ్యేనా ?**

మహాలక్ష్మి పథకం అమలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం ఆర్థిక ఇబ్బందులనే తెలుస్తోంది. రాష్ట్ర ఖజానాపై పెద్ద భారం పడుతుందని, అందుకే కొన్ని నిబంధనలను నిర్దేశించాల్సి వస్తుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.సూర్యాపేట జిల్లాలో 3 లక్షల 18 వెల 54 మంది మహాలక్ష్మి పథకానికి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్సీఎన్నికలుముగిసిస్థానిక సంస్థలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం ఇంకా పథకాన్ని అమలు చేయకపోవడంపట్లవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఉచిత పశు వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్



**కోదాడ/అనంతగిరి మార్చి 17 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామాలలోని రైతులు ఉచిత పశు వైద్య శిబిరా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ పేర్కొన్నారు. సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పశువుకు అన్ని రకాల టీకాలు వేసుకోవాలని, సమీకృత దాన వాడి ఎక్కువ పాలు దిగుబడి పొందాలని సూచించారు. చూడలకు నట్టల నివారణ మందులు, పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, కృతిమ గర్భధారణ, సాధారణ చికిత్సలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, పశు వైద్య అధికారి డాక్టర్ హుస్సేన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చింతకుంట సూర్యం, వీరబాబు, మల్లు వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్ రేపాల శ్రీను, మండల సీనియర్ నాయకులు కొండపల్లి వాసు,దేగకొండయ్య, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండలం అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ/అనంతగిరి,మార్చి 17 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వల్లనే గ్రామల్లో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండలం అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎన్ఆర్జిఎస్ నుండి మంజూరైన 5 లక్షల నిధులతో రహదారి నిర్మాణ పనులకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. మండల అభివృద్ధిలో భాగంగా కోటి రూపాయలు మంజూరు చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండపల్లి వాసు, , దేగ కొండయ్య, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నకరికంటి సత్యానందం, ,అంతయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 25వ బొడ్రాయి వార్షికోత్సవం



**కోదాడ/రూరల్,మార్చి 17(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పాత గుడిబండ గ్రామంలో 25వ బొడ్రాయి స్థాపిత వార్షికోత్సవ సందర్భంగా సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన జలాభిషేకం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపు ఎలమర్తి జానకిరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, తుమాటి నాగిరెడ్డి, నవరొత్తంరెడ్డి, ఇర్ల వెంకట్రాంరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, చింత సత్యనారాయణ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఇర్ల వెంకట నర్సిరెడ్డి, వంక వెంకట్ రెడ్డి, మట్ట కృష్ణారెడ్డి, గాయం వీరారెడ్డి,తూమాటి రాఘవరెడ్డి, ఇర్ల నారపురెడ్డి, శివాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కోదాడ/రూరల్,మార్చి 17(నినాదం న్యూస్):** కోదాడ మండల పరిధిలోని యర్రవరంగ్రామానికి చెందిన కాకి షణ్ముఖ ఇటీవల అకాల మరణం చెందారు. షణ్ముఖ మృతితో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలంగాణ విద్యా సమితి అధ్యక్షులు పెండెం తారక గౌడ్ మిత్రబృందం గ్రామంలోని కొంతమంది దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబానికి 47100 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పెండం వెంకట్రాం గౌడ్, మామిడి కిషోర్, బాలే బోయిన ఉపేందర్ ఉన్నారు.

## జూనియర్ లెక్చరర్‌గా సైదాచారి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17( నినాదం న్యూస్)** సూర్యాపేట మండలం నెమ్మికల్ జూనియర్ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా డాక్టర్ సైదాచారి నియామకం అయ్యారు. సోమవారం కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు శ్రీనివాస్ చారి, స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు ఇఫ్తారు విందు



**కోదాడ,మార్చి 17 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని బాలికల గురుకుల మైనార్టీ పాఠశాలలో సోమవారం ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ నజీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించినారు. మత సామరస్యానికి ప్రతికగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని నజీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటా

**మార్చి 17 (నినాదం న్యూస్):** ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని ,చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని, ఆ భూము లను ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామని, అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు చెల్లించి ప్రభుత్వ స్థలాలు కొన్ని మోసపోవద్దని తెలిపి నట్లు మహేష్ ప్రకటనలో వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు పాల్గొన్నారు.


# పకడ్బందీగా పది పరీక్షలకు ఏర్పాట్లు: కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 17(నినాదం న్యూస్):** ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబా మోతి లాల్, డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో 10వ తరగతి పరీక్షల నిర్వహ ణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో 49 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని, 49 మంది ముఖ్య పర్యవేక్షకులు, 49 మంది శాఖ అధికారులు, 4 సి సెంటర్ కస్టోడియ 461 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 9 వేల 189 మంది రెగ్యులర్, 221 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్య తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగద విద్యార్థులు పరీక్షా సమయానికి కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్ సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయ లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి, అవసరమైన మందులా ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో త్రాగునీ పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 5 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశా జవాబు పత్రాల తరలింపు సమయంలో ఒక ఎస్.ఐ., ఒక కానిస్టేబుల్ తప్పనిసరిగా ఉండాలని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయం-కృషి చేయాలని తెలిపారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

### 48 గంటలు మహా ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 17(నినాదం న్యూస్):** అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అంగన్వాడి యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భానుమతి, రాజమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే 48 గంటల మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు మంత్రులకు అనేక వినతిపత్రాలు ఇచ్చిన కానీ ప్రభుత్వం స్పందించక పోవడంతో మహాధర్నా చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఉద్యోగులు అందరినీ ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని తెలిపారు. మొబైల్ అంగన్వాడి సెంటర్ ను రద్దు చేయాలి, పీమ్ శ్రీ నిధులను అంగన్వాడీ కేంద్రాలకు ఇవ్వాలని పేర్కొన్నారు.నూతన విద్యా విధానాన్ని అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేసే విధానాన్ని విరమించుకోవాలి. రిటర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ ఇవ్వాలని తెలిపారు.మినీ నుండి మేయిన్ అయినా టీచర్లకు పెండింగ్ లో ఉన్న 10 నెలల మేయిన్ జీతం వెంటనే చెల్లించాలి.పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలను డిమాండ్ చేశారు. లినూతన విద్యా విధానం ఎత్తివేయాలి - రమణ, రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు.. అంగన్వాడీ ఉద్యోగులు గ్రామీణ మహిళలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు మంచి పౌష్టికహారం అందిస్తూ వారికి విద్యను అందిస్తున్నరని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐసిడిఎస్ కు పూర్తిగా నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు.నూతన విద్య విధానం పేరుతో అంగన్వాడీ కేంద్రాలను ఎత్తివేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ,అనురాధ, మహేశ్వరీ, పద్మావతి,విరోనిక, సంధ్య, విక్టోరియా పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా

### టీపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



**దమ్మాయిగూడ, మార్చి 17 ( నినాదం న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని తిరుమల గార్డెన్స్ లో మెయిన్ రోడ్స్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏనుగు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించన సమావేశానికి హాజరైన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్. అనంతరం దమ్మాయిగూడ లో 100 ఫీట్ల రోడ్డు మంజూరు కావడంతో దానిని 100 ఫీట్ల నుండి 80 ఫీట్ల వరకు మార్చమని మెయిన్ రోడ్డు ప్లాట్స్ యజమానులు కోరగా దీనిపై రాష్ట్ర సీఎం దృష్టికి తీసుకెళ్తా అని వజ్రేష్ యాదవ్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీ నాగమణి ,దమ్మైగూడ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు రామ రావు,దమ్మైగూడ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు సీఐగా దేవేందర్ రావు



**చెన్నూరు మార్చి 17 (నినాదం న్యూస్)** చెన్నూరు పట్టణ నూతన సీఐగా దేవేందర్ రావు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. యువత చెడు వ్యస నాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17 ( నినాదం న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యమని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. శాంతి భద్రత పరిరక్షణలో జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ భూములను కాపాడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించండి

**కబ్జాదారుల మాటలు నమ్మి ప్రజలు మోసపోకుండా చర్యలు చేపట్టండి**

**ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి**

**ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్, మార్చి 17 (నినాదం న్యూస్)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయములో జరిగిన ప్రజావాణిలో సిపిఐ నియోజకవర్గ బృందం కలెక్టర్ గౌతమ్ పొట్రు ను కలిసి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడి ప్రజాప్రయోజనాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అం దజేశారు. గాజులరామారం డివిజన్, కుత్బుల్లాపూర్ మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాల గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. గత ప్రభుత్వ హాయంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కబ్జాల నుండి ప్రభుత్వ భూములను కాపాడుతానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర గడుస్తున్నప్పటికీ కబ్జాదారులపై చర్యలు తీసుకోలేదు ప్రభుత్వ భూములను కాపాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాజుల రామారంలో జరిగిన కబ్జాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల అలసత్వం ప్రభుత్వ నిర్లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల కబ్జాపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో సర్వేనెంబర్ 307, 326 342, 329 లలో భూకబ్జాలు మొదలయ్యాయని వీటి వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని వినతి పత్రంలో వివరించారు. దీనికి కారణం రెవెన్యూ అధికారుల ఉదాసీన వైఖరి, లాలూచీ వ్యవహారం కారణమని తెలిపారు. భూకబ్జాలపై అధికారులు చర్యలు తీసుకోవడం మాని చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ కబ్జాలు నేటికీ కొన సాగు తున్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కబ్జాలను అరికట్టాలంటే ముందుగా కబ్జాదారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడడానికి చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఒకవేళ కబ్జాలను అరికట్ట లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వాళ్లకు ఇంటి నిర్మాణానికి కావలసిన భూమి ఇస్తానని హామీ ఇచ్చిన మేరకు మేం పేద ప్రజలకు, డబ్బు లేని వారిని సమీకరించి కలెక్టర్ కు వారి వివరాలను ఇస్తామని వాళ్లకైనా ఈ ప్రభుత్వ భూమిని కేటాయిస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, పేద ప్రజలు కూడా సంతోషపడతారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా ఆలోచించి సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడేంతవరకు సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల సంరక్షణ కోసం అతి త్వరలో చర్యలు తీసుకుంటామని,చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని, ఆ భూములను ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామని, అనవసరంగా ప్రజలు కబ్జాదారుల మాటలు విని లక్షలు చెల్లించి ప్రభుత్వ స్థలాలు కొన్ని మోసపోవద్దని తెలిపినట్లు మహేష్ ప్రకటనలో వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, మండల సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, కోశాధికారి సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు ఇమామ్, జంబులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ గౌడ్ పార్థీవ దేహానికి నివాళులర్పించిన చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్)** వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చంద్రశేఖర్ గౌడ్ గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సోమవారం చంద్రశేఖర్ గౌడ్ పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చంద్రశేఖర్ గౌడ్ కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి, సుధాకర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ఉద్యోగ భద్రత కల్పించాలని

## తహశీల్దార్‌కు ఆశ వర్కర్ల వినతి

**కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**



**భీమదేవరపల్లి మార్చి 17 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో ఆశా కార్యకర్తలు తమకు ఉద్యోగ భద్రత కల్పించి 18 వేల వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు ఆశా కార్యకర్తలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించి వేదనం పెంచుతానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారి డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశాలలో తమ సమస్యలపై చర్చించి పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు కోరారు. వీరికి అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు బొల్లంపల్లి షడ్రక్ మద్దతు ప్రకటించాడు. ఈ కార్యక్రమంలో జి.పద్మ,కే. సునీత, భాగ్య,స్వరూప, రాజమణి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రతినిధుల

## లేఖలకు ఆమోదం

**వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టిటిడి అనుమతి**



**తిరుమల, (నినాదం):** తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తేనే మాదిగల బతుకుల్లో వెలుగులు

## చేవెళ్ల మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ నిరాహార దీక్షలు



**చేవెళ్ల మార్చి 17(నినాదం న్యూస్):** శివలింగంలోకి వస్తే మాదిగల జీవితాలు వెలుగులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ భానుప్రసాద్ పేర్కొన్నారు.చేవెళ్ల ఎంఆర్ఓ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ గారి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేసి ఎన్నో రాజకీయ పార్టీల్లో చేరాలని పదవులు, టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దాని వల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతాల శివశంకర్, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ అన్నారు. ఈ దీక్ష శిబిరాన్ని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతాల శివశంకర్, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ గార్లు పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. కావున ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బతీయాలని పాలకులు ఎన్నో కుట్రలు చేసిన వాటన్నిటినీ ఛేదించి ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ గారు కాపాడుకున్నారని అన్నారు. కొంత మంది జాతి ద్రోహులు ఇప్పటికీ పాలకులు ఎదగల్లుతున్న ఎంగిలి మెతుకులకు ఆశపడి మంద కృష్ణ మాదిగ మీద విమర్శలు చేస్తున్నారని అన్నారు.జాతి ద్రోహులకు మాదిగ జాతే సమాధానం చెప్తుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి తక్షణమే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఘనపురం అధ్యక్షులు ఇదులపల్లి రాములు, మల్కాపురం అధ్యక్షులు ఘండు శాంతి కుమార్, గుండాల అధ్యక్షులు కొండాపురం మల్లేష్, గొల్లపల్లి అధ్యక్షులు గాజులగూడెం వెంకటేష్, అల్లవాడ అధ్యక్షులు శివగాళ్ల విజయ్ కుమార్, ఎనకాపల్లి అధ్యక్షులు మాదిగ ప్రసాద్,బి. మల్లేష్, శివ, బల్ లింగం, రాజు, కుమార్, సత్యనందం, గండు అశోక్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

## హిందూ స్మశాన వాటికను పరిరక్షించుకుందాం: కార్పొరేటర్ శ్రావణ్



**అల్వాల్, మార్చి 17 (నినాదం న్యూస్)** ప్రజా ఆరోగ్యంతో పాటుగా హిందూ సాంప్రదాయాలను వారి మనోభావాలను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా జిహెచ్ఎంసి అధికారులు వ్యవహరించడం ఏమాత్రం సమంజసం సమంజసం కాదని కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు.

మచ్చ బొల్లారం హిందూ సమశానవాటిక సమీపంలోని డంప్ యార్డ్ సమస్యపై నిరసన తెలుపుతున్న జేఏసీ సభ్యులను కలిసిన వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పరిసర కాలనీల ప్రజలను కలిసి సమస్యను పూర్తిగా వివరించారు.ఈ డంప్ యార్డ్‌ను అక్కడి నుంచి తరలించేందుకు అల్వాల్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలను తహసీల్దార్ ద్వారా లిస్టు తెప్పించుకుని సంబంధిత అధికారులకు లేఖ ఇవ్వాలని కార్పొరేటర్ శ్రావణ్ డీసికి కోరారు.


ఈ సమస్యను జిహెచ్ఎంసి ఉప కమిషనర్ దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ శ్రవణ్ కాలనీ వాసులతో తెలిపారు.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక సమస్యను వివరించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ , మల్కాజిగిరి జాయింట్ కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్ , డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ లక్ష్మణ్ , అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ కిరణ్ , సాయి అజిత్ , నవీన్ చందర్, రాజేందర్ జీ పాల్గొన్నారు

# శత వసంతాల మాలపల్లి నవల

గాంధేయ వాదిగా, న్యాయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధారకునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మీ నారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతిబింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే.

సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించి, కుల వ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, "మాలపల్లి" అనే విప్లవాత్మకమైన నవలను రచించడం, తన దృక్పథానికి మద్దతుగా, "సహ పంక్తి భోజనాలు" నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్రలోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఒక దళిత కుటుంబం సమాజంలో కలిసి మెలసి ఉండడానికి చేసే ప్రయత్నం, సదరు ప్రయత్నంలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ అనుభవాలతో రాటుదేలిన వ్యక్తులు చైతన్యమై సంఘటి తమై సమాజంలో నిర్లక్ష్యం చేయబడ్డ తమ ఉనికి కోసం, మెరుగైన స్థానం కోసం చేసే పోరాటాలు వంటి అంశాలతో మాలపల్లి నవలలోని పాత్రలు ఉదాత్తంగా చిత్రీకరించబడ్డాయి. సామాజిక మార్పు కోసం బలహీన దళిత, పీడిత వర్గాలు చైతన్యంతో సుసంఘ టితం కావాలని, పోరాటా లకు సిద్ధపడాలని మాలపల్లి ప్రబోధించింది.

1922లో పల్నాడు పుల్లరి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రాయ వెల్లూరు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య సాధనకై విప్లవాత్మకమైన తెలుగు నవలా సాహిత్యంలో చిరస్మరణీయమైన 'మాలపల్లి' నవలను ఆయన రచించారు. మాలపల్లి





నవల దళిత కుటుంబాన్ని ప్రధాన కథాశంగా రచించిన తొలి రాజకీయ నవల.

1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం విధించింది. రాజకీయ వాతావర ణాన్ని, గాంధీ మహాత్ముని ఆశయాల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాల పల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరిజనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం. 1926 లో మద్రాసు శాసన మండలిలో మాలపల్లి నిషేధంపై చర్చలు జరగడం, 1928 లో కొన్ని మార్పులతో మాలపల్లి ప్రచురణకు తిరిగి అనుమతి లభించడం, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విశ్వ విద్యాలయం మాలపల్లిని ప్రచురించి, ఆ నవలను పాఠ్య గ్రంథంగా ఎంపిక చేయడం, 1936 లో మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై రెండోసారి నిషేధం తెలిపి ఆ నవలను పాఠ్య గ్రంథంగా తొలగించడం, 1937లో చక్రవర్తుల రాజగోపాలాచారి మద్రాసు ప్రధానిగా ఎన్నికైనప్పుడు తొలి కాంగ్రెసు మంత్రి వర్గంచే మాలపల్లి నవలపై నిషేధపు ఉత్తర్వులను రద్దు చేయించడం క్రమానుగతంగా జరిగి పోయాయి. సామాన్య ప్రజల సంక్షేమం, అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్న లక్ష్యంతో మాలపల్లి నవలలో చరమ గీతం, సమతా ధర్మం అనే రెండు గేయ కవితల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే నిత్య వాడుక భాషలో జానపద గేయ రీతుల్లో రచించాడు.



ఆ నవలకు కాశీనాథుని నాగేశ్వర రావు పీఠిక వ్రాస్తూ, "ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామా న్ని గ్రహించడానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని, తెనుగు మాటలు, తెనుగు దేశము, తెనుగు హృదయము, తెనుగు సంకల్పము, మాలపల్లి నవలకు అనిర్వచనీయ ప్రతిభను సమ కూర్చాయి" అని కొనియాడాడు. అందుకే తెలుగు సాహిత్యంలో వచ్చిన తొలి విప్లవ నవలగా గుర్తింపు పొందింది.

ఆయన సాహిత్యం ద్వారా హరి జనోద్ధరణకు కృషి చేశాడు. గుంటూరులో శ్రీ శారదా నికేతన్ ను స్థాపించి, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపించిన సంస్కర్తగా నిలిచాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షవిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడానికి ప్రేరణ నిచ్చింది సదరు రష్యా విప్లవ ప్రభావమే. ఉన్నవ... మాల పల్లి, నాయకురాలు, బుడ బుక్కల జోస్యం, స్వరాజ్య సోది, భావ తరంగాలు తదితర రచనలు చేశాడు.

గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధు నిగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీనారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూరు పాడు గ్రామంలో 1877 డిసెంబరు 4న జన్మించి, 1958 సెప్టెంబరు 25 న మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాల మిస్ట్...**
**9440595494**

## పదిలో సత్తాచాటాలి

### విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాములు





**కొడంగల్, మార్చి 17 నినాదం న్యూస్) :** కొడంగల్ పట్టణం లోని నవీన ఆదర్శ పాఠశాల లో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాములు, పాఠశాల వ్యవస్థాపకులు వెంకటయ్య, లు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలని, పరీక్షల్లో తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హకీం, కరాటే మాస్టర్ జి సురేష్ , సైన్స్ టీచర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డి సంతోష , తదితరులు పాల్గొన్నారు

## ఐదు నెలలుగా జీతాలు అందట్లే





**నూతనకల్ మార్చి 17నినాదం న్యూస్) :** మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వటం లేదని సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల భగీరథ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులు ధర్నా చేపట్టారు. ఐ ఎఫ్ టి యు అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో అలమటిస్తున్నారని శ్రమని దోపిడీ గురి చేస్తూ వెట్టి చాకిరి చేస్తున్నకూడా ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించకపోతే కుటుంబానికి పోషించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుచేసి డ్యూటీలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని పలుమార్లు యజమాన్య దృష్టికి తీసుకెళ్లిన ఏమి పట్టనట్టు వ్యహరిస్తున్నారని యజమాన్యాలు వేతనాలు చెల్లించిన తర్వాతే డ్యూటీలు చేస్తారని ఇవ్వని ఎడల కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మొగుళ్ళ గోపాల్, హరికృష్ణ, ఉప్పలయ్య, చంద్రయ్య, రామకృష్ణ ,సైదులు ,రాము, శేఖర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



భగవాన్ మహావీర్ జయంతి సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జరుగనున్న భగవాన్ మహావీర్ జన్మ కళ్యాణక్ 2624వ వేడుకలకు సందర్భంగా ఆహ్వానపత్రిక ను కార్యక్రమ నిర్వాహకులతో కలిసి ప్రజా భవన్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందించిన కంటోన్మెంట్ శాసన సభ్యులు శ్రీగణేష్..

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ,(నినాదం న్యూస్)**

### హిందూ ఆలయాల

## నియంత్రణ ఎవరిది?

**లోక్‌సభలో జనసేన ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**

**న్యూఢిల్లీ, (నినాదం):** హిందూ ఆలయాలపై ప్రభుత్వాల నియంత్రణ గురించి లోక్‌సభలో కాకినాడ జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చర్చించారు. హిందూ ఆలయాలు రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణలో, ఇతర మతాల ప్రార్థనా స్థలాలు స్వతంత్రంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న హిందూ ఆలయాల నుంచి వచ్చిన ఆదాయం ఎంత అని నిలదీశారు. ఆలయాల నుంచి వచ్చిన నిధులను ఇతర అవసరాల కోసం ఖర్చు చేశారా అని అడిగారు. ఆలయాలకు స్వతంత్రత కోరుతూ మత సంస్థల నుంచి డిమాండ్లు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ విషయంపై కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఆలయాలతో సహా 3,698 చారిత్రక కట్టడాలు, పురాతన నిర్మాణాలను జాతీయ ప్రాముఖ్యత కలిగిన వాటిగా వర్గీక రించామని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఆర్కియాలాజికల్ సైట్స్ అండ్ రిమెయిన్స్ యాక్ట్ 1958 ప్రకారం వాటిని పరిరక్షిస్తున్నామని చెప్పారు. వాటిలో ఆలయాలతో సహా 143 చారిత్రక ప్రదేశాల్లో టికెట్ల ద్వారా ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆదాయాన్ని గడిస్తోందని అన్నారు. వాటి ద్వారా 2023-24లో రూ. 317.92 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ నిధులను భారత పురావస్తు శాఖ (ఆఃూఒ) పురాతన కట్టడాల పరిరక్షణకు తప్ప దారి మళ్లించదని స్పష్టం చేశారు. ఆఃూఒ పరిధిలో ఉన్న ఆలయాలకు స్వతంత్రత కల్పించాలని డిమాండ్ ఏదీ తమ దృష్టికి రాలేదని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

## ఎంపిలకు రాష్ట్రపతి అల్పాహారవిందు

### హాజరైన పలు రాష్ట్రాల ఎంపిలు

**న్యూఢిల్లీ, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌తోపాటు పలు రాష్ట్రాల ఎంపీలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అల్పాహార విందు ఇచ్చారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఎంపీలకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ విందులో పాల్గొన్న ఎంపీలందర్నీ కలిసి.. వారి వారి పార్లమెంట్ నియోజకవర్గ విశేషాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ఓం బిర్లాతోపాటు- కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు. అలాగే ఏపీ, కేరళ, కర్ణాటక, హర్యానాకు చెందిన ఎంపీలు ఈ అల్పాహార విందుకు విచ్చేశారు. ఈ అల్పాహార విందుకు ఆహ్వానించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎంపీలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# సమాజాన్ని షేక్ చేస్తున్న ఫేక్ న్యూస్..

ఆధునిక టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. దాన్ని మంచికి వాడుకుంటే మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు. దానిని చెడుకు వాడుకుంటే!ఆ ఫలితాలతో చెడునే ఎదుర్కోవాల్సి వస్తుంది. మానవ సంబంధాలు,సమాజ ప్రగతి,సామాజిక విలువలు, ఆర్థిక సమానతలతో..

మానసికదృఢత్వాన్నిపెంపొందించుకున్నప్పుడే ఆధునిక టెక్నాలజీకి సార్థకత.కానీ నేటి ఆధునిక సాంకేతిక కాలంలో "నిజం చెప్పులేసుకోక ముందే-ఫేక్ న్యూస్(అబద్ధం)ప్రపంచాన్నే చుట్టేస్తుంది".అలా సామాజిక మాధ్యమాల్లో ఫేక్ న్యూస్ శరవేగంగా వ్యాపిస్తూ పెత్తనం చె లాయిస్తుంది. మన దేశంలో అసత్య ప్రచారం (ఫేక్ న్యూస్)డీప్ ఫేక్ వీడియోల( ప్రసిద్ధ వ్యక్తుల చిత్రాలు, వీడియోలను చూపుతూ, వారు చెప్పినట్లుగా తప్పుడు సమాచారాన్ని కృత్రిమ మేధ టూల్స్ తో వ్యాప్తి చేయడం) సమస్య తీవ్రమవుతోంది.ఎంతలా అంటే తప్పుడు సమాచారమే నిజం అనే రీతిలో ప్రచారం చేయడం బాగా పెరిగిపోయింది. ఫేస్ బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్ )వంటి సామాజిక మాధ్యమాలు ఇందుకు వేదికలవుతున్నాయి. ఫలానా కంపెనీల షేర్ల లో పెట్టుబడులు పెడితే,అధిక ప్రతిఫలం వస్తుందంటూ ప్రసిద్ధ వ్యాపారవేత్తలు, చివరకు ఆర్బీఐ గవర్నర్ చెప్పారంటూ!రాజకీయ నాయకులు, సినిమా నటీనటులు, వ్యాపారవేత్తలు ఇలా అనేకమంది ప్రముఖులను అపఖ్యాతి పాలు చేసేలా! వారే చెప్పారనేలా సృష్టించబడతాయి. అంతేకాదు అబద్ధాల్ని నిజాల పక్కన నిర్భయంగా నిలబెట్టేస్తున్నారు. ఎవరికో ఎవరితోనో అక్రమ సంబంధాలు అంటగడుతూ, మచ్చలేని వ్యక్తుల్నికించపరుస్తారు. ఘన విజయాలు కూడా తేలిక చేసి చూపడం,మాట్లాడడం పెరిగిపోతోంది. ఇలాంటి విపరీత ప్రవర్తనలు సామాజిక మాధ్యమాలకు వేదికగా మారుతున్నాయి.వ్యక్తుల సమూహమే సమాజం.వ్యక్తులు ఉన్నత స్థాయికి సామాజిక విలువలతో చేరుకున్నప్పుడు సమాజం ప్రగతి వైపుప్రయాణిస్తుంది. ఎదుటి మనిషి ఓ ఎత్తుకు చేరుకున్నప్పుడు ఆ స్ఫూర్తితో మనము అంతటి స్థాయిని అందుకోవాలని ఆరాటపడడంలో తప్పులేదు. అలాంటి ప్రయత్నమేదీ లే(చేయ)కుండా బురద జల్లో, రాళ్లు విసిరో మనకంటే ఓ మెట్టు కిందికి లాగాలనుకోవడం ముమ్మాటికీ అనైతికం.ఇలాంటి తీరు సమాజానికి శ్రేయస్కరం కాదు. ఆధునిక టెక్నాలజీ సాయంతో రూపొందుతున్న ఫేక్, డీఫ్ ఫేక్ వీడియోలు, ఏ ఐ డీప్ ఫేక్ వీడియోల ఫోటోలు మార్ఫింగ్ తో ప్రముఖ వ్యక్తులు,రాజకీయ నాయకులు, సినీ తారల వ్యక్తిగత జీవితాలను బజార్ కీడ్చడంతో కుటుంబాలు మానసిక ఆవేదనకు లోనవుతున్నారు. సమాజాన్ని వక్ర మార్గం పట్టిస్తున్నాయి.ఇలాంటి వేళ తక్షణమే వీటి నిరోధానికి మార్గాలు అన్వేషించాలంటూ ప్రభుత్వాలపై ఒత్తిడి అధికమవుతుంది. ఈ సమస్యపై ఐ ఎస్ బీ (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్), సైబర్ పీస్ అనే సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం అనేక వివరాలు వెలుగులోకి వచ్చాయి.. లిఅసత్య ప్రచారం 77.4% సామాజిక మాధ్యమాల ద్వారానే ప్రచారంలోకి వస్తోంది. అందులో ఎక్స్ ద్వారా 61%, ఫేస్ బుక్ ద్వారా 34% అసత్య ప్రచారం ప్రజల్లోకి వెళ్తుంది.

లివార్తలు, సమాచారం కోసం సామాజిక మాధ్యమాలను చూస్తున్న వినియోగదారుల సంఖ్య దాదాపు 74.89 శాతానికి చేరింది. అందులోనూ 68.21 శాతం మంది వీడియో సమాచారాన్ని ఇష్టపడుతున్నారు.

లితప్పుడు వార్తల ప్రభావానికి లోనయ్యే వారిలో 18-24 సంవత్సరాల యువత అధికంగా ఉంటోంది.వీరిలోనూ తక్కువ ఆదాయాలు గల కుటుంబ సభ్యులు, తక్కువ విద్యార్హతలు గల యువతీ యువకులే ఎక్కువ. లిసామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతున్న తప్పుడు వార్తల్లో రాజకీయ రంగానికి సంబంధించినవి 46% ఉంటున్నాయి. సాధారణ అంశాలు, మత సంబంధ విషయాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో ఫేక్ మనుషులతో, ఫేక్ సమాచారంతో, ఫేక్ వీడియోలతో తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందనేది ఈ నివేదిక సారాంశం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు వార్త (ఫేక్ న్యూస్), పూర్తిగా తప్పు లేదా పూర్తిగా నిజం కాని సమాచారాన్ని ఫేక్ న్యూస్ అంటారు. అది ఎక్కడి నుంచి వస్తుందో ఎవరు పంపుతున్నారు, స్పష్టంగా వెల్లడి కాదు. ఏదో ఒక ఐడి నుంచి వచ్చి సోషల్ మీడియాలో చలామణి అవుతుంది. ఐడి కూడా ఫేక్ దే కావచ్చు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారంలోకి తెస్తున్నారు. తద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు చూపిస్తున్నారు. ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించి ఇటువంటి అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అది తప్పుడు వార్త అనే అనుమానం రానంత పకడ్బందీగా ఈ వ్యవహారాన్ని నడిపిస్తారు. సోషల్ మీడియా వేదికలన్నింటిలోనూ దీన్ని వైరల్ చేస్తారు. తప్పుడు సమాచారం ఫేక్ న్యూస్ వీడియోల వల్ల రాజకీయ పార్టీ(నాయకు)ల జయాపజయాలను,ప్రవర్తనను ప్రభావితం చేస్తోంది.వ్యాపార దిగ్గజాలు, సినీ ప్రముఖులు, పాలక ప్రతిపక్షాలు,మాన్యులు,సామాన్యులు ఇలా ఎంతో మంది సమాజంలో ఇబ్బందులు పడుతున్నారు. ఏది వాస్తవమో ఏది అవాస్తవమో తెలియక తల్లడిల్లి పోతున్నారు. అంతెందుకు మన రాష్ట్ర రాజధానిలో10వ తరగతి చదువుతున్న విద్యార్థి, తన తోటి విద్యార్థిని ఫోటోలను మార్ఫింగ్ చేసి నాతో ఒంటరిగా గడపాలని లేదంటే? సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఉదంతాలను చూస్తుంటే..టెక్నాలజీ ఎవరికోసం ఎందుకు వచ్చిందో ఇలా టెక్నాలజీని విచక్షణ కోల్పోయి దుర్వినియోగం చేస్తున్న తీరు అమానుషం.టెక్నాలజీని మంచి కోసం ఉపయోగించాలి గాని సమాజ విలువలు తగ్గించే చర్యలు మంచిది కాదు.ఆధునిక నాగరికత ముసుగు వేసుకున్న సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ సామాజిక రుగ్మతను నిరోధించడానికి సమిష్టి కృషి ఎంతో అవసరం.సైబర్ సెక్యూరిటీ చర్యలను బలోపేతం చేయడం పై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలి,ప్రజలు కూడా సమిష్టి బాధ్యతతోవ్యవహరించాలి. అస(అర్ధ)త్యాల ప్రచారాన్ని అడ్డుకునేందుకు కఠిన చర్యలకు పూనుకోవాలి.సాంకేతిక పరిష్కారాలకు మాత్రమే పరిమితం కాకుండా,ప్రచార సాధనాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపొందించాలి.



**మేకిరి దామోదర్**
**సామాజిక విశ్లేషకులు**
**వరంగల్ 9573666650**

## వేసవిలో ఈ పండ్లు తింటే.. గుండెకు చాలా మంచిది..

### -షుగర్ మీ కంట్రోల్‌లో..!




.డయాబెటిస్ బాధితులు ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తప్పని సరిగా తీసుకోవాలి. వీరు తమ ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. మధుమేహం ఉన్నవారి రక్తంలో చక్కెర స్థాయిలు తరచూ తక్కువగా, ఎక్కువగా ఉండటం వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటారు.

.కానీ, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..వేసవిలో షుగర్ బాధితులు వారి చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచే కొన్ని పండ్లను తినమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ప్రత్యేకమైన పండును తీసుకోవడం వల్ల చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. అది ఫాల్సా..

.ఫాల్సా.. ఒక రుచికరమైన తీపి పండు. ఇందులో విటమిన్లు, పొటాషియం, ఖనిజాలు, మెగ్నీషియం, భాస్వరం వంటి పోషకాలు ఉంటాయి. పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఫాల్సాలో కాల్షియం, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు కూడా ఉన్నాయి, ఇవి అనేక ఇతర విధాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రక్తహీనతతో బాధపడేవారికి ఫాల్సా పండు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఫాల్సా శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. విటమిన్ సి లోపాన్ని తీరుస్తుంది. ఇది రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను సమానంగా ఉంచుతుంది.ఇది మధుమేహ రోగులకు చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. ఈ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమానంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిని ఈ పండ్లు నియంత్రిస్తాయి. బ్లడ్ షుగర్ లెవెల్‌ను చక్క బెట్టడానికి ఇది బెస్ట్ ఆప్షన్. తద్వారా డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇందులో శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అంతే కాదు, ఫల్సాలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఆమ్లత్వం, గ్యాస్ వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. చర్మం ఆరోగ్యంగా మెరిసేందుకు సహాయ పడుతుంది. వృద్ధాప్య ఛాయలను నెమ్మదిస్తుంది. విటమిన్ సి ఉండటం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి ఎక్కువ అవుతుంది. చర్మం మెరుస్తుంది. ఇందులో కొవ్వును తగ్గించే గుణాలు ఉన్నాయి. శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకుంటే గుండెకు మేలు. ఫాల్సాను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గుతుంది. కూల్‌గా, సౌకర్యంగా ఉండేలా చేస్తుంది. హీట్ నుంచి ఇన్‌స్టెంట్ రిలీఫ్ వస్తుంది. ఈ పండ్లు తినడం వల్ల ప్రోటీన్లతో పాటు పొటాషియం కూడా అందుతుంది. ఇవి కండరాల ఆరోగ్యానికి అవసరం.

# మద్యం మానేస్తే కొలెస్ట్రాల్ పెరుగుతుందా?





**.మద్యపానం ఆరోగ్యానికి హానికరం. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ కొన్ని పరిశోధనలు మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నాయి. అయితే ఇప్పుడు మరో కొత్త అధ్యయనం కొత్త చర్చకు దారితీసింది.మద్యం సేవించడం మానేసిన వారిలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తక్కువగా ఉంటాయని పరిశోధనలో వెల్లడైంది. జపాన్‌లో జీవనశైలిపై 10 సంవత్సరాల పాటు నిర్వహించిన అధ్యయనంలో మద్యం సేవించడం మానేసిన వారిలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నాయని, మంచి కొలెస్ట్రాల్ తక్కువగా ఉన్నాయని తేలింది. మద్యం సేవించడం తాగుతున్న వారి కంటే మానేసిన వారిలో (అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్) లేదా మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తక్కువగా ఉన్నాయని తేలింది. అయితే దీనిపై మరింత అధ్యయనం చేయవల్సి ఉందని నిపుణులు అంటున్నారు.**

ఈ అధ్యయనం ఇంకా చివరి దశకు చేరుకోలేదని, భవిష్యత్తులో దీనిపై పరిశోధనలు అవసరమని అమెరికాలోని టోక్యో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధకులతో సహా జపనీస్ పరిశోధకులు వెల్లడించారు. అక్టోబర్ 2012 నుంచి అక్టోబర్ 2022 వరకు దాదాపు 57,700 మందిపై సెంటర్ ఫర్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో నిర్వహించిన 3.2 లక్షలకు పైగా వార్షిక ఆరోగ్య పరీక్షల్లో ఈ విషయం వెల్లడైనట్లు తెలిపారు.

### మద్యపానం చేసేవారిలో మంచి కొలెస్ట్రాల్

.ది జర్నల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోసియేషన్ నెట్‌వర్క్ ఓపెన్‌లో ప్రచురించబడిన ఈ పరిశోధనలో.. మద్యం తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు కొద్దిగా మెరుగుపడతాయని తేలింది. కానీ ఈ అలవాటు మానేసిన తర్వాత మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గాయని పేర్కొంది.అయితే ఆల్కహాల్ ఈ ప్రభావాలకు కారణమవుతుందని అధ్యయనం నేరుగా నిరూపించలేదు. కానీ కొలెస్ట్రాల్‌ను నిర్వహించడానికి ఆల్కహాల్ అలవాట్లను మార్చుకున్న తర్వాత లిపిడ్ ప్రొఫైల్‌లను పర్యవేక్షించాలని పరిశోధకులు సూచిస్తున్నారు. మద్యం సేవించడం మానేయడం వల్ల ఎల్‌డిఎల్-సి పెరుగుతుందని, అదే తరచూ మద్యపానం చేసే వారితో పోలిస్తే హెచ్‌డిఎల్-సి స్థాయిలు తగ్గుతున్నట్లు వారు తెలిపారు. మద్యం సేవించడం ప్రారంభించడం వల్ల మంచి కొలెస్ట్రాల్‌లో కొంత మెరుగుదల కనిపించవచ్చు. కానీ మద్యం మానేయడం వల్ల పెద్దగా మార్పు కనిపించకపోవచ్చని అంటున్నారు.



### మరింత అధ్యయనం అవసరం.. ఇదే తుది వాదన కాదు

.కెనడాలోని విక్టోరియా విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్త, ప్రధాన పరిశోధకుడు టిమ్ స్టాక్‌వెల్ ప్రకారం.. మద్యం సేవించడం కొనసాగించే వ్యక్తులు సాపేక్షంగా ఆరోగ్యంగా ఉన్నారని ఫలితాలు చూపిస్తున్నాయి. జనవరి 2023లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో మద్యం వినియోగం విషయానికి వస్తే, ఆరోగ్యాన్ని ప్రభావితం చేయని సురక్షితమైన మొత్తం ఏదీ లేదని మరియు మరింత అధ్యయనం అవసరమని పేర్కొంది.

# సిగరెట్లు తాగితే ఎందుకు మజా వస్తుందో తెలుసా?

.ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, చెడు జీవనశైలి కారణంగా నేటి యువత మానసిక ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోంది. ఆఫీసుల్లో పని ఒత్తిడి, వ్యక్తిగత జీవితాల్లోని సమస్యల కారణంగా ప్రజలు మానసికంగా సతమతమవుతున్నారు. ఇది మనకు తెలియకుండానే క్రమంగా ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందని అధ్యయనాలు సైతం నిరూపిస్తున్నాయి. ఇలాంటి వారు మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి సిగరెట్లకు అలవాటుపడుతుంటారు. ఈ రకమైన నిరంతర ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. ఎందుకంటే కొంతమంది రోజుకు 5-7 సిగరెట్లు తాగుతారు. మరికొందరు 10 కంటే ఎక్కువ సిగరెట్లు తాగుతారు. మరి సిగరెట్లు కాల్చడం వల్ల నిజంగా మానసిక ఒత్తిడి తగ్గుతుందా? దీని



గురించి నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం..నిజానికి, సిగరెట్లు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. ఇది అందరికీ తెలిసిన విషయమే. కానీ అవి అలవాటుగా మారిన తర్వాత, వాటిని వదులుకోవడం అంత సులువు కాదు. దీనికి కారణం సిగరెట్లలోని నికోటిన్. ఇది మెదడుపై ప్రభావం చూపుతుంది. సిగరెట్ తాగినప్పుడు, నికోటిన్ శరీరంలో డోపమైన్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఆనందాన్ని కలిగిస్తుంది. అందుకే ఒక వ్యక్తి సిగరెట్ కాల్చిన తర్వాత కొన్ని క్షణాలు సంతోషంగా, సంతృప్తిగా ఉంటాడు. కానీ నికోటిన్ ప్రభావాలు తగ్గడం ప్రారంభించిన వెంటనే ఆ వ్యక్తి మళ్ళీ అశాంతి, మానసిక ఒత్తిడికి గురవుతాడు.

**.సిగరెట్లు తాగడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందా?** మానసిక వైద్యుడు డా. ఆస్తిక్ జోషి ఏం చెబుతున్నాడంటే.. సిగరెట్ తాగడం వల్ల కొంత సమయంపాటు మంచి అనుభూతి కలుగుతుందనేది వాస్తవమే. కానీ ఇది ఆరోగ్యానికి హానికరం. అంతేకాకుండా సిగరెట్లు కాల్చే అలవాటు క్రమంగా మానసిక ఒత్తిడిని పెంచుతుంది. ఎందుకంటే నికోటిన్‌ను దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇది ఆందోళన, నిరాశ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందని ఆయన అన్నారు.

**.ధూమపానం ఎందుకు సులువుగా వదలలేరంటే..?** సిగరెట్లలోని నికోటిన్ వ్యసనంగా మారుతుంది. అందువల్ల చాలా కాలంగా ధూమపానం చేస్తున్నవారికి దానిని మానేయడం అంత సులభం కాదని నిపుణులు అంటున్నారు. ధూమపానం మానేయడానికి ప్రయత్నించినప్పుడు, శరీరంలో నికోటిన్ లోపం ఏర్పడుతుంది. దీని కారణంగా చిరాకు, కోపం, అనేక ఇతర లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో వారు ధూమపానం మానేయాలనుకున్నా మానలేరు. ఇందుకు వైద్యుల వల్ల చికిత్స తీసుకుంటే వేగంగా మానేయవచ్చు.

**మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ఇలా చేయండి**

రోజువారీ నడక, వ్యాయామం లేదా ఏదైనా శారీరక శ్రమ చేయాలి

లోతైన దీర్ఘ శ్వాస మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. నిద్ర లేవడానికి, పడుకోవడానికి సరైన సమయం నిర్ణయించుకోవాలి. దీన్ని రోజూ అనుసరించాలి. పగటిపూట బాగా నిద్రపోవాలి. స్నేహితులు, కుటుంబ సభ్యులతో మాట్లాడాలి. మీ సమస్యలను పంచుకోవాలి. ఖాళీ సమయంలో పుస్తకాలు చదవాలి. లేదా మీకు ఇష్టమైన పనులు చేయడానికి ప్రయత్నించాలి.

# మార్కెట్

## అమెజాన్-ఫ్లిప్‌కార్ట్‌లో నకిలీ ఉత్పత్తులు..

### బీఐఎస్ దాడులు.. వేలాది వస్తువులు సీజ్!




భారతదేశంలో నకిలీ, ప్రామాణికం కాని ఉత్పత్తుల అమ్మకాలను నిషేధించడానికి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) కీలక అడుగు వేసింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల గిడ్డంగులపై దాడులు చేసి వేలాది ధృవీకరించని ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంది, ప్రభుత్వం ప్రకారం, వినియోగదారులకు సురక్షితమైన, ధృవీకరించని ఉత్పత్తులను అందించే లక్ష్యంతో ఈ చర్య తీసుకుంది.

**ఏ నగరాల్లో దాడులు జరిగాయి?**

మార్చి 7న లక్నో, గురుగ్రామ్, ఢిల్లీలోని ఈ-కామర్స్ గిడ్డంగులపై దాడులు నిర్వహించిందని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది. లక్నోలోని అమెజాన్ గిడ్డంగి నుండి 215 బొమ్మలు, 24 హ్యాండ్ బ్లెండర్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని బీఐఎస్ సర్టిఫికేషన్ లేకుండా విక్రయిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 2025లో గురుగ్రామ్‌లోని అమెజాన్ గిడ్డంగిపై జరిగిన దాడిలో 58 అల్యూమినియం ఫాయిల్స్, 34 మెటాలిక్ వాటర్ బాటిళ్లు, 25 బొమ్మలు, 20 హ్యాండ్ బ్లెండర్లు, 7 పివిసి కేబుల్స్, 2 ఫుడ్ మిక్సర్లు, 1 స్పీకర్‌ను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఫ్లిప్‌కార్ట్ గురుగ్రామ్ గిడ్డంగి (ఇన్‌స్టాకార్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్)పై జరిగిన దాడిలో సర్టిఫికెట్లు లేని 534 స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు, 134 బొమ్మలు, 41 స్పీకర్లు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో టెక్విజన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ధృవీకరించని ఉత్పత్తులు సరఫరా చేస్తున్నట్లు తేలింది. దీని తరువాత ఢిల్లీలోని టెక్విజన్ రెండు గిడ్డంగులపై దాడులు నిర్వహించింది. అక్కడ నుండి 7,000 ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, 4000 ఎలక్ట్రిక్ ఫుడ్ మిక్సర్లు, 95 ఎలక్ట్రిక్ రూమ్ హీటర్లు, 40 గ్యాస్ స్టవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులలో డిజిస్మార్ట్, యాక్టివా, ఇనల్సా, సెల్లో స్విఫ్ట్, బటర్‌ఫ్లై వంటి బ్రాండ్లు ఉన్నాయి.

**ఈ చర్య ఎందుకు తీసుకుంది?**

బీఐఎస్ చట్టం, 2016 ప్రకారం.. అన్ని వినియోగదారు ఉత్పత్తులు ధృవీకరించడం తప్పనిసరి. కానీ ధృవీకరించని ఉత్పత్తులు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, మైంత్రా, బిగ్‌బాస్కెట్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో నిరంతరం అమ్ముడవుతున్నాయి.

# సన్‌రూఫ్ కార్లంటే ఇష్టమా..?

## తక్కువ ధరలో టాప్ ఫీచర్లు ఉన్న కార్లు ఇవే..!

హ్యుందాయ్ క్రెటా భారత మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన కాంపాక్ట్ ఎస్‌యూవీగా ఉంది. క్రెటా 2024లో ఫేస్‌లిఫ్ట్ పొందగా ఇటీవల కంపెనీ క్రెటా లైనప్‌ను కొత్త ఫీచర్లు, వేరియంట్లతో అప్డేట్ చేసింది.2025 అప్‌డేట్‌తో క్రెటా లైనప్ కొత్త ఈఎక్స్(ఓ) ట్రిమ్ లెవల్స్‌లో క్యాబిన్ కోసం పనోరమిక్ సన్‌రూఫ్, ఎల్ఈడీ రీడింగ్ లైట్లు ఉన్నాయి. ఈ కారు పెట్రోల్ ఆప్షన్ ధర రూ.12.97 లక్షలు, డీజిల్ వేరియంట్ ధర రూ.14.56 లక్షలుగా ఉంది.కియా సైరోస్ సబ్ కాంపాక్ట్ ఎస్‌యూవీ కారు. రూ.9 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. అయితే రూ.11.50 లక్షల్లో అందుబాటులో ఉండే సైరోస్ వేరియంట్ పనోరమిక్ సన్‌రూఫ్‌తో వస్తుంది. సైరోస్ హెచ్‌టీకే ప్లస్ వైర్లెస్ ఫోన్ కనెక్టివిటీతో 12.30 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, డైనమిక్ గైడ్ లైన్స్‌తో రివర్స్ కెమెరా, పవర్-అడ్జస్టబుల్ మిర్రర్లు, విండోస్, రియర్ ఏసీ వెంట్స్, డోర్ కర్టెన్లు, ఫోర్ టైప్-సీ యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్‌లతో పాటు రియర్ రిక్లైనింగ్ సీట్లతో ఆకట్టుకుంటుంది.మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ టాప్ ఎండ్ %ూ%ఎక్స్7 వేరియంట్లు పనోరమిక్ సన్‌రూఫ్‌తో లాంచ్ చేశారు. ఈ కారు



ప్రారంభ ధర రూ.12.57 లక్షలు, ఎక్స్-షోరూమ్. సన్‌రూఫ్‌తో పాటు సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీ ఇన్ఫోటైన్మెంట్, ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ కోసం రెండు 10.25 అంగుళాల డిజిటల్ డిస్ ప్లేలతో ఈ కారు ఆకట్టుకుంటుంది. వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, వైర్డ్ ఆపిల్ కార్ ప్లే ఈ కారు ప్రత్యేకత. స్మార్ట్‌ఫోన్ ఇంటిగ్రేషన్ కోసం మహీంద్రా అడ్రినోక్స్ కనెక్ట్ ప్లాట్‌ఫామ్‌తో వస్తుంది. డిస్‌ప్లేలతో పాటు వాహనంలో డ్యూయల్ జోన్ క్లైమేట్ కంట్రోల్, సిక్స్ స్పీకర్ హర్మాన్ కార్డాన్ సౌండ్ సిస్టమ్, మల్టీ ఛార్జింగ్ పాయింట్లు, కూల్డ్ గ్లోబ్బాక్స్ వంటి ఫీచర్లు ఆకట్టుకుంటాయి.2021లో లాంచ్ అయిన ఎంజీ ఆస్టర్ ఇటీవల కొత్త ఫీచర్లు, అప్‌డేటెడ్ వేరియంట్స్‌తో సరికొత్తగా వస్తుంది. ఎంజీ రెండో బేస్ మోడల్ అయిన షైన్ వేరియంట్ నుంచి ఆస్టర్ ప్యాకేజీలో పనోరమిక్ సన్‌రూఫ్‌తో వస్తుంది. ఆస్టర్ షైన్ ఎక్స్-షోరూమ్ ధర రూ.12.48 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్‌తో వచ్చే షైన్ వేరియంట్లో ఆరు స్పీకర్ల ఆడియో సెటప్ కూడా ఉంది. ఎస్‌యూవీ విభాగంలో టాటా కర్వ్ తన మార్క్‌ను చూపుతుంది. ఈ విభాగంలో టాటా కర్వ్ కూ పే ఎస్‌యూవీ డిజైన్‌తో పాటు ఫీచర్ రిచ్ ప్యాకేజీని కలిగి ఉంది. ప్యూర్ ప్లస్ ఎస్ ట్రిమ్ లెవల్. ఇది బేస్ వేరియంట్ నుంచి మూడో కారుగా ఉంది. ఈ కారు ఎక్స్-షోరూమ్ ధర రూ.11.87 లక్షలుగా ఉంది. పనోరమిక్ సన్‌రూఫ్‌తో వచ్చే ఈ కారు అమ్మకాల్లో కొత్త రికార్డులను సృష్టిస్తుంది. ఆండ్రాయిడ్ ఆటో,, ఆపిల్ కార్ ప్లేతో కూడిన 17.78 సెం.మీ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, క్రూయిజ్ కంట్రోల్, ఫుల్ ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్, ఫోర్ స్పీకర్ ఆడియో సిస్టమ్ వంటి ఫీచర్లు ఈ కారు ప్రత్యేకతలుగా ఉన్నాయి.

## జియో యూజర్లకు బంపర్ ఆఫర్

### -కేవలం రూ.299తో 90 రోజుల హాట్‌స్టార్

భారతదేశంలో ఐపీఎల్ ప్రారంభం కానుంది. దేశంలో క్రికెట్ ఫీవర్ తారాస్థాయికి చేరుకుంది. దేశంలో ఐపీఎల్ దాదాపు 2 నెలల పాటు కొనసాగుతుంది. ఐపీఎల్ మార్చి 22 నుండి ప్రారంభమై మే 25 వరకు కొనసాగుతుంది.అందుకే టెలికాం కంపెనీలు ఐపీఎల్‌ను దృష్టిలో ఉంచుకుని డేటా ప్లాన్‌లను తీసుకువస్తున్నాయి. అభిమానుల కోసం జియో ఒక ప్రత్యేక ఆఫర్‌ను ప్రారంభించింది. దీని కారణంగా ఈ క్రికెట్ సీజన్ మునుపటి కంటే మరింత ఉత్సాహంగా ఉండబోతోంది. ఇప్పటికే ఉన్న, కొత్త జియో సిమ్ కస్టమర్లు రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ ప్లాన్‌లపై చాలా ప్రయోజనాలను పొందుతారు. ఇందులో 90 రోజుల ఉచిత జియోహాట్‌స్టార్, 50 రోజుల ఉచిత జియోఫైబర్/ఎయిర్‌ఫైబర్ ట్రయల్ ఉన్నాయి.

**జియో కొత్త ఆఫర్‌లో మీకు ఏం లభిస్తుంది?**

1. 90 రోజుల ఉచిత జియో అందించే ఈ ఆఫర్‌లో కస్టమర్లు తమ మొబైల్ లేదా టీవీలో 4 క్వాలిటీలో క్రికెట్ మ్యాచ్‌లను చూడవచ్చు. అది కూడా మొత్తం 90 రోజులు పూర్తిగా ఉచితం.
2. 50 రోజుల ఉచిత JioFiber/AirFiber ట్రయల్

జియోఫైబర్, జియోఎయిర్ ఫైబర్ 50 రోజుల ఉచిత ట్రయల్ అందుబాటులో ఉంటుంది. తద్వారా కస్టమర్‌లు సూపర్‌ఫాస్ట్ ఇంటర్నెట్, 4 స్ట్రీమింగ్ ఉత్తమ అనుభవాన్ని ఆస్వాదించవచ్చు. ఇందులో 800o టీవీ ఛానెల్‌లు, 11o యాప్‌లు, అపరిమిత వైఫై ఉన్నాయి.

**ఈ ఆఫర్ ఎలా పొందాలి?**

ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడానికి కస్టమర్లు మార్చి 17 మార్చి 31, 2025 మధ్య జియో సిమ్‌ను కొనుగోలు చేయాలి. వారి ప్రస్తుత జియో నంబర్‌ను రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ చెల్లించి రీఛార్జ్ చేసుకోవాలి.

**ప్రస్తుత జియో కస్టమర్లు రూ. 299 రీఛార్జ్ చేసుకుంటే రోజుకు 1.5 డేటా:** కొత్త జియో కస్టమర్లు - రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ ప్లాన్‌తో కొత్త జియో సిమ్ కొనండి.


## రాకెట్‌లా దూసుకెళ్తున్న బంగారం ధరలు

**పెట్టుబడి విషయంలో నీలినీడలు**

ఇటీవల బంగారం ఔన్సుకు 3,000 డాలర్ల మార్కును దాటింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక అనిశ్చితి, వాణిజ్య ఉద్రిక్తతలు యూఎస్ వడ్డీ రేటు అంచనాల నేపథ్యంలో బంగారం ధర వేగంగా పెరుగుతుంది.ఈ సంవత్సరం బంగారం ఇప్పటికే 13 ఆల్ టైమ్ గరిష్టాలను తాకింది. వరుసగా రెండో వారం కూడా దాని పెరుగుదల కొనసాగుతుంది. ద్రవ్యోల్బణ ఆందోళనలు, ఫెడరల్ రిజర్వ్ విధానాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మిశ్రమం ఈ పెరుగుదలకు దారితీస్తోంది. ఇటీవలి సానుకూల ద్రవ్యోల్బణం ఉన్నప్పటికీ మార్కెట్ అస్థిరత కారణంగా బంగారం ఆకర్షణ బలంగా ఉంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేశాయి. ఇటీవల ట్రంప్ యూరప్ నుంచి మద్యం దిగుమతులపై 200 శాతం సుంకం విధించనున్నట్లు హెచ్చరించారు. ఇది ప్రపంచ వాణిజ్య అంతరాయాల గురించి ఆందోళనలను పెంచింది. దీంతో ఆ ప్రభావం బంగారంపై పడడంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మార్కెట్ పరిస్థితులు నాటకీయంగా మారకపోతే భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు గణనీయంగా తగ్గడం లేదా స్టాక్ మార్కెట్ వృద్ధి కొనసాగితే బంగారం ధర పెరుగుతూనే ఉంటుంది. చారిత్రాత్మకంగా బంగారం కొత్త ధరలను చేరుకున్న తర్వాత అది గణనీయంగా తగ్గకుండా దాని విలువను నిలుపుకుంటుంది. రాబోయే నెలల్లో ఔన్సుకు 3,500 డాలర్ల వరకు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో బంగారం ధరలు ఉన్నప్పటికీ బంగారం ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా నమ్మకమైన పెట్టుబడిగా ఉంటుంది. స్టాక్ మార్కెట్ అస్థిరతతో పాటు ఆర్థిక అనిశ్చితి నుంచి తమ సంపదను రక్షించుకోవాలని చూస్తున్న పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారంలో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ఆర్థిక నిపుణులు సాధారణంగా మీ పోర్ట్‌ఫోలి యోలో 10 శాతం కంటే ఎక్కువ బంగారా నికి కేటాయించకూడదని సిఫార్సు చేస్తున్నారు. లిక్విడ్ క్యాష్ అవసరం ఎక్కువగా ఉన్న పాత పెట్టుబడిదారులకు ఈ శాతం ఇంకా తక్కువగా ఉండవచ్చు.

## డిపాజిట్లపై మంచి వడ్డీ రేట్లు అందించే బ్యాంకులేవో తెలుసా?

ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు భారతదేశంలో అత్యంత సురక్షితమైన పెట్టుబడి ఎంపికలలో ఒకటిగా పరిగణిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు అనేవి బ్యాంకులో నిర్దిష్ట కాలానికి ఏకమొత్తం పెట్టుబడులు.ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో డిపాజిటర్ ఖాతా తెరిచే సమయంలో నిర్ణయించిన స్థిర రేటుకు వడ్డీని పొందుతారు. లబ్ధిదారులకు వారి ప్రాధాన్యత ప్రకారం.. నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక లేదా వార్షికంగా సంపాదించే వడ్డీని పొందే అవకాశం అందిస్తుంది. టర్మ్ డిపాజిట్‌లను ఫిక్స్‌డ్ డిపాజిట్లు అని కూడా అంటారు.ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు స్టాక్ మార్కెట్‌కు సంబంధించినవి కావు. అలాగే స్థిర వడ్డీ రేటును సంపాదించాలనుకునే, ఎటువంటి రిస్క్ తీసుకోకూడదనుకునే వారికి ఇవి బాగా సరిపోతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు కాలపరిమితిపై ఆధారపడి ఉంటుంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రజాదరణ పొందాయి. ఎందుకంటే రాబడికి హామీ ఇస్తుంది. అలాగే మూలధన నష్టానికి ఎలాంటి ప్రమాదం ఉండదు. పొదుపు ఖాతాలతో పోలిస్తే ఎఫ్‌డీలు మెరుగైన వడ్డీ రేటును అందిస్తాయి. అనేక బ్యాంకులు పన్ను ఆదా చేసే ఎఫ్‌డీలను అందిస్తాయి. ఇవి పన్నులను ఆదా చేయడంలో ప్రజలకు సహాయపడతాయి. ఎఫ్‌డీ ఖాతా తెరిచినప్పుడు డిపాజిటర్లు ముందుగా



నిర్ణయించిన కాలానికి నిర్దిష్ట మొత్తంలో డబ్బును పెట్టుబడి పెట్టాలి. డిపాజిట్ మెచ్యూరిటీ వరకు డిపాజిట్ చేసిన డబ్బును ఉపసంహరించుకోకుండా ఖాతాదారులు నిర్ధారించుకోవాలి. పెట్టుబడిదారుడి ప్రాధాన్యతను బట్టి 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు అనేక పెట్టుబడి కాలాలను రుణదాతలు అందిస్తారు.భారతదేశపు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తన ఐదేళ్ల ఎఫ్‌డీ స్కీమ్‌లో సాధారణ పౌరులకు 6.5 శాతం, సీనియర్ సిటిజన్లకు 7 శాతం వడ్డీని అందిస్తోంది.దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన బ్యాంక్ అందించే ఎఫ్‌డీ ప్లాన్‌లు, ఐదేళ్ల టర్మ్ డిపాజిట్లపై సాధారణ కస్టమర్లకు 7 శాతం రాబడిని, సీనియర్ సిటిజన్లకు 7.5 శాతం రాబడిని నిర్ధారిస్తాయి.ఐసీఐసీఐ బ్యాంక్ ఐదేళ్ల ఎఫ్‌డీ పథకానికి తన రెగ్యులర్ కస్టమర్లకు 7 శాతం వడ్డీని, సీనియర్ సిటిజన్లకు 7.5 శాతం వడ్డీని అందిస్తుంది.ఫెడరల్ బ్యాంక్ కూడా కస్టమర్లను ఆకర్షించడానికి ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తోంది. ఈ బ్యాంక్ ఐదు సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ కస్టమర్లకు 7.1 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.6 శాతం వడ్డీని అందిస్తోంది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రెగ్యులర్, సీనియర్ సిటిజన్లకు ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వరుసగా 6.8 శాతం, 7.4 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.బ్యాంక్ ఆఫ్ బరోడా: ఈ ప్రభుత్వ బ్యాంకు తన రెగ్యులర్, సీనియర్ సిటిజన్లకు ఐదేళ్ల పథకంపై వరుసగా 6.8 శాతం, 7.4 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది.

## ఉచిత ఆర్మీ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, మార్చి-17(నినాదం న్యూస్):**
అగ్నిపథ్ నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఆర్మీ ఉద్యోగం కొరకు సన్నద్ధ మయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు, దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ కోసం సెలక్షన్ ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు మెడికల్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ రాత పరీక్ష నిర్వహించి, అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం , వసతి తో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. అగ్నిపద్ రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు ఈవెంట్స్ కోసం ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి ఇవ్వడం జరుగుతుందని,ఈ అవకాశం కేవలం పెద్దపల్లి జిల్లా యువకులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అభ్యర్థులకు 01 అక్టోబర్ 2004 నుంచి 01 ఏప్రిల్ 2008 మధ్య జన్మించి ఉండాలని అన్నారు. ఆసక్తిగల యువకులు ఆన్ లైన్ లో అగ్ని పథ్ కు దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు చేసుకున్న ఫారం తో నేరుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని,వివరాలకు 9440167222, 83330 44460,95736 88952 నెంబర్లలో సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### -కలెక్టర్ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,మార్చి 17 (నినాదం న్యూస్):**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎలిగేడు మండలానికి చెందిన ఎం. అంజమ్మ,సుల్తాన్ పూర్ గ్రామ శివారులో తన తండ్రికి 10 గుంటల వ్యవసాయ భూమి ఉందని,తన తండ్రి మరణించినందున ఆ భూమిని ధరణి లో తన పేరు పై చేర్చి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ, దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్ ఎలిగేడు కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఏ.శంకరవ్వ తమ గ్రామంలో ప్రాజెక్టు కింద ముంపుకు గురైందని, ఆడపిల్లల కూలి వేతనం ప్యాకేజ్ ఇప్పించాలని కోరుతూ,దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటర్ పరీక్షలకు 96.4 శాతం విద్యార్థులు హాజరు

### -ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి, మార్చి-17 (నినాదం న్యూస్):**
నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 96.4 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్ / ఎక్నామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,ఈ పరీక్షకు విద్యార్థిని విద్యార్థులు 5500 మంది హాజరు కావాల్సి ఉండగా,5304 మంది హాజరు కాగా,196 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,ఈ రోజు 96.4 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని,ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## గోదావరి గోసకు కారణం రేవంత్ రెడ్డి


### -కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరవు

### -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గోదావరిఖని మార్చి 17 (నినాదం న్యూస్) :**
వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి తెలంగాణ బీల్లకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందని తెలిపారు. రామగుండంలో అగ్గి రాచుకుంటుందని, ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు. ఈ మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే.. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు. పాదయాత్ర కు రూపకల్పన చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## సీఎం, రాష్ట్ర మంత్రుల, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

### -కృతజ్ఞతలు తెలిపిన గాంధీనగర్ కాలనీ వాసులు



**సుల్తానాబాద్, మార్చి 17 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మం త్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్ద పల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ చిత్రపటాలకు సోమవారం గాం ధీనగర్ లోని గాంధీనగర్ విగ్రహం వద్ద గాంధీనగర్ కాలనీవాసులు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ అల్లం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్, బ్రహ్మశ్రీ వేద పండితులు చిలుమోజు వీరాచారి తదితరులు మాట్లాడుతూ గత 20 సంవత్సరా లుగా గాంధీనగర్ లోనే సర్వే నంబర్ 909అ, 90 1/1, 902/2 సర్వే నంబర్లు రిజిస్ట్రేషన్ కాక గాం ధీనగర్ గృహ యజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి యొక్క ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేక ఇండ్లు అమ్ముకుందామన్నా కూడా అమ్ముకోలేని పరిస్థితిలో గృహ యజమా నులు నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గాం ధీనగర్ ఇళ్ల స్థలాలు, గృహాల రిజిస్ట్రేషన్ పరిస్థి తిని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ , మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లి గాంధీనగర్ యొక్క రిజిస్ట్రేషన్ నంబర్లు రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా ఎంతో కృషి చేశారు. గాంధీనగర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నయ్య గౌడ్ సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా ఏ నలేని కృషి చేశాడు. సందర్భంగా గాంధీ నగర్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్జీలు ఇచ్చాం.. ఆలకించండి

### ప్రజావాణికి వినతుల వెల్లువ



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 17(నినాదం న్యూస్):**
మండల స్థాయిలో పరిష్కారం కానటువంటి సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించుకుంటామనే ఆశతో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు 'ప్రజా వాణి'కి హాజరవుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను కలెక్టర్ కుమార్ దీపక్ స్వీకరించారు. దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్ర మంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలన చేసి అర్హులైన వారికి వెంటనే న్యాయం చేయాలన్నారు. సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ దరఖాస్తుదారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు. పెండింగ్లో వున్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. జైపూర్ మండలం గుత్తదార్ పల్లి గ్రామస్తులు తమ గ్రామంలోని ఇండ్లు శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు క్రింద కోల్పోయామని, నష్టపరిహారం రావలసినవారికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం సిర్స గ్రామానికి చెందిన పూజారి బక్కమ్మ తన భర్త పేరిట ఉన్న ఇంటిని ఆయన మరణానంతరం తన పెద్ద కుమారుడు తమకు ఎలాంటి సమాచారం లేకుండా తన పేరిట మార్చుకున్నాడని, ఇట్టి మార్పును రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం చింతపూడి లింగాల గ్రామస్తులు తమ గ్రామంలో గుడుంబా, బెల్ట్ షాపులు నిర్వహించడంతో గ్రామ యువత పెడదారి పడుతున్నారని, ఈ విషయంపై విచారించి గుడుంబా, మద్యం విక్రయాలను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన భోజనపు సురేందర్ నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ గతంలో దరఖాస్తు చేసుకున్నారని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్ పాషా తాను పుట్టుకతో నిరుపేద దివ్యాంగుడిని అని, ఎస్.ఎస్.సి. పూర్తి చేశానని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో హైదరాబాద్ జి.హెచ్.ఎం.సి. కార్మికులకు అందిస్తున్న వేతనాలను జి. ఓ. ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు అందించాలని కోరారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ వ్యవసాయ భూములలో బోరు బావి ఏర్పాటు చేయాలని, బోర్ డ్రిల్లింగ్ అయిన రైతుల సంబంధిత భూములలో మోటార్లు బిగించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

### 3 సార్లు వచ్చాం.. పరిష్కరించట్లేదు : కృష్ణ



తేజ (18), రాజీవ్ నగర్, మంచిర్యాల. నేను పుట్టుక నుంచి వికలాంగుడిని. నాకు 6 నెలలుగా వికలాంగుల పింఛన్ ఆగిపోయింది. సదరం సర్టిఫికెట్ రెన్యువల్ లో చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. దీంతో ఆలస్యం కారణంగా పింఛన్ నిలిపివేయబడింది. కలెక్టర్ గారు స్పందించి నాకు పింఛను వచ్చేలా చర్యలు తీసుకోగలరు.

### ఎన్నికల విధులు డబ్బులు చెల్లించాలి



క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన 9 మంది సిబ్బంది ఎంపీ ఎలక్షన్లో వారం రోజులపాటు విధులు నిర్వహించారు. డబ్బులు ఇవ్వాలని అధికారులకు తెలిపిన నెలలు గడిచిన ఇవ్వడం లేదు.

-రంజిత్ కుమార్, సిఐటియు కార్యదర్శి

## కంటిన్యూస్ మైనర్ యంత్రం ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్

### -హాజరైన బి.వెంకటయ్య



**8ఇంక్లైన్ కాలనీ, 17 మార్చి నినాదం న్యూస్ :**
గత మూడు నెలలుగా మరమత్తుల నిమిత్తం వకీల్ పల్లి భూగర్భ గని నుండి బయటకు వచ్చిన కంటిన్యూస్ మైనర్ యంత్రాన్ని మరమత్తులు పూర్తి చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి గనిలోనికి పంపించే కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి బొగ్గు ఉత్పత్తి నిమిత్తం యంత్రాన్ని గనిలోనికి పంపించారు. ఈ సంవత్సరం కంటిన్యూస్ మైనర్ యంత్రానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు పూర్తి చేసుకొన్న తరువాత మరమత్తులు చేయడం జరిగిందని, ఇప్పటి నుండి మూడు సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య గారు అన్నారు. యువ ఉద్యోగులు డీజిగ్నేషన్ ఉద్యోగాలు చేయడానికి ముందుకు రావడం లేదని ఇదే పునరావృతం అయితే భావిషత్తు ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందని వారు అన్నారు. సంస్థ ముందుకు సాగలంటే విధ్యావంతులైన యువ ఉద్యోగులు అన్నీ రకాల పనుల పట్ల అవగాహన పెంచుకుంటూ పనిలో మెళకువలు నేర్చుకుంటూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని వారు కోరారు. భావిషత్తులో మహిళా ఉద్యోగుల భాధ్యత ఎంతో పెరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓ టు జిఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవికిరణ్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, గని రక్షణ అధికారి రామ్ కుమార్, సర్వేయర్ రైమత్‌అలీ, డివైపిఎం శ్యామ్ ప్రసాద్ జాయ్ సంస్థ ప్రతినిధి హామిత్, యునియాన్ నాయకులు ఎల్.ప్రకాష్, అన్నారావ్, తిరుపతి, పిట్ సెక్రెటరీ బొట్ట సంపత్ మరియు వకీల్ పల్లి గని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


## ధాన్యం వేలం డబ్బులను మిల్లర్లు జమ చేయాలి

### -అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్):**
యాసంగి ధాన్యం వేలం సోమ్ము ప్రభుత్వానికి సకాలంలో జమ చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో. ధాన్యం సోమ్ము జమ పై రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,2022-23 యాసంగి ధాన్యం పంటను ప్రభుత్వం వేలం వేసిందని,ధాన్యాన్ని దక్కించుకున్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి వేలం సొమ్ము పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ రైస్ మిల్లర్లు కొంతమంది దాన్యం జమ చేయడం లేదని,ప్రభుత్వం అందించిన గడువులోగా కొనుగోలు చేసిన దాన్యానికి సరిపడా నిధులను తప్పనిసరిగా జమ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్,రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంకష్టహార చతుర్థి పూజలందుకున్న మహాగణపతి




**మంథని టౌన్ మార్చి 17 (నినాదం న్యూస్) :**
సంకష్టహార చతుర్థిపర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతోవిశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహార చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహార చతుర్థి రోజున మంథని పట్టణప్రజలేకాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహార చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో షీ టీమ్ అవగాహన



**పెద్దపల్లి మార్చి 17 (నినాదం న్యూస్) :**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో షీ టీమ్ ప్రతినిధులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు సురక్షితత, స్వీయరక్షణ నైపుణ్యాలు,లైంగిక వేధింపులు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. షీ టీమ్ సభ్యులు మెడికల్,పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు,సురక్షితమైన సోషల్ మీడియా వినియోగం వంటి ముఖ్యమైన అంశాలపై ప్రాక్టికల్ సూచనలు అందించారు. మహిళా భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, 181,100,దిశ యాప్ వంటి సేవల గురించి వివరించారు. అనంతరం సఖి కేంద్రం ప్రతినిధి మాట్లాడుతూ విద్యార్థినులకు రక్షణ, భద్రత కోసం ప్రభుత్వం ద్వారా లభించే పలు రకాల సేవలను వివరించారు. సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను,అపరిచిత నెంబర్ల నుండి వచ్చే కాల్స్,వాట్సప్ లో వచ్చే లింక్ ల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు విద్యార్థిల్లో నైతికతను పెంపొందించడంతో పాటు భయంలేని వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థినులు హాజరై, ప్రశ్నలు అడిగి, ఆత్మరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్,రమేష్ బాబు, సదానందం,రాజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత దారుణ హత్య



**నూతనకల్ మార్చి 17(నినాదం న్యూస్):**
నూతనకల్ మండల పరి ధిలో మిర్యాల గ్రామంలో మజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మెంచు చక్రయ గౌడ్(70) సోమవారం దూరం గులు దాడి చేశారని స్థానికులు తెలిపారు. తీవ్ర గాయాలు కావడంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుండగా మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. పాత కక్షలే దాడికి కారణమని పోలీసులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. చక్రయ్య గౌడ్ మృతితో గ్రామంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పేద ప్రజలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని మార్చి 17(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండలంలోని వనిజపల్లి గ్రామానికి చెందిన మొగిలి ప్రవీణ్ వైద్య చికిత్సకు సంబంధించి 2 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మొగిలి ప్రవీణ్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 2 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్‌ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉత్తమ విద్యార్థికి లక్ష నజరానా

### -లక్ష రూపాయలు గెలుచుకునేదిఎవరు



**సుల్తానాబాద్, మార్చి 17 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండ లం కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్ఎస్సి విద్యార్థు లకు దాసరి పద్మ హనుమయ్య 10 జి పి సాధిం చిన వారికి లక్ష నజరానా ప్రకటించారు. సోమ వారం కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స మావేశంలో మండల విద్యాధికారి, హెచ్‌ఎం వై రమేష్ మాట్లాడుతూ,భవిష్యత్తులో ఎదగాలంటే విద్య యొక్క ప్రాముఖ్యత గురించి, భవిష్యత్తు ఎలా నిర్మించు కోవాలి దానికి 10వ తరగతి పు నాది గా ఎలా ఉంటుంది అనే విషయాల పట్ల పూర్తి అవగాహన కల్పించామని అన్నారు. దాసరి పద్మ హన్మయ్య 10 జిపి సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు బహుమతి ఇస్తాను అని ప్రక టించిన సంగతి గుర్తు చేసి ఈ సారి కనీసం ఐదు గురు విధ్యర్తులైన లక్ష రూపాయలు బహుమానం గెలవాలి అని కోరుకు న్నట్టు ఓదెల మండల వి ద్యాధికారి , హెచ్‌ఎం రమేష్ తెలిపారు.

## ఆదరణ లేని వృద్ధుడికి ఆశ్రయం కల్పించిన అధికారులు



**పెద్దపల్లి,మార్చి 17(నినాదం న్యూస్):**
పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నిస్సహాయ స్థితిలో ఉన్న కేరళకు చెందిన రాధాకృష్ణ అనే వృద్ధుడిని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఆదుకున్నారు. నెల రోజుల క్రితం రోడ్డు పక్కన పడి ఉన్న రాధాకృష్ణను గుర్తించిన ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత,జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య సిబ్బంది రాధాకృష్ణకు అన్ని పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడటంతో, ఆశ్రయం లేని రాధాకృష్ణను హైదరాబాద్‌లోని మినిస్టర్ ఆఫ్ చారిటీ వృద్ధాశ్రమానికి తరలించేందుకు ఏర్పాట్లు చేసిన మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- **అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తు.చ. తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అధికారుల హాజరు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొల్లం అంజన్న అనే దివ్యాంగుడు తనకు ఐదు సంవత్సరాలు నుండి పింఛను వస్తున్నదని ప్రస్తుతం పింఛను రావడం లేదని తిరిగి పింఛను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు. అలాగే మల్హర్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కుమార్ తాను కూలి పనులకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఆస్తి నష్టం జరిగిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని చేసిన దరఖాస్తును కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు.



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భీమవరం శంకరాచారి తాను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూరు బ్రాంచ్ లో పంట రుణం తీసుకున్నానని, బ్యాంక్. మేనేజర్ తప్పిదం వల్ల అట్టి రుణం మాఫీ కాలేదని, తన కూతురు పంట రుణం తీసుకున్నట్లు నమోదు చేశారని, సరిచేసి తనకు రైతు రుణమాఫీ చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎల్డిఎం కు ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం కుమార్ స్వామి నీటి సమస్యతో బాధపడుతున్నారని ఇంటి నిర్మాణం ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను హోల్డ్ లో పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారు..

**బ్యాంకు అధికారిపై కలెక్టర్ సీరియస్..**

కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు భరోసా వంటి నిధులు చెల్లింపు చేయకుండా ఎందుకు హోల్డ్ పెట్టారు, హోల్డ్ పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు మీపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు? మీపై పిర్యాదు చేస్తాను అంటూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఘోరి కొత్తపల్లి తెలంగాణ బ్యాంక్ మేనేజర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో నిధులు చెల్లించకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని ఘోరి కొత్తపల్లి మండలం, బాలయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి చేసిన పిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మేనేజర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు ఎందుకు జమ చేస్తున్నారని, ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సర్దుబాటు చేసే అధికారం మీకు లేదని, ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు జమ చేయొద్దని తక్షణమే నిధులు చెల్లింపులు చేయాలని మేనేజర్ ను ఆదేశించారు. చెల్లింపుపై తనకు సమగ్ర సమాచారం ఇవ్వాలని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చల్లగరిగలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని, మున్ముందు ఇలాంటి ఫిర్యాదులు వస్తే చైర్మన్ కు నివేదిక పంపుతామని ఆయన స్పష్టం చేశారు.

# పోషకాహారంతోనే కంటి చూపుకు మేలు

- **జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా కంటి చూపుకు మేలు జరుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా కంటి చూపు లోపాలను గుర్తించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి లోపాలను కంటి అద్దాలతో పాటు,



పోషకాహారమైన ఆకు కూరలు, గుడ్లు ,చేపలు పాలు, పండ్లను ఎక్కువగా తీసుకోవడం ద్వారా లోపాలు రాకుండా అరికట్టవచ్చన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి రెండు ఐస్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల నిర్వహించి 1427 మంది పిల్లలను గుర్తించి కంటి అద్దాల కొరకు మూడవ స్క్రీనింగ్ నిర్వహించి 1219 మంది జాబితాను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం లోని వైద్యాధికారులు, సిబ్బందితో అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ జరుపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి , డెమో సంపత్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ మల్లికార్జున్, పాఠశాలల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్ , ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సేవలు అభినందనీయం

- **టీజీవో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, మార్చి 17(నినాదం న్యూస్) :** జిల్లాలో పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడంలో అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని సూపరింటెండెంట్ ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఎన్నికలు నిర్వహించడం, సర్వే, ప్రభుత్వ పథకాల అమలు వంటి కీలకమైన బాధ్యతలను ఇక్కడి ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. ఏ ప్రభుత్వ కార్యక్రమాలైనా విజయవంతంగా అమలు చేయడంలో జిల్లా ఉద్యోగులు ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఉద్యోగులు సేవా దృక్పథంతో, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో మహిళా ఉద్యోగుల సైతం రాత్రింబవళ్లు కష్టపడి



పని చేశారని కొనియాడారు. ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నిర్దేశించిన పనిని పూర్తి చేయడంలో ఉద్యోగులు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలును ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వం పలు శాఖల్లో పోస్టులను భర్తీ చేసిందని, మొదటి తారీకు జీతాలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సహకారంతో జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, ప్రధాన కార్యదర్శి అడ్ల రవీందర్ రెడ్డి, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్యామ్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో

## - పవర్‌ఫుల్ రోల్‌లో విజయశాంతి




నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి . కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తోంది. కర్తవ్యం సినిమాలో విజయశాంతి పేరు వైజయంతి కాగా ఇప్పుడు ఈ సినిమాలో కూడా అదే పేరు పెట్టారు. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ గానే కనిపిస్తోంది. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టని వైజయంతి కొడుకు విషయంలో ఏం చేసింది అనే కోణంలో సాగే కథలా సినిమా ఉంటుందని టీజర్‌ని చూస్తే అర్థమవుతుంది. 10 సంవత్సరాల నా కెరీర్ లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్.. కానీ చావుకు ఎదురెళ్తున్న ప్రతీసారి నా కళ్ల ముందు కనిపించే ముఖం.. నా కొడుకు అర్జున్ అంటూ విజయశాంతి వాయిస్ ఓవర్ తో ఈ టీజర్ మొదలైంది. విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కళ్యాణ్ రామ్ కనిపించాడు. నెక్స్ట్ బర్త్ డే నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కొడుకుని కోరుతుంది. కాని లాఠీ చేతపట్టాల్సిన అర్జున్.. కొన్ని అనుకోని పరిస్థితుల్లో కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్ లో చూపించారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఎలివేట్ అయ్యేలా కట్ చేశారు. అయితే హీరోయిన్ ను పూర్తిగా సైడ్ చేశారు. విజయశాంతి చెప్పిన డైలాగ్స్ చూస్తే ఆమెకి కొడుకు అంటే ఎంత ఇష్టమో అర్థమవుతుంది. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, ఎమోషన్స్, సెంటిమెంట్ నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించినట్టు అర్థమవుతుంది. ఏది ఏమైన టీజర్ సినిమాపై బోలెడన్ని అంచనాలు పెంచేసింది. మీరు టీజర్‌పై ఓ లుక్కేయండి.

# నిరాశలో నిధి అగర్వాల్

## - నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది.



# సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



## కయాదు లోహర్ అందానికి

# కుర్రకారు ఫిదా

చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ ఆడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.



# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్

సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన



# నన్ను మాజీ భార్య అని పిలవచ్చు : సైరా




ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఇటీవల ఎక్కువగా వార్తలలో నిలుస్తున్నారు. విడాకులు, ఆ తర్వాత ఛావా సినిమాకి అందించిన సంగీతం, అనంతరం అనారోగ్యం విషయాలతో హాట్ టాపిక్ అయ్యారు. అయితే కొద్ది రోజుల క్రితం తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ఏఆర్ రెహమాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారంతో ముగింపు పలికామని చెప్పుకొచ్చారు. ముగ్గురు పిల్లలకు పెళ్లిళ్లు అయిపోయాక కూడా వీరు విడిపోవడం ఏంటని చాలా మంది ముచ్చటించుకున్నారు. అయితే తన భార్య నుండి రెహమాన్ విడిపోవడానికి కారణం ఆయన సంగీత బృందంలో బాసిస్ట్ గా ఉన్న మోహిని డే అనే అమ్మాయి అంటూ జోరుగా ప్రచారాలు జరిగాయి. ఈ నేపథ్యంలో, రెహమాన్ భార్య సైరా భాను స్పందించి రెహమాన్ బంగారం లాంటి వ్యక్తి అని, ఆయననేమీ అనొద్దని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని నెలలుగా తాను ఆరోగ్యంగా లేనని, అందుకే రెహమాన్ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఇక తాజాగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ అస్వస్థతకు గురి కావడంతో, ఆయనని చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరి, చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారు. అయితే రెహమాన్ ఆసుపత్రికి వెళ్లాడని తెలుసుకున్న ఆయన భార్య సైరా భాను స్టేట్‌మెంట్ విడుదల చేసింది. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ఛాతి నొప్పి కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరారని తెలిసింది. అల్లా దయతో ఆయన ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారని తెలిసి సంతోషిస్తున్నాను అని పేర్కొంది. అయితే కొందరు నన్ను రెహమాన్ మాజీ భార్య అంటున్నారు. అలా పిలవొద్దని సైరా బాను కోరారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741